# పల్లె వెలుగు

తెలుగు
జాతీయ దిన పత్రిక


అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499
GST No:-37ACDFM5465G1Z1





ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 14 | సంచిక : 221 | గురువారం 07-08 -2025 | పేజీలు : 12 | వెల-3

వారిపై కేసులు పెడతామన్నారు..
జగన్ చేసిన నష్టం పూడ్చలేనిది
ఆ దేశ ప్రతిష'ను దెబ్బతీసేలా వ్యవహరించారు
దీంతో వారు సీరియ్‌సగా తీసుకున్నారు
దీనివల్లే అమరావతి పనుల్లో నేరుగా భాగస్వాములయ్యేందుకు విముఖత
సీడ్ క్యాపిటల్‌లో పెట్టుబడులకూ అనాసక్తి
కావాలంటే ప్రపంచబ్యాంకు ద్వారా సాయం చేస్తామంటున్నారు
అయినా విశాఖ సదస్సుకు వచ్చేందుకు ఒప్పించాం
ఆ దేశంతో సంబంధాల పునరుద్ధరణకు కసరత్తు నలుగురేసి మంత్రులతో బృందాలను పంపుతాం: సీఎం

2లో

# క్యాబినెట్ భేటీలో సీఎం ఆగ్రహం

వైసీపీ హయాంలో నాటి ముఖ్యమంత్రి జగన్ సింగపూర్ ప్రభుత్వ ప్రతిష'ను దెబ్బతీసేలా వ్యవహరించడం, సింగపూర్ మంత్రులపైనే కేసులు పెడతామని బెదిరించడం వంటి చర్యలను ఆ దేశ ప్రభుత్వ పెద్దలు సీరియ్‌సగా తీసుకున్నారని సీఎం చంద్రబాబు తెలిపారు. తన సారథ్యంలోని మంత్రులు, అధికారుల బ ృందం ఇటీవల సింగపూర్‌లో పర్యటించిన తాలూకు విశేషాలను బుధవారం రాష్ట్ర సచివాలయంలో జరిగిన క్యాబినెట్ సమావేశంలో ఆయన పంచుకున్నారు. పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'జగన్ చేసిన నష్టం పూడ్చలేని విధంగా ఉంది. ఈ కారణంగా సింగపూర్ వారు నేరుగా రాజధాని అమరావతి పనుల్లో భాగస్వాములయ్యేందుకు విముఖత చూపుతున్నారు. నా పర్యటన ద్వారా వారితో సంబంధాలను కొంత వరకు గాడిలో



# ఆకాంక్ష నెరవేరేనా!?

మార్కాపురం జిల్లా ఏర్పాటుపై ఆశలు
ప్రతి సందర్భంలోనూ ఘంటాపథంగా చెప్పిన్న టీడీపీ నేతలు
నెలన్నర క్రితం ఈతరహా అంశాలపై మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు
నెలలోపు ప్రతిపాదనలు ఇవ్వాలని తాజా కేబినెట్ భేటీలో నిర్ణయం

2లో

మార్కాపురం కేంద్రంగా జిల్లా ఏర్పాటవుతుందా? నిరీక్షణకు తెరపడుతుందా.. పశ్చిమప్రాంత ప్రజల ఆకాంక్ష నెరవేరుతుందా..? ఈ ప్రశ్నలకు త్వరలోనే సమాధానం లభించే అవకాశం వచ్చింది. గతంలో ప్రతిపక్ష నేతగా చంద్రబాబునాయుడు పలుమార్లు ఇందుకు సంబంధించి గట్టి హామీలు ఇచ్చారు. అయితే ప్రజా ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడాది దాటినా కార్యరూపం దాల్చలేదు. స్థానికంగా అధికారపార్టీ నేతలు పదేపదే చెప్పడం తప్ప అసలు ప్రభుత్వంలో ప్రత్యేక జిల్లాపై దృష్టి ఉందా? అన్న అనుమానాలు మొదలయ్యాయి. అయితే ఇటీవల ప్రభుత్వం ఇలాంటి అంశాలపై దృష్టిపెట్టి చేపడుతున్న చర్యలు మార్కాపురం జిల్లా ఏర్పాటుపై ఆశలు రేకెత్తిస్తున్నాయి. తాజాగా బుధవారం జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఇలాంటి అంశాలపై చర్చ జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా ఈ తరహా ప్రతిపాదనలపై నియమించిన కమిటీని నెల రోజులలోపు నివేదిక ఇవ్వాలని కేబినెట్ సూచించింది.

## ఢిల్లీలో కొత్త పరిపాలనా సౌధం..

### 'కర్తవ్య భవన్'ను ప్రారంభించిన ప్రధాని మోదీ



ఢిల్లీలోని కర్తవ్య పథ్‌లో 'కర్తవ్య భవన్-03'ను ప్రారంభించిన ప్రధాని మోదీ
ఏటా అద్దెల రూపంలో చెల్లిస్తున్న రూ. 1,500 కోట్లు ఆదా అవుతుందని వెల్లడి
ఒకేచోటకు ఏడు కీలక మంత్రిత్వ శాఖల తరలింపుతో సమన్వయం సులభతరం
అత్యాధునిక భద్రత, పర్యావరణ హిత ఫీచర్లతో భవనం నిర్మాణం

2లో





# గ్రీన్ ఎనర్జీతో స్వగ్రామంలోనే ఉద్యోగం

2లో

యువత నైపుణ్యాలు పెంచుకోవాలి
పునరుత్పాదక ఇంధన పరిశ్రమలు వస్తున్నాయ్
క్లస్టర్లవారీగా పెట్టుబడులను ఆకర్షిస్తున్నాం
సెప్టెంబరు 1న నైపుణ్యం పోర్టల్ ప్రారంభిస్తాం
ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యం
గ్రీన్ ఎనర్జీ నైపుణ్య సదస్సులో మంత్రి లోకేశ్

## బాపూ సంధించిన అస్త్రం..

# చేనేత వస్త్రం..



స్వాతంత్ర్యోద్యమంలో కీలక భూమిక
ఖాదీ ఉద్యమంతో విదేశీ వస్త్ర బహిష్కరణ
నేటికీ వన్నె తగ్గని వస్త్రం
అద్భుత డిజైన్లతో ప్రపంచ వ్యాప్తం
ధర్మవరం నేతన్నకు ప్రత్యేక గుర్తింపు
నేడు జాతీయ చేనేత దినోత్సవం

2లో

చేనేత మగ్గం చరిత్ర ఎంతో ఘనం. ప్రతి భారతీయుడికి గర్వకారణం. స్వాతంత్ర్య సమరంలో బాపూ వాడిన అదుతే అస్త్రం చేనేత వస్త్రం. విదేశీ వస్తు బహిష్కరణలో భాగంగా గాంధీజీ రాట్నం వడికారు. అలా.. ఖాదీ ఉద్యమానికి నాంది పలికారు. తద్వారా ఆ నాడే చేనేత వస్త్రానికి ప్రపంచస్థాయి గుర్తింపు దక్కింది. ఆ తర్వాత అందరి మన్ననలు పొందాయి చేనేత వస్త్రాలు. పట్టు చీరలు అన్ని దేశాల మగువల మనసులు దోచాయి.

## అది బీసీ సభ కాదు...

### గాంధీ కుటుంబ భజన సభ: కిషన్‌రెడ్డి



ఢిల్లీలో కాంగ్రెస్ బీసీ సభ గాంధీ కుటుంబ ప్రశంసలకే పరిమితం
రాజకీయ ఒత్తిడితోనే ఢిల్లీలో రేవంత్ రెడ్డి సభ ఏర్పాటు
హామీ నిలబెట్టుకోకుండా బీజేపీపై కాంగ్రెస్ నిందలు వేస్తోంది
ముస్లింలతో కూడిన బీసీ రిజర్వేషన్లను తీవ్రంగా వ్యతిరేకిస్తాం
స్థానిక ఎన్నికల ఓటమి భయంతోనే కాంగ్రెస్ డ్రామాలు

2లో

కాంగ్రెస్ పార్టీ ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిర్వహించిన బీసీ సభపై కేంద్రమంత్రి, బీజేపీ నేత కిషన్‌రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శలు



రాష్ట్ర ప్రజల కోసం ఎన్నో మంచి పనులు చేస్తున్నామని సీఎం అన్నారు. అభివ ృద్ధి, సంక్షేమాన్ని శక్తికి మించి అమలు చేస్తున్నామని.. కానీ కొందరు చేసే చిన్న చిన్న తప్పుల వల్ల చేసిన శ్రమంతా వ ృథా అయిపోతోందని ఆవేదన వ్యక్తంచేశారు. మన ప్రభుత్వానికి ఉన్న గుడ్‌విల్ తగ్గి మళ్లీ జీరోకి వస్తున్నామన్నారు. ఇది మంచి పరిణామం కాదని చెప్పారు. తప్పులు దిద్దుకోకపోతే నష్టపోతామని

# తప్పులు జరగనివ్వొద్దు

జరిగితే సరిదిద్దుకోండి.. లేదంటే నష్టపోతాం
జనం కోసం ఎన్నో మంచి పనులు చేస్తున్నాం
శక్తికి మించి అభివృద్ధి, సంక్షేమం అమలు
అయినా కొందరు చేసే చిన్న చిన్న తప్పులతో శ్రమంతా వృథా అవుతోంది
ఇది మంచి పరిణామం కాదు
మంత్రివర్గ సహచరులకు సీఎం హితవు

2లో

# గ్రీన్ ఎనర్జీతో స్వగ్రామంలోనే ఉద్యోగం

గ్రీన్ ఎనర్జీ రంగం ద్వారా యువతకు సొంత గ్రామాల్లోనే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. ఈ రంగంలో విస్తృతమైన ఉపాధి అవకాశాలున్నాయని చెప్పారు. అందుకే పవన, సౌర, రెన్యూవబుల్, పంప్డ్ స్టోరేజ్, సీబీజీ ప్రాజెక్టులపై ఎక్కువ దృష్టి సారించామన్నారు. 'గ్రీన్ ఎనర్జీ ఫ్యూచర్- సౌర, పవన విద్యుత్‌లో ఆంధ్రప్రదేశ్ నైపుణ్య కేంద్రం' పేరుతో ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ, స్వనీతి ఇనీషియేటివ్ అనే ప్రైవేటు సంస్థ సంయుక్తంగా బుధవారం విజయవాడలో సదస్సు నిర్వహించాయి. ఇందులో మరో మంత్రి గొట్టిపాటి రవికుమార్‌తో కలిసి లోకేశ్ పాల్గొన్నారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ.. మారుతున్న కాలానికి అనుగుణంగా యువత నైపుణ్యాలు పెంచుకోవాలన్నారు. అభివృద్ధి వికేంద్రీకరణ ప్రభుత్వ లక్ష్యమని, ఇందుకోసం రాష్ట్రంలో క్లస్టర్ల వారీగా పెట్టుబడులు ఆకర్షిస్తున్నామన్నారు. ప్రతి వంద కిలోమీటర్లకు ఒక క్లస్టర్ ఏర్పాటుచేసి ఆయా రంగాల్లో టాప్-20 కంపెనీలను తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నామని పేర్కొన్నారు. పునరుత్పాదక ఇంధన రంగంలో అనేక పరిశ్రమలు రాష్ట్రానికి వస్తున్నాయని తెలిపారు. నైపుణ్యం గల యువతను ప్రైవేటు సంస్థలతో అనుసంధానం చేయాల్సిన అవసరం ఉందన్నారు. సెప్టెంబరు 1న నైపుణ్యం పోర్టల్‌ను ప్రారంభిస్తున్నామని వెల్లడించారు. సుజ్లాన్ అనే సంస్థ ఇప్పటికే రాష్ట్రంలో రెండు నైపుణ్య శిక్షణ కేంద్రాలు ఏర్పాటుచేసిందని తెలిపారు. ఐదేళ్లలో 20 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించాలనేది తమ లక్ష్యమన్నారు. గ్రీన్ ఎనర్జీ రంగంలో కూడా స్థానికంగానే మహిళలకు ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు.

**160 గిగావాట్ల లక్ష్యంతో గ్రీన్ ఎనర్జీ పాలసీ**

పునరుత్పాదక విద్యుత్ 160 గిగావాట్లు లక్ష్యంగా గ్రీన్ ఎనర్జీ పాలసీ అమలుచేస్తున్నామని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. గత ప్రభుత్వం చేసిన దాడుల వల్ల రాష్ట్రానికి పెట్టుబడిదారులు రాలేదని, కూటమి ప్రభుత్వం వచ్చాక కూడా రావడానికి వెనుకాడారని చెప్పారు. గుజరాత్‌లో సీఎం చంద్రబాబు ఇచ్చిన ప్రజెంటేషన్ చూశాక పెట్టుబడులు రావడం ప్రారంభమైందన్నారు. గ్రీన్ ఎనర్జీ రంగంలో ఇప్పటివరకూ ఎంవోయూలు చేసుకున్నామని, ఇకనుంచి ప్రాజెక్టులను గ్రౌండింగ్ చేస్తామని చెప్పారు. 2029 నాటికి అన్ని ప్రాజెక్టులు వినియోగంలోకి వస్తాయన్నారు. ఈ ప్రాజెక్టుల అమలుకు నైపుణ్యం కలిగిన యువత కోసం నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా శిక్షణ ఇప్పిస్తామన్నారు. అయితే సదస్సుకు 250 సంస్థలు వస్తాయని ముందురోజు ప్రకటించారు. సదస్సులో మాత్రం చాలా తక్కువ కంపెనీలే పాల్గొన్నాయి. ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ చైర్మన్ తప్ప అధికారులెవరూ సదస్సులో కనపడకపోవడం చర్చనీయాంశమైంది. గ్రీన్ ఎనర్జీ సదస్సులో నైపుణ్యాభివృద్ధి సంస్థ చైర్మన్ బూరుగుపల్లి శేషారావు, నెడ్‌క్యాప్ వైస్ చైర్మన్ కమలాకర్‌బాబు, స్వనీతి ఇనిషియేటివ్ సీఈవో రిత్వికా భట్టాచార్య పాల్గొన్నారు.

# క్యాబినెట్ భేటీలో సీఎం ఆగ్రహం

పెట్టగలిగాం. కానీ రాజధాని సీడ్ క్యాపిటల్‌లో పెట్టుబడులకు గానీ, కంపెనీలను తీసుకొచ్చేందుకు గానీ వారు ఇష్టపడడం లేదు. అవసరమైతే ప్రపంచబ్యాంకు ద్వారా సహకారం అందిస్తామని చెబుతున్నారు. అయినా విశాఖపట్నంలో నవంబరులో జరిగే బిజినెస్ సమ్మిట్‌కు హాజరయ్యేందుకు సింగపూర్‌ను ఎట్టకేలకు ఒప్పించగలిగాం' అని చెప్పారు.

**క్రిమినల్స్‌తో రాజకీయాలు కలుషితం** 'క్రిమినల్స్ చాలా తెలివిమీరిపోతున్నారు. రాజకీయాల్లోకి ప్రవేశించి కలుషితం చేస్తున్నారు. ఈ పరిణామాలను దీటుగా ఎదుర్కొనేందుకు రాజకీయాల్లో ఉండే ప్రతి ఒక్కరూ ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ ప్రత్యర్థులకు చెక్ పెట్టాల్సిన అవసరం ఉందని, పోలీసులు కూడా క్రిమినల్స్‌కు దీటుగా వ్యవహరించాల్సిన అవసరం ఉంది' అని సీఎం అన్నారు. వైసీపీ చేస్తున్న దుష్ప్రచారాలను తిప్పికొట్టడంలో మంత్రులు ఎక్కువ దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. ఏడాది గడిచిపోతున్నా చాలా మంది మంత్రులు ఇంకా యాక్టివ్ కావడం లేదని.. అలాంటి వారు స్పీడ్ పెంచాలని సూచించారు. చాలా మంది ఏడాది కాలంలో మంచి పనితీరు కనబరిచారని, ఇకపై మరింత దూకుడు చూపాల్సి ఉందన్నారు. మంత్రులందరూ తమ తమ శాఖలకు సంబంధించిన ప్రాజెక్టు రిపోర్టులు తయారు చేసుకుని వాటిని పూర్తి చేసేందుకు నిరీ?త గడువు పెట్టుకుని పనిచేయాలని చెప్పారు. ఈ ప్రాజెక్టుల పూర్తికి అవసరమైతే వయబిలిటీ గ్యాప్ ఫండ్‌ను సమకూర్చడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. వచ్చే క్యాబినెట్ సమావేశం నుంచి ఒకరిద్దరు మంత్రులను వారి వారి శాఖల్లో పురోగతిపై మాట్లాడాలించాలని నిర?యించినట్లు తెలిపారు. దీనికి సిద్ధమై రావాలని వారికి సూచించారు.

**పార్టీ అడిగి ఫొటోలు దిగుతామా?** లిక్కర్ స్కాం నిందితుడు వెంకటేశ్ నాయుడు సీఎం చంద్రబాబుతో దిగిన ఫొటోలను చూపి వైసీపీ చేస్తున్న దుష్ప్రచారం కూడా క్యాబినెట్ సమావేశంలో చర్చకు వచ్చింది. ఎవరెవరో వచ్చి ఫొటోలు దిగుతుంటారని వారిని నీవు ఏ పార్టీ అని అడిగి ఫొటోలు దిగలేం కదా అని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. వెంకటేశ్‌నాయుడు నంద్యాలకు చెందిన వాడు కావడంతో అక్కడి మంత్రులు బీసీ జనార్దన్‌రెడ్డి, ఎన్ఎండీ ఫరూక్‌తో కూడా ఫొటోలు దిగి ఉంటారని ఆయన అనగా.. వారిద్దరూ స్పందించారు. స్థానికంగా తమకు ఎవరు ఏ పార్టీవారో కాస్త అవగాహన ఉంటుందని, తమ పార్టీ కాని వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ దగ్గరకు రానివ్వమని, వెంకటేశ్‌నాయుడితో తాము ఫొటోలు దిగలేదని స్పష్టంచేశారు. ఫొటోల విషయంలో తనతోపాటు మంత్రులు అప్రమత్తంగా ఉండాల్సిన అంశాన్ని ఈ ఉదంతం స్పష్టం చేస్తోందని సీఎం అన్నారు. వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసు కూడా చర్చకు వచ్చింది. సుప్రీంకోర్టులో సీబీఐ కేసు విచారణ ముగిసిందని చెప్పడంపై క్షేత్రస్థాయిలో ఎలాంటి చర్చ నడుస్తోందని సీఎం మంత్రులను అడిగి తెలుసుకున్నారు.

# ఆకాంక్ష నెరవేరేనా!?

దేశవ్యాప్తంగా వచ్చే ఏడాది జనగణన జరగనుంది. అది ప్రారంభమైతే ఆ సమ యంలో పంచాయతీ నుంచి జిల్లాల వరకు సరిహద్దుల మార్పు సాధ్యం కాదు. అనంతరం నియోజకవర్గాల పునర్విభజన చేయాలని కేంద్రం నిర?యిస్తే ఇక వచ్చే అసెంబ్లీ ఎన్నికల వరకు కొత్త జిల్లాల ఏర్పాటుకు అవకాశం ఉండదు. అంటే ఈ ఏడాది డిసెంబరులోపే జిల్లాల ఏర్పాటు ప్రక్రియను పూర్తిచేయాలి. ఈ విషయాన్ని రాష్ట్రప్రభుత్వ పెద్దలు గుర్తించి నెలలో మంత్రివర్గ ఉపసంఘం ప్రతిపాదనలు ఇవ్వాలని బుధవారం జరిగిన కేబినెట్ సమావేశంలో చర్చ సందరరేగా చెప్పినట్లు తెలుస్తోంది. వాస్తవానికి వైసీపీ ప్రభుత్వంలో కొత్త జిల్లాల ఏర్పాటు సమయంలోనే మార్కాపురం జిల్లా ఏర్పాటు జరగాల్సింది. దశాబ్దాల కాలంగా పశ్చిమప్రాంత ప్రజలు మార్కాపురం కేంద్రంగా జిల్లా ఏర్పాటు కోరుతున్నారు. జిల్లా కేంద్రంగా ఉన్న ఒంగోలుకు పశ్చిమప్రాంతంలోని మార్కాపురం డివిజన్‌లో ఉన్న ప్రాంతాల నుంచి రావాలంటే 100 నుంచి 150 కి.మీ ప్రయాణించాలి. జిల్లా అధికారులు ఆ ప్రాంతాన్ని సందర్శించి పథకాల అమలును పర్యవేక్షించాలన్నా ఒక రోజులో వెళ్లి వచ్చే అవకాశం లేదు. విద్య, వైద్యం, రహదారులు, తాగునీరు, సాగునీరు ఇతరత్రా రంగాల్లోనూ ఆ ప్రాంతం పూర్తిగా వెనుకబడి ఉంది. మార్కాపురం కేంద్రంగా మార్కాపురం, గిద్దలూరు, వైపాలెం, కనిగిరి, దర్శి నియోజకవర్గాలు కలిపి జిల్లా ఏర్పాటు చేయాలన్న ఆకాంక్ష ప్రజల్లో ఉంది. ఇదే డిమాండ్‌తో పలు సందరాల్లో ఆందోళనలు కూడా జరిగాయి. అయితే ప్రజల ఆకాంక్షలను ఏమాత్రం పట్టించుకోకుండా గత వైసీపీ ప్రభుత్వం ఒంగోలుకు సుదూరంగా ఉండే పశ్చిమప్రాంతాన్ని ప్రకాశం జిల్లాలోనే ఉంచి ఇక్కడికి 35 నుంచి 45 కిలోమీటర్లలోపు ఉండే అద్దంకి, కందుకూరులను బాపట్ల, నెల్లూరు జిల్లాల్లో కలిపింది. హేతుబద్ధంగా లేకుండా చేసిన విభజనపై అన్ని ప్రాంతాల ప్రజల్లో వ్యతిరేకత వచ్చింది. వారి ఆకాంక్షను అప్పట్లోనే తెలుగుదేశం పార్టీ గుర్తించింది. గత ఎన్నికలకు ముందు పలు సందరాల్లో పార్టీ అధినేత చంద్రబాబునాయుడు, యువనేత లోకేష్‌లు మార్కాపురం కేంద్రంగా పశ్చిమప్రాంతాన్ని కొత్త జిల్లాగా అలాగే కందుకూరు, అద్దంకి నియోజకవర్గాలను తిరిగి ఒంగోలు కేంద్రంగా ఉండే జిల్లాలో కలిపేందుకు హామీ ఇచ్చారు.

**ప్రజల్లో పెరిగిన నమ్మకం** రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఐదారు నెలల్లోనే మార్కాపురం జిల్లా ఏర్పాటు హామీ నెరవేరుతుందని ప్రజలు ఆశించారు. జిల్లాకు చెందిన మంత్రి డాక్టర్ స్వామి, ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి, పశ్చిమప్రాంత టీడీపీ ప్రజాప్రతినిధులు, ముఖ్యనేతలు ఎప్పటికప్పుడు జిల్లా ఏర్పాటు తథ్యమని గట్టిగా చెబుతూనే వస్తున్నారు. అయితే ఏడాది దాటినా కొలిక్కి రాకపోవడంతో ప్రజల్లో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ పరిస్థితుల్లో నెలన్నర క్రితం రాష్ట్రవ్యాప్తంగా ఈ తరహా ప్రతిపాదనల పరిశీలనకు ఏడుగురు మంత్రులతో కమిటీ ఏర్పాటు చేయడం కొంత నమ్మకాన్ని పెంచింది. తాజాగా బుధవారం జరిగిన కేబినెట్ సమావేశంలో ఈ అంశంపై చర్చ జరిగి సదరు కమిటీ నివేదికను నెలలో ఇవ్వాలని సూచించడం మరింత నమ్మకాన్ని పెంచింది.

**మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు** వచ్చే ఏడాది జనగణన ప్రారంభం కానుండటంతో ఆ లోపే జిల్లా ఏర్పాటు చేయాల్సి ఉంటుందని అందుకోసం నెలలో మంత్రివర్గ ఉపసంఘం నుంచి నివేదికను ప్రభుత్వం కోరిందని అధికార పార్టీ వర్గాల సమాచారం. కాగా మార్కాపురం జిల్లా ఏర్పాటు ప్రజల ఆకాంక్ష అన్న విషయాన్ని టీడీపీ గుర్తించిందని, అందుకు అధినేత చంద్రబాబునాయుడు హామీ ఇచ్చారని జిల్లా మంత్రి డాక్టర్ స్వామి చెప్పారు. నిజానికి ఈ పాటికే ఆ హామీ అమలు జరిగేదని, అయితే రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో జిల్లాలు, రెవెన్యూ డివిజన్లు, మండలాలు, గ్రామపంచాయతీల హద్దులు, మార్పులపై ప్రభుత్వానికి అనేక వినతులు అందుతుండటంతో పరిశీలనకు ఉపసంఘం ఏర్పాటు చేసిందన్నారు. త్వరితగతిన ఆ కమిటీ నివేదికను ప్రభుత్వం కోరిందన్నారు.

# ఢిల్లీలో కొత్త పరిపాలనా సౌధం.. 'కర్తవ్య భవన్'ను ప్రారంభించిన ప్రధాని మోదీ

దేశ రాజధాని ఢిల్లీలో పరిపాలనా సంస్కరణలకు కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. చెల్లాచెదురుగా ఉన్న మంత్రిత్వ శాఖలన్నింటినీ ఒకే గొడుగు కిందకు తెస్తూ, సెంట్రల్ విస్టా పునరాభివృద్ధి ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన 'కర్తవ్య భవన్-03'ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బుధవారం ప్రారంభించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ.. ఈ కొత్త సమీకృత పరిపాలనా సముదాయం వల్ల ప్రభుత్వానికి ఏటా అద్దెల రూపంలో ఖర్చయ్యే రూ. 1,500 కోట్ల ప్రజాధనం ఆదా అవుతుందని స్పష్టం చేశారు.

**అద్దె భవనాలకు స్వస్తి.. పెరగనున్న సామర్థ్యం** ప్రస్తుతం ఢిల్లీలో పలు కీలక మంత్రిత్వ శాఖలు దశాబ్దాల క్రితం నిర్మించిన శాస్త్రి భవన్, కృషి భవన్, ఉద్యోగ్ భవన్ వంటి పాత భవనాల్లో, మరికొన్ని అద్దె భవనాల్లో పనిచేస్తున్నాయని ప్రధాని గుర్తుచేశారు. "వివిధ కార్యాలయాలు చెల్లాచెదురుగా ఉండటంతో దాదాపు 8,000 నుంచి 10,000 మంది ప్రభుత్వ ఉద్యోగులు పనుల నిమిత్తం రోజూ ప్రయాణించాల్సి వస్తోంది. ఇది ట్రాఫిక్ రద్దీకి, ఇంధన ఖర్చులకు కారణమవడమే కాకుండా, పని సామర్థ్యాన్ని కూడా తగ్గిస్తోంది. కర్తవ్య భవన్ నిర్మాణంతో ఈ సమస్యకు పరిష్కారం లభించింది" అని ప్రధాని వివరించారు. ఈ కొత్త భవనం ప్రజానుకూలం, పర్యావరణ అనుకూలం అని ఆయన అభివరి?ంచారు.

**ఒకేచోట ఏడు కీలక మంత్రిత్వ శాఖలు** కర్తవ్య పథ్‌లో నిర్మించిన ఈ భవనంతో పాలనలో వేగం, మంత్రిత్వ శాఖల మధ్య సమన్వయం పెరుగుతుందని ప్రభుత్వం భావిస్తోంది. సుమారు 1.5 లక్షల చదరపు మీటర్ల విస్తీర?ంలో, రెండు బేస్‌మెంట్లు, ఏడు అంతస్తులతో (గ్రౌండ్ ం 6) ఈ భవనాన్ని నిర్మించారు. ఇందులో కేంద్ర హోం మంత్రిత్వ శాఖ, విదేశీ వ్యవహారాలు, గ్రామీణాభివృద్ధి, ఎంఎస్ఎంఈ, సిబ్బంది-శిక్షణ (%ణశీూ%), పెట్రోలియం-సహజ వాయువు, ప్రధాన శాస్త్రీయ సలహాదారు (%ూూూ%) కార్యాలయాలు కొలువుదీరనున్నాయి.

**అత్యాధునిక, పర్యావరణ హిత నిర్మాణం**

కర్తవ్య భవన్ నిర్మాణంలో అత్యాధునిక టెక్నాలజీతో పాటు పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట వేశారు.సాధారణ భవనాలతో పోలిస్తే 30 శాతం తక్కువ విద్యుత్‌ను వినియోగించేలా డిజైన్ చేశారు.భవనం లోపల ఉష్ో?గ్రతను నియంత్రించి, బయటి శబ్దాలను తగ్గించేందుకు డబుల్ గ్లేజ్డ్ ఫ్యాసేడ్ విండోలను అమర్చారు.ఆక్యుపెన్సీ సెన్సర్లతో కూడిన ఎల్ఈడీ లైటింగ్, విద్యుత్ ఆదా చేసే స్మార్ట్ లిఫ్టులు ఏర్పాటు చేశారు భవనం పైకప్పుపై సోలార్ ప్యానెళ్లు ఏర్పాటు చేశారు. వీటి ద్వారా ఏటా 5.34 లక్షల యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతుంది.జీరో డిశ్చార్జ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ విధానాన్ని అనుసరిస్తున్నారు. వ్యర్థ జలాలను శుద్ధి చేసి తిరిగి వినియోగిస్తారు. నిర్మాణంలో కూడా రీసైకిల్ చేసిన వ్యర్థాలను వాడారు.ఐడీ కార్డు ఆధారిత ప్రవేశాలు, ఇంటిగ్రేటెడ్ ఎలక్ట్రానిక్ నిఘా, సెంట్రలైజ్డ్ కమాండ్ సిస్టమ్‌తో భద్రతను కట్టుదిట్టం చేశారు.

**ఇవి పాలనా దేవాలయాలు: ప్రధాని మోదీ** ఈ సందరరేగా ప్రధాని మాట్లాడుతూ.. ఆగస్టు నెల విప్లవాల మాసమని అన్నారు. "గత కొన్నేళ్లుగా రాజధానిలో నిర్మించిన నూతన పార్లమెంట్ భవనం, భారత్ మండపం, జాతీయ యుద్ధ స్మారకం, యశోభూమి కన్వెన్షన్ సెంటర్ల సరసన ఇప్పుడు కర్తవ్య భవన్ కూడా చేరింది.

ఇవి సాధారణ కట్టడాలు కావు, వికసిత భారత్ భవిష్యత్తును తీర్చిదిద్దే పాలనా దేవాలయాలు" అని ఆయన పేర్కొన్నారు. 21వ శతాబ్దపు భారతదేశానికి పాతకాలపు పనివిధానాలు సరిపోవని, అందుకే ఈ పరివర్తన అత్యవసరమని ప్రధాని మోదీ స్పష్టం చేశారు.

## పారిశ్రామిక పాలసీ ప్రకారమే లులూకు భూమి

రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన పారిశ్రామిక విధానానికి అనుగుణంగానే విశాఖ, విజయవాడ నగరాల్లో లులూ సంస్థకు భూకేటాయింపులు చేశామని అడ్వొకేట్ జనరల్(ఏజీ) దమ్మాలపాటి శ్రీనివాస్ బుధవారం హైకోర్టుకు నివేదించారు.రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన పారిశ్రామిక విధానానికి అనుగుణంగానే విశాఖ, విజయవాడ నగరాల్లో లులూ సంస్థకు భూకేటాయింపులు చేశామని అడ్వొకేట్ జనరల్(ఏజీ) దమ్మాలపాటి శ్రీనివాస్ బుధవారం హైకోర్టుకు నివేదించారు. గతేడాది డిసెంబరులో తీసుకొచ్చిన పాలసీకి అనుగుణంగా అత్యంత భారీ, భారీ, మధ్యతరహా పరిశ్రమలకు భూకేటాయింపులు చేస్తున్నామన్నారు. పూర్తి వివరాలతో కౌంటర్ వేస్తామని, అందుకు సమయం ఇవ్వాలని అభ్యర్థించారు. అందుకు అంగీకరించిన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్, జస్టిస్ చీమలపాటి రవితో కూడిన ధర్మాసనం లులూ సంస్థకు నోటీసులు జారీ చేసింది. విచారణను వాయిదా వేసింది. విశాఖ నగరంలో షాపింగ్ మాల్ ఏర్పాటుకు లులూ గ్రూపు చేసిన ప్రతిపాదనలను ఆమోదించి, తక్కువ ధరకు 13.5 ఎకరాలను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించబోతోందని పేర్కొంటూ పాకా సత్యనారాయణ అనే వ్యక్తి హైకోర్టులో పిల్ దాఖలు చేశారు. అలాగే విజయవాడలో ఆర్టీసీకి చెందిన 4.15 ఎకరాల స్థలాన్ని లీజు రెంటల్ విధానంలో లులూ సంస్థకు కేటాయిస్తూ పరిశ్రమలు, మౌలికవసతుల కల్పనశాఖ ఇచ్చిన ఉత్తర్వులు సవాల్ చేస్తూ విజయవాడకు చెందిన న్యాయవాది సీహెచ్ వెంకటేశ్వరరావు.

# తప్పులు జరగనివ్వొద్దు

హెచ్చరించారు. 'మంత్రులైనా, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు.. ఎవరైనా సరే తప్పులు చేయకుండా ఉండేందుకు ప్రయత్నించండి.. పొరపాట్లు జరిగితే వెంటనే సరిద్దుకోండి' అని మంత్రివర్గ సహచరులకు దిశానిర్దేశం చేశారు. ఇప్పటి వరకు 24 మంది ఎమ్మెల్యేలతో ముఖాముఖి సమావేశమయ్యానన్నారు. 'వారు చేసిన పొరపాట్లను చెప్పినప్పుడు అంగీకరించి సరిదిద్దుకుంటామని చెప్పారు. బీజేపీ, జనసేన పెద్దలు కూడా వారి వారి ఎమ్మెల్యేలతో ఇలాంటి ముఖాముఖి మొదలుపెడితే బాగుంటుంది' అని సూచించారు. అంతర్జాతీయ పరిణామాలు రాష్ట్రంపై ఎలాంటి ప్రభావం చూపుతాయో అధ్యయనం చేసేందుకు ప్రత్యేకంగా మంత్రుల కమిటీ ఏర్పాటు చేయాలన్న ఆలోచనను సీఎం క్యాబినెట్ ముందు ఉంచారు. ఉదాహరణకు.. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీసుకుంటున్న నిర?యాల కారణంగా అక్కడ ఉన్న తెలుగువారిపై ఎలాంటి ప్రభావం పడుతుంది.. ఇక్కడి నుంచి అమెరికా వెళ్లే వారికి ఎలాంటి సూచనలు చేయాలో మంత్రుల కమిటీ వివరించేలా ఉండాలని చెప్పారు.

## అది బీసీ సభ కాదు... గాంధీ కుటుంబ భజన సభ: కిషన్‌రెడ్డి

గుప్పించారు. అది బీసీల ప్రయోజనాల కోసం పెట్టిన సభలా కాకుండా, గాంధీ కుటుంబాన్ని పొగడటానికే పరిమితమైందని ఆయన ఎద్దేవా చేశారు. తెలంగాణలో అంతర్గత రాజకీయ ఒత్తిళ్ల నుంచి బయటపడేందుకు, అధిషా'నం అనుగ్రహం పొందడానికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సభను ఏర్పాటు చేశారని ఆరోపించారు. ఈ విషయంపై కిషన్‌రెడ్డి మాట్లాడుతూ, "ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన 31 నిమిషాల ప్రసంగంలో దాదాపు సగం సమయం కాంగ్రెస్ నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలను ప్రశంసించడానికే కేటాయించారు. దీన్ని బట్టే ఈ సభ అసలు ఉద్దేశం ఏమిటో అర్థమవుతోంది" అని అన్నారు. బీసీల సాధికారతపై కాంగ్రెస్‌కు ఏమాత్రం చిత్తశుద్ధి లేదని బీసీ సమాజం గ్రహించిందని, అందుకే ఇలాంటి నాటకాలకు తెరలేపారని విమర్శించారు. తెలంగాణలో బీసీలకు రిజర్వేషన్లు అమలు చేస్తామని ఇచ్చిన హామీని నెరవేర్చాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉందని కిషన్‌రెడ్డి గుర్తుచేశారు. ఆ హామీని నిలబెట్టుకోకుండా, చట్టపరమైన చర్యలు తీసుకోకుండా బీజేపీపై నిందలు వేసి తప్పించుకోవాలని చూస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. మత ప్రాతిపదికన, ముఖ్యంగా ముస్లింలను కలుపుకొని ఇచ్చే బీసీ రిజర్వేషన్లను బీజేపీ ఎట్టి పరిస్థితుల్లోనూ ఆమోదించబోదని ఆయన తేల్చిచెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తే ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వస్తుందనే భయంతోనే, రిజర్వేషన్ల అంశాన్ని సాకుగా చూపి కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తోందని కిషన్‌రెడ్డి ఆరోపించారు. కేంద్రంలో అధికారంలోకి రావాలని కాంగ్రెస్ పగటి కలలు కంటోందని, ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశంలో సుస్థిర పాలన కొనసాగుతోందని అన్నారు. రాబోయే 30 ఏళ్ల వరకు కాంగ్రెస్ పార్టీ అధికారం గురించి ఆలోచించడం మానేయాలని ఆయన సూచించారు.

# బాపూ సంధించిన అస్త్రం.. చేనేత వస్త్రం..

అంతటి చేనేత అంటేనే గుర్తొచ్చేది ధర్మవరం. పట్టుకేంద్రంగా పేరొంది. ఇక్కడి చేనేతల పనితనానికి ఎవ్వరైనా ఫిదా కావాల్సిందే. కాలం మారినా.. ఎన్నో రకాల వస్త్రాలు మార్కెట్‌లోకి దూసుకొస్తున్నా.. చేనేతకు మాత్రంఆదరణ తగ్గలేదు. కాలానుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటూ చేనేత వస్త్రాన్ని తిరుగులేని విజేతగా నిలుపుతున్నారు. ముడిసరుకుల ధరలు పెరుగుతున్నా.. మగ్గం గిట్టుబాటు కాకున్నా.. వదలట్లేదు. ధర్మవరం నేతన్నల జీవన విధానంగా మగ్గం మారిపోయింది. వంశపారంపర్య వృత్తిగా చేనేతను భావిస్తున్నారు. ధర్మవరం మగ్గంపై పురుడు పోసుకున్న వస్త్రాలను చూస్తే ఎవ్వరైనా మనసు పడేసుకోవాల్సిందే. 1905 ఆగస్టు 7వ తేదీన మహాత్మాగాంధీ రాట్నం తిప్పి, నూలు వడికి స్వదేశీ వస్త్రాన్ని స్వహస్తాలతో రూపొందించారు. దీంతో ఏటా ఇదే తారీఖున జాతీయ చేనేత దినోత్సవం చేసుకుంటారు. దీంతో గురువారం పట్టుకేంద్రం ధర్మవరంలో పెద్దఎత్తున వేడుకలు చేసుకోనున్నారు.

**ఖండాంతరాలకు ఖ్యాతి** ధర్మవరం చేనేతల కళానైపుణ్యం అజరామరం. మారుతున్న కాలానుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని అదుతేడిజైన్లను రూపొందిస్తూ ధర్మవరం పట్టుచీరకు మరింత వన్నె తెస్తున్నారు. ధర్మవరం పట్టుచీర దేశ సరిహద్దులు దాటి ఖండాంతరాలకు వ్యాపించింది. మనిషి వస్త్రధారణ మొదలు పెట్టినప్పట్నుంచి చేనేత నాగరికత ప్రారంభమైందంటే ఎంతటి ప్రాశస్త్యం ఉందో అర్థం చేసుకోవచ్చు. ఈస్ట్ ఇండియా కంపెనీ ఇక్కడి చేనేత టెక్నాలజీని గుర్తించి వ్యాపారం చేయడానికి ఇండియాకు వచ్చిందంటే చేనేత పరిశ్రమ విశిష్టత ఎంత గొప్పదో ఊహించుకోవచ్చు.

**40 వేలదాకా మగ్గాలు** ఉమ్మడి అనంత జిల్లాలో 40వేలదాకా మగ్గాలు ఉన్నాయి. వీటిపై ఆధారపడి లక్ష మందికిపైగా నేతన్నలు జీవనం సాగిస్తున్నారు. చేనేతలతోపాటు రీలింగ్, ట్విస్టింగ్, డైయింగ్‌లు, డిజైనింగ్‌ల వారు కూడా దీనిపై అధారపడి జీవిస్తున్నారు. చేనేత రిజర్వేషన చట్టంలోని లొసుగుల వల్ల మరమగ్గాలు విచ్చలవిడిగా వెలసినా.. నేతన్న నేసిన పట్టుచీరకు ఇప్పటికీ గిరాకీ ఉండటం కళానైపుణ్యానికి నిదర్శనం. ప్రస్తుతం నేతన్న నేసిన చీరను కొనుగోలు చేయడానికి వ్యాపారులు పోటీపడుతుండటం విశేషం.

**డిజైనింగ్‌లో ఎదురేలేదు..** చేనేత పట్టుచీరకు డిజైనింగ్ ఎంతో ముఖ్యం. నూతన టెక్నాలజీని జోడించి పట్టుచీరల డిజైన్లు రూపొందించడంలో ధర్మవరం డిజైనర్లు పోటీ పడుతున్నారు. డిజైనింగ్‌లో తమకు సాటిలేరని నిరుపించుకుంటున్నారు. ఇప్పటికే మయూరి, పద్మారవింద, స్వర?కమలం, బ్రహ్మకమలం, గంధం, త్రీడీ, సుమాంజలి, కళాంజలి తదితర చీరలకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు లభించింది. ఇక్కడి డిజైనర్లు మరో అడుగు ముందుకేసి దేవుళ్లు, దేవతల ప్రతిమలు, జాతీయ, అంతర్జాతీయ నేతలు, ప్రముఖులు, మేధావుల ప్రతిమలను వివిధ రూపాల డిజైన్లను పట్టు వస్త్రంపై రూపొందిస్తున్నారు.

**భౌగోళిక గుర్తింపు** ధర్మవరం పట్టుపరిశ్రమ ప్రపంచ ఖ్యాతి గడించడంతో భారత ప్రభుత్వం భౌగోళిక గుర్తింపును 2014లో కల్పించింది. ఇక్కడ తయారుచేసే పావడాలు, పట్టుచీరలకే ఈ గుర్తింపు దక్కింది. ప్రాచుర్యం పొందిన పరిశ్రమను మరింత ప్రోత్సాహించాలన్న ఉద్దేశంతోనే ఈ గుర్తింపు కల్పిస్తారు. నేతన్నలు తయారుచేసిన పావడా, పట్టుచీరకు గుర్తింపునివ్వడం వల్ల పవర్‌లూమ్స్ ఏర్పాటు చేయలేని పరిస్థితి ఏర్పడింది.

**ధర్మవరం చీరకు పేరు తీసుకొస్తా** పట్టుచీరల డిజైనింగ్‌పై ఉన్న మక్కువతో బెంగళూరు, హైదరాబాద్‌లో శిక్షణ తీసుకున్నా. చేనేత కార్మికుడి సత్తాను జాతీయస్థాయిలో చాటాలనుకున్నా. ఇప్పటికే పలు డిజైన్లు రూపొందించి, రాష్ట్ర, జాతీయ స్థాయి అవార్డులు అందుకున్నా. ధర్మవరం పట్టుచీరకు మంచి పేరు తీసుకురావాలన్నదే నా చిరకాల కోరిక.

# చీమలతో పసందైన విందు

చీమల దండును చూస్తే ఆమడ దూరం వెళ్లిపోతారు ఎవరైనా. ఇక చెట్లపై ఆకుల్లో గూడులు కట్టే పుల్లేరు (పుల్ల) చీమల జోలికి అస్సలు పోరు. అవి కుడితే వచ్చే మంట తట్టుకోవడం మామూలు విషయం కాదు. కానీ, అలాంటి పుల్లేరు చీమలను చూస్తే పార్వతీపురం మన్యం జిల్లా సీతంపేట ఏజెన్సీలోని గిరిపుత్రులకు నోరూరుతుంది. పిపీలికాలతో చేసిన షడ్రసోపేతమైన వంటకాలు కళ్ల ముందు కదలాడుతూ ఉంటాయి. వెంటనే చెట్లపై ఉన్న ఆ పుల్లేరు చీమల గూడులను లాఘవంగా సేకరిస్తారు. ఇంటికి తీసుకెళ్లి పసందైన వంటకం చేసుకుని విందారగిస్తారు. సాధారణంగా మన్యం ప్రాంతంలో నివసిస్తున్న ఆదివాసీల సంస్కృతి, సాంప్రదాయలు, ఆహారపు అలవాట్లు, కట్టు బొట్టులాంటివి మైదాన ప్రాంతాల్లో నివసించే ప్రజలకంటే భిన్నంగా ఉంటాయి. ఓ పక్క ఆధునికతకు అలవాటు పడుతూనే, మరోపక్క పురాతన గిరిజన సంప్రదాయాలను అక్కడి ప్రజలు కొనసాగిస్తున్నారు. గిరిజనులు నివసించే ప్రాంతాన్ని బట్టి ఒక్కో రకమైన ఆహారపు అలవాట్లు ఉంటాయి. సీతంపేట మన్యంలో నివసిస్తున్న ఆదివాసీలు చీమలను ఎంతో ఇష్టంగా వండుకుని తినడం వెనుక పలు నమ్మకాలు దాగి ఉన్నాయి.

**ఆరు రకాల వంటకాలు** సీతంపేట మన్యం ఆదివాసీలు ఆహార వేటలో భాగంగా అటవీ ప్రాంతంలోని చెట్టు కొమ్మల్లో గూళ్లు కట్టుకున్న పుల్లేరు చీమలను సేకరించి ఆరు రకాల వంటకాలను వండి ఇష్టంగా ఆరగిస్తున్నారు. పుల్లేరు చీమలు, అవిపెట్టే గుడ్లతో పచ్చడి, సూప్, చీమల వేపుడు, కూర, సాంబారు, పప్పు వంటి వంటకాలను వండుతున్నారు. మరి కొందరైతే అడవిలో సేకరించిన పుల్లేరు చీమలను, అవిపెట్టే గుడ్లను బతికుండగానే తినడం కొంత ఆశ్చర్యానికి గురిచేస్తుంది.

**నాలుగు నెలలు ఎక్కువగా లభ్యం..** ప్రతీ ఏడాది ఏప్రిల్, మే, జూన్, జూలై నెలల్లో గిరిపుత్రులు ఈ పుల్లేరు చీమల వేటలో నిమగ్నమై ఉంటారు. ఈ నాలుగు నెలల్లోనే ఈ చీమల సంతతి ఎక్కువగా ఉంటుందని వారు చెబుతున్నారు. ఈ నెలల తరువాత పుల్లేరు చీమలకు రెక్కలు వచ్చి ఎగిరిపోతాయని అంటున్నారు. చీమల వేటలో భాగంగా గిరిజనులు వ్యయప్రయాసలకు ఓర్చి అతికష్టం మీద చీమల గూళ్లను సేకరిస్తారు. సేకరించిన గూళ్లకు మంట పెట్టి చీమలతో పాటు అవిపెట్టే గుడ్లను వేరుచేస్తారు. చీమలు, వాటి గుడ్ల సైజును బట్టి ఏయే రకాల వంటకాలు వండాలో గిరిజన మహిళలు నిర?యిస్తారు. పుల్లేరు చీమలతో వండిన వంటకాలను చిన్న, పెద్ద అనే తేడా లేకుండా కుటుంబసభ్యులు అందరు కలిసి ఇష్టంగా ఆరగిస్తారు.

# ప్రభుత్వం మోసం చేస్తే గడప గడపకూ పోరాటమే

## హెచ్బీఎస్ కాలనీ గీతా మందిర్ ప్రాంతాల్లో నిర్వహించిన ఇంటింటి ప్రచార కార్యక్రమం






**ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఆగస్టు 6**పట్టణ అధ్యక్షులు కామర్తి నాగేశప్ప, 21 వ వార్డ్ సోషల్ మీడియా జిల్లా ఉపాధ్యక్షులు షేక్ సయ్యద్ చాందు ఆధ్వర్యంలోఎమ్మిగనూరు, ఆగస్టు 6, 2025: చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఒక్క ఏడాది కాలంలోనే ప్రజల్లో తీవ్ర నిరాశను కలిగించిన విధానం గురించి, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు తీవ్రమైన విమర్శలు చేశారు. “బాబు ష్యూరిటీ %--% మోసం గ్యారంటీ” అనే నినాదంతో, ఎమ్మిగనూరు పట్టణంలోని 21 వ వార్డు %ఎదీూ% కాలనీ,గీతా మందిర్ ప్రాంతాల్లో నిర్వహించి ఇంటింటి ప్రచార కార్యక్రమం ప్రజల్లో విశేష చైతన్యం నింపింది. వైసీపీ ఎంపీగా సేవలందించిన నియోజకవర్గ ఇంచార్జ్ బుట్టా రేణుక ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని పట్టణ అధ్యక్షులు కామర్తి నాగేశప్ప అధ్యక్షతన, 21 వ వార్డ్ సోషల్ మీడియా జిల్లా ఉపాధ్యక్షులు షేక్ సయ్యద్ చాందు ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ప్రజల ముందుకు వెళ్లిన నాయకులు, చంద్రబాబు ప్రభుత్వం హామీలపై మౌనాన్ని, అమలులో శూన్యతను వివరించారు. 2024 ఎన్నికల సమయంలో ఎన్డీఏ కూటమి ఇచ్చిన 100కు పైగా హామీల్లో ఒక్కదాన్ని కూడా అమలు చేయని ప్రభుత్వం, నేడు “సుపరిపాలన తొలి అడుగు” అంటూ మరో మోసం ప్రారంభించిందని తీవ్రంగా మండిపడ్డారు. ఇది తొలి అడుగు కాదు చంద్రబాబు రాజకీయ జీవితం చివరి అడుగని ప్రజలు అంటున్నారని తెలిపారు. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు మాట్లాడుతూ, ప్రభుత్వ వ్యతిరేకత వ్యక్తపరచిన వారికి తప్పుడు కేసులు పెట్టడం, అరెస్టులు చేయడం, కార్యకర్తలపై కక్షసాధింపుగా వ్యవహరించడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే చర్యలని అభివరి?ంచారు. తమ వంతుగా ప్రతి గడప వద్దకు వెళ్లి నిజాలను చెప్పడం తమ బాధ్యతగా భావిస్తున్నామని పేర్కొన్నారు.వైయస్ జగన్ మోహన్ రెడ్డి హయాంలో అందిన నవరత్నాలు, గ్రామ-వార్డు వలంటీర్ వ్యవస్థ, నేరుగా లబ్దిదారుల ఖాతాల్లోకి నిధుల జమ వంటి అంశాలను ప్రజలు మళ్లీ కోరుకుంటున్నారని చెప్పారు. గత పాలన ప్రజల గుండెల్లో నిలిచిపోయిందని, చంద్రబాబు హామీలను జ్ఞాపకం చేసేలా ఈ ప్రచార యాత్ర కొనసాగుతోందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మునిసిపల్ వైస్ చైర్మన్ డి. నజీర్ అహమ్మద్,రాష్ట్ర చేనేత విభాగ ప్రధాన కార్యదర్శి మాచాని వెంకటేష్, జిల్లా చేనేత అధ్యక్షులు యం.కె శివ, జిల్లా అధికార ప్రతినిధి కే సునీల్ కుమార్, పట్టణ ఉపాధ్యక్షులు కోటకొండ నరసింహులు,జిల్లా మైనారిటీ విభాగ ఉపాధ్యక్షులు మహబూబ్ బేగ్, జిల్లా మేధావుల ఫోరం కార్యదర్శి బాబా ఖాన్, నియోజకవర్గ మైనారిటీ అధ్యక్షులు ఖాసిం బేగ్,నియోజకవర్గ ఐటి సెల్ అధ్యక్షులు మాచాని సోమేశ్, పట్టణ యూత్ అధ్యక్షులు బోయరాజు,పట్టణ మైనారిటీ అధ్యక్షులు ముల్ల రసూల్,పట్టణ రైతు విభాగ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి,పట్టణ మహిళ అధ్యక్షురాలు లతా రెడ్డి,పట్టణ డాక్టర్ విభాగ అధ్యక్షులు యుసూఫ్,పట్టణ ప్రధాన కార్యదర్శి గడ్డం అంజి,పట్టణ కార్యదర్శులు గుర్వ మాభాషా, 15వ వార్డ్ ఇంచార్జ్ ఫయాజ్,మాచాని రఘు,టి.కె గౌస్,ఉస్మాన్, 29వ వార్డు ఇంచార్జ్ పామయ్య, నరసింహులు, మంజునాథ్,5 వ వార్డ్ ఇబ్రహీం,సోషల్ మీడియా సభ్యులు షరీఫ్,రవికుమార్,21 వ వార్డ్ నాయకులు గొల్ల రాజేష్, పాండు, హనుమంత కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాల జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గిరిజన నాయకులకు సమీక్ష సమావేశం.



**పల్లె వెలుగు నంద్యాల.** నంద్యాల జిల్లా గిరిజన సంక్షేమ శాఖ సహాయ అధికారి కార్యాలయంలో ఏ టి డబ్ల్యు ఓ హుస్సేనయ్య అధ్యక్షతన గిరిజన సంఘాల నేతల సమీక్ష సమావేశం నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి గిరిజన సంక్షేమ శాఖ అధికారి %డ% ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి గౌరవ శ్రీ వెంకట శివప్రసాద్ ఆధ్వర్యంలో ఈనెల 9వ తేదీన జరిగే ప్రపంచ ఆదివాసి దినోత్సవ సందఠరేగా అన్ని గిరిజన సంఘాల నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు . ఈ సందఠరేగా రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలను జరుపుకునే విధానం గురించి అదే విధంగా కార్యక్రమాన్ని దిగ్విజయంగా విజయవంతం చేయుట కొరకై తన అమూల్యమైన సందేశాన్ని ఇవ్వటంతో పాటు ఆయన అభిప్రాయాన్ని కూడా వ్యక్తపరిచారు. గిరిజనుల అభ్యున్నతికై కృషి చేస్తున్న ప్రతి ఒక్క సంఘ నాయకుడికి అన్ని సంఘాల నాయకుడికి అవకాశం ఇవ్వాలని గౌరవ గిరిజన సంక్షేమ శాఖ అధికారిని కోరారు. జాతి కోసం అందరూ కృషి చేయాలి, జాతిని మరింత ముందుకు తీసుకెళ్లి మన హక్కులను కాపాడుకోవాలని. అందరూ కలిసిమెలిసి ఐక్యమత్తంగా ఉండి ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలను ప్రతి ఒక్క నాయకుడు, యావత్ ప్రజానీకం,ఉమ్మడి జిల్లాల అధికారులు మెచ్చుకునేలా, గర్వపడేలా అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ మనస్పూర్తిగా సంతోషంగా కృషి చేయాలన్నారు. ఈ సమీక్ష సమావేశానికి అవకాశం కల్పించి అభిప్రాయాన్ని కూడా అడిగినందుకు గిరిజన సంక్షేమ శాఖ అధికారి శివ ప్రసాద్ కి, ఉషనయ్య కి రాజు నాయక్ కృతజ్ఞతలు తెలిపారు.



# ఆర్కే కంటి హాస్పిటల్ ఆధ్వర్యంలో 70 ఉచిత కంటి ఆపరేషన్లు



## డి.ఎస్.పి ఎం ఎన్ భార్గవి

**ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఆగస్టు 6** ఆర్కే కంటి హాస్పిటల్ ఆధ్వర్యంలో ప్రముఖ కంటి వైద్య నిపుణులు డాక్టర్ హేమంత్ కుమార్ చే జూలై నెలలో ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా 70 ఉచిత కంటిఆపరేషన్లు జరిగాయి ,ఈ సందఠరేగా రోగులను పరీక్షించి వారికి ఉచితంగా మందులు ఇవ్వడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులు డి.ఎస్పి .ఎంఎన్ భార్గవి హాజరై మాట్లాడుతూ ఆర్కే హాస్పిటల్ లో దాదాపు 20 సంవత్సరాలుగా సేవలందిస్తూ ఒకటిన్నర సంవత్సరంలో ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా 700 ఉచిత కంటిఆపరేషన్లు చేయటం హర్షించదగ్గ విషయం , సర్వేంద్రియానం నయనం ప్రధానం అన్నారు .కంటి చూపు ఉంటే ఎక్కడికైనా వెళ్లొచ్చు పనులు చేసుకోవచ్చు చూపు లేకపోతే అంధకారం, కంటిచూపు లేని వాళ్ళు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారో వాళ్ళు పడుతున్న కష్టాలు చూస్తే మనసు చలించిపోతుందని ,నేను కూడా గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చిన వ్యక్తిని అని అనేక సూచనలు ఇస్తూ గుర్తు చేశారు ఇక ముందు రోజుల్లో కూడా మీరు మంచి సేవలు అందించాలని ఇలాంటి వైద్యులు అందుబాటులో ఉన్నందుకు చాలా అదృష్టం అని సంతోషం వ్యక్తం చేశారు .ఈ కార్యక్రమంలో భాగంగా టౌన్ సిఐ శ్రీనివాస్ మాట్లాడుతూ డాక్టర్లు ఆపరేషన్ చేసిన తర్వాత మీరు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో అవి తూచా తప్పకుండా పాటించాలని గుర్తు చేశారు, ప్రస్తుత పరిస్థితులు బాగా లేవు అనవసరమైన ఫోన్ కాల్స్ వస్తే వాటిని లిఫ్ట్ చేయొద్దని, నమ్మవద్దని సైబర్ నేరాలు ఎక్కువగా ఉన్నాయి కనుక అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సమావేశంలో ఆర్కే హాస్పిటల్ డాక్టర్ హేమంత్ కుమార్ మాట్లాడుతూ ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా ఒకటిన్నర సంవత్సర కాలంలో 700 ఉచిత కంటే ఆపరేషన్లు జరిగాయి ఇప్పటివరకు ఎలాంటి సమస్య రాలేదని పరిమితంగా ఆపరేషన్లు చేసి ఏ ఒక్కరికి ఫేల్ కాకుండా ప్రతి ఒక్కరికి చూపు వచ్చే విధంగా ఆపరేషన్ఆపరేషన్లు చేయడంలో అప్రమత్తంగా ఉన్నామని అన్నారు. ఆపరేషన్ చేయించుకున్న వాళ్ళు మేము చెప్పిన జాగ్రత్తలు పాటిస్తే చూపును కాపాడుకున్న వాళ్ళు అవుతారని అన్నారు రాబోయే కాలంలో ఇక ముందు కూడా మేము ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా సేవలు ఉచితంగా అందించడానికి ముందుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ మాజీ ప్రెసిడెంట్ నటరాజ రెడ్డి కార్యదర్శి సుధాకర్ రావు డాక్టర్ గణేష్, మేనేజింగ్ డైరెక్టర్ అనురాధ, రాజేంద్రప్రసాద్ కమలమ్మ, హాస్పిటల్ సిబ్బంది ఆనందరావు ,శివ ,కుమార్, లక్ష్మి, శాంతి, రఘు, ఇస్మాయిల్ ,హీరావతి, సౌజన్య, తదితరులు పాల్గొన్నారు



# తల్లిపాలు బిడ్డకు వరం

## ఐసిడిఎస్ సూపర్వైజర్ మహాదేవి




**నందవరం పల్లె వెలుగు ఆగస్టు 06** తల్లిపాలు బిడ్డకు వరమని ఐసిడిఎస్ సూపర్వైజర్ యం మహదేవి పేర్కొన్నారు. నందవరం మండలం హాలహర్వి గ్రామంలో ఎమ్మిగనూరు సిడిపిఓ సఫర్నిసా బేగం ఆదేశాల మేరకు ఐసిడిఎస్ సూపర్వైజర్ మహదేవి ఆధ్వర్యంలో అంగన్వాడి కేంద్రం ఆవరణంలో ప్రపంచ తల్లి వారోత్సవాల కార్యక్రమం నిర్వహించారు.ఈ సందఠరేగా ఐసిడిఎస్ సూపర్వైజర్ మహదేవి మాట్లాడుతూ గఠిణీకి, బాలింతలకు,అత్తలకు తల్లిపాలు ప్రాముఖ్యత తెలియజేస్తూ,ప్రతి బిడ్డకు ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే పట్టాలని తెలిపారు.ఆరు నెలల తర్వాత అనుబంధ ఆహారాన్ని మొదలుపెట్టాలని,క్రమంగా అనుబంధ ఆహార పరిమాణాన్ని పెంచుతూ బిడ్డకు రెండు సంవత్సరాల వరకు తల్లిపాలని పట్టాలని ఈ సందఠరేగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు లక్ష్మీదేవి,జయంతి,వనజ బాయి,లలిత మరియు ఆయాలు పాల్గొన్నారు.

# పద్ధతి మార్చుకోకపోతే చర్యలు తప్పవు

## అనధికార నిర్మాణాలు, ఆక్రమణలపై ఉపేక్షించొద్దు

## సి - డి వేస్ట్ మేనేజ్మెంట్ పకడ్బందీగా నిర్వహించాలి

## నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** ‘నగరంలో పారిశుద్ధ్యం మెరుగుపడుతుంది, ఇక అనధికార నిర్మాణాలు, ఆక్రమణలపై కొరడా ఝులిపించాలి, పట్టణ ప్రణాళిక అధికారులు, కార్యదర్శులు నిర్లక్ష్యం వీడి క్షేత్రస్థాయిలో పర్యటించాలి’ అంటూ నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ హెచ్చరించారు. పద్ధతి మార్చుకోకపోతే, ఆశించిన స్థాయిలో ఫలితాలు లేకపోతే వివరణలు తీసుకునే పద్ధతి ఇక ఉండబోదని, కఠిన చర్యలు తీసుకోక తప్పదని కమిషనర్ స్పష్టం చేశారు. బుధవారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో పట్టణ ప్రణాళిక అధికారులు, ప్లానింగ్ సెక్రటరీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందఠరేగా కమిషనర్ మాట్లాడుతూ.. మునుపటిలా పనిచేస్తామంటే కుదరదు, కచ్చితంగా క్షేత్రస్థాయిలో పర్యటిస్తూనే ఉండాలని తేల్చి చెప్పారు. అక్రమ నిర్మాణాలు, ఆక్రమణలను ఉపేక్షించొద్దని, వాటిపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ట్రాఫిక్‌కి ఇబ్బంది కలిగించే ఆక్రమణలను తొలగించాలని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. భవన నిర్మాణ వ్యర్థాల సేకరణకు నూతనంగా తీసుకొచ్చిన విధానాన్ని ప్రజల్లో విస్తృత ప్రచారం చేయాలని, సి %డ% డి వ్యర్థాల సేకరణకు ఏర్పాటు చేసిన ప్రత్యేక నెంబర్లు 08518-221847 లేదా o91-9100030250 ప్రచారం కల్పించాలని సూచించారు. అనధికార లేఅవుట్లు, ప్లాట్ల క్రమబద్దీకరణ పథకాన్ని యజమానులు వినియోగించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, సూపరింటెండెంట్ సుబ్బన్న, తదితరులు పాల్గొన్నారు.

# చేనేత రంగ పునరుజ్జీవానికి వై హెచ్ ఎల్, ఏ పి పి, ఓ నూతన అధ్యాయం

## బుట్టా దంపతుల ప్రయత్నాలను ప్రశంసించిన వైయస్ జగన్ మోహన్ రెడ్డి

**ఎమ్మిగనూరు, పల్లె వెలుగు ఆగస్ట్ 06** ఎమ్మిగనూరు నియోజకవర్గంలో చేనేత రంగాన్ని మరింత పురోగతిపథంలోకి నడిపించేందుకు తీసుకుంటున్న వినూత్న చర్యలకు పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. డోన్ పట్టణంలో మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ కుమారుని వివాహ కార్యక్రమానికి హాజరైన సందఠరేలో, ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ పార్లమెంట్ సభ్యురాలు బుట్టా రేణుక , బుట్టా ఫౌండేషన్ అధినేత బుట్టా శివనీలకంఠ తో కలిసి, ఇటీవల తయారు చేసిన %ూ ూా% (ఎమ్మిగనూరు హెరిటేజ్ లూమ్స్) గురించి సమగ్ర వివరాలు ఆయనకు తెలియజేశారు.ఈ యాప్ ద్వారా ఎమ్మిగనూరు ప్రాంత చేనేత కార్మికులకు నూతన మార్కెట్ అవకాశాలు, ఆధునిక డిజిటల్ వేదికలు అందుతాయనీ, వారి శ్రమకు వ్యాపార గౌరవం కలుగుతుందనీ బుట్టా దంపతులు తెలిపారు. స్థానికంగా చేనేత ఉత్పత్తులను ప్రపంచ మార్కెట్లోకి తీసుకెళ్లే లక్ష్యంతో రూపొందించిన ఈ యాప్ చేనేత కుటుంబాల ఆర్థిక స్థితిని మెరుగుపరచే దిశగా కీలక మలుపుగా నిలవనుంది.ఈ ప్రణాళికకు అనుకూలంగా స్పందించిన వైయస్ జగన్ మోహన్ రెడ్డి “సాంప్రదాయ కళల పరిరక్షణకు, గ్రామీణ ఉపాధికి, మహిళా శక్తికి బలాన్నిచ్చే మీ ఈ సృజనాత్మక ప్రయత్నం అభినందనీయం,” అని ప్రశంసించారు. ఇలాంటి కార్యక్రమాలే సంస్కృతిని నిలబెట్టేందుకు, ప్రజల జీవితాల్లో మార్పును తీసుకురావడంలో కీలకమైనవని పేర్కొన్నారు.



# బండి ఆత్మకూరులో స్వామిత్ర రీ సర్వే

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఆగస్టు 6:** బండి ఆత్మకూరులో స్వామిత్ర రీ సర్వేను బుధవారం గ్రామపంచాయతీ నందు ప్రారంభించారు. గ్రామ నెత్తములో ఉండబడినటువంటి ఇండ్లు ఖాళీ స్థలాలు అన్ని సర్వే చేసి కొలతలు వేసి ఇంటి ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేసి ఇవ్వడం జరుగుతుంది. సాధారణంగా గ్రామనిత్తాలలో ఇంటికి సంబంధించిన పత్రాలు ఉండవు కాబట్టి ఇందులో సర్వే చేసి ఇండ్లు కళాలు ఖాళీ స్థలాలు పడిపోయిన ఇండ్లు ఏదైనా గ్రామ నేతంలో ఉన్నటువంటి ప్రతి ఒక్క స్థలాన్ని కొలవాల్సి ఉంటుంది. సంబంధిత ఓనర్ కు ధ ృవీకరణ పత్రము పూర్తయిన వెంటనే ఇవ్వబడును. ఇది దీని ప్రధాన ఉద్దేశం కాగా రీ సర్వేలో భాగంగా పొలాలు వచ్చేసి సర్వేలు ఇండ్లను వచ్చేసి ఇంజనీరింగ్ నాయకులు కొలతలు వేయడం జరుగుతుంది. బండి ఆత్మకూర్ మండలంలో ప్రధానంగా బండి ఆత్మకూరు,భోజనం, ఈ ర్నపాడు కడమల కాలువ,నారాయణపురంపార్నపల్లి, పెద్ద దేవలాపురం, రామాపురం సంతజూటూరు గ్రామాల యందు సామిత్ర సర్వే జరుగుతుందని సంబంధిత అధికారులు పేర్కొన్నారు.



# స్వచ్ఛ కర్నూలుగా తీర్చిదిద్దండి





## జిల్లాలోని అన్ని మున్సిపాలిటీ ల్లో పారిశుధ్యం, ప్రతి రోజు ఇంటింటి చెత్త సేకరణ కార్యక్రమాలు సక్రమంగా జరగాలి జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** కర్నూలు నగరాన్ని స్వచ్ఛ కర్నూలుగా తీర్చిదిద్దడం తో పాటు జిల్లాలోని అన్ని మున్సిపాలిటీ ల్లో పారిశుధ్యం, ప్రతి రోజు ఇంటింటి చెత్త సేకరణ కార్యక్రమాలు సక్రమంగా జరగాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా కర్నూలు, ఆదోని, ఎమ్మిగనూరు, గూడూరు మున్సిపల్ కమిషనర్ లను ఆదేశించారు.. బుధవారం కలెక్టరేట్ లోని కానారేన్స్ హాల్ లో కర్నూలు, ఆదోని, ఎమ్మిగనూరు, గూడూరు మున్సిపల్ కార్పొరేషన్ కార్యకలాపాలపై ఈఈ లు, డిఈ లు , టౌన్ ప్లానింగ్ ఆఫీసర్లు, శానిటరీ ఇన్స్పెక్టర్ లు, రెవెన్యూ ఆఫీసర్లు, మేనేజర్, ఏఈ లతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నగరంలో చేపడుతున్న పారిశుధ్య పనులు సక్రమంగా జరగడం లేదని అసంత ృప్తి వ్యక్తం చేశారు. 1200 మంది శానిటరీ వర్కర్ లు ఉన్నప్పటికీ నగరాన్ని శుభ్రంగా ఉంచకపోతే ఎలా అని కలెక్టర్ పేర్కొన్నారు. పారిశుధ్య పనులు సక్రమంగా చేయకపోతే శానిటరీ ఇన్స్పెక్టర్ ల మీద కఠిన చర్యలు తప్పవన్నారు.. బి క్యాంప్ నుండి రాజవిహార్ వరకు ఉన్న రోడ్ శుభ్రంగా లేదని పలు మార్లు చెప్పినప్పటికీ మార్పు రాలేదని, సంబంధిత శానిటరీ ఇన్స్పెక్టర్ పై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కర్నూలు మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు.. అదే విధంగా ప్రజారోగ్య అధికారికి షోకాజ్ నోటీసు ఇవ్వాలన్నారు..రేపటి నుండి పారిశుధ్య పనులు సక్రమంగా జరగాలని, తాను తనిఖీ చేస్తానని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..ఐవిఆర్ఎస్ లో పారిశుధ్యం సక్రమంగా లేదని వచ్చిన ఫీడ్ బ్యాక్ కు అనుగుణంగా ఆయా ప్రాంతాల్లో పరిస్థితిని చక్కదిద్దే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. 10 రోజుల్లో పారిశుధ్యం లో పురోగతి తీసుకొని రాకపోతే కఠినమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు..నగరంలో ప్రతి రోజు ప్రతి ఇంటికి వెళ్లి చెత్త సేకరణ జరగాలని కలెక్టర్ ప్రజారోగ్య అధికారిని ఆదేశించారు... పూర్తి స్థాయిలో వంద శాతం పారిశుధ్య కార్యక్రమాలు జరగాలని, పుష్ కార్ట్ లు అదనంగా అవసరం ఏమైనా ఉంటే జనరల్ ఫండ్స్ లో తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.. త్రాగునీటికి సంబంధించి గత ఏడాది ఎస్ఎస్ ట్యాంక్ లలో మార్చి 31 వ తేది వరకు నీటిని నింపి పెట్టుకోవడం ద్వారా ఎలాంటి త్రాగునీటి సమస్య లేదన్నారు.. ఈ ఏడాది కూడా అదే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు... కల్లూరు లో ఉన్న 16 వార్డు లకు ప్రతి రోజు నీరు ఇచ్చేందుకు కమిటీ వేయడం జరిగిందని, కమిటీ సభ్యులు ఈ విషయంపై పరిశీలించి తగిన నివేదిక సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు....కర్నూలు నగర సుందరీకరణలో భాగంగా బి క్యాంప్ నుండి బస్ స్టాండ్ వరకు ఉన్న డివైడర్ లకు ఆకర్షణీయంగా పెయింటింగ్ వేయించాలని కలెక్టర్ కర్నూలు మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు.. జనరల్ ఫండ్స్ కింద వచ్చిన నిధులను ఏ విధంగా ఎలా ఖర్చు పెట్టాలి, చాలా ఏళ్ల నుండి పెండింగ్ లో పనులను చేపట్టే విధంగా యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని కలెక్టర్ కర్నూలు మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు... ఎన్క్యాప్ ఫండ్స్ కింద 8 నెలల కిందట రూ. 7 కోట్లతో పనులు చేపట్టాలని ఆదేశాలు ఇచ్చామని, ఈ పనులు నత్తనడకన నడుస్తున్నాయన్నారు.. మున్సిపల్ అధికారిని ప్రశ్నించారు.. నిధులు ఉన్నప్పటికీ పనులు చేయకపోతే ఎలా అని కలెక్టర్ అసంత ృప్తి వ్యక్తం చేశారు.. పెండింగ్ లో ఉన్న పనులను కూడా 10 రోజులలో మొదలు పెట్టాలని కలెక్టర్ కర్నూలు మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు.. ప్లాస్టిక్ యూస్ మేనేజ్మెంట్ కి సంబంధించి షాప్ ల వద్దకు వెళ్ళి ప్రజల్లో అవగాహన కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ప్రజారోగ్య అధికారిని ఆదేశించారు.. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులు ఏవి అని కరపత్రాలను సిద్ధం చేసి షాప్ ల వారికి పంపిణీ చేసి అవగాహన కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.టౌన్ ప్లానింగ్ కు సంబంధించి ప్రతి రోజు ప్రతికూల వార్తలు వస్తున్నాయని, వాటిపై ఎంక్వైరీ చేసి నివేదికలు ఇవ్వాలని కలెక్టర్ సిటీ ప్లానింగ్ అధికారిని ఆదేశించారు.. నంద్యాల చెక్ పోస్ట్ నుండి గార్గేయపురం వరకు సంబంధించిన రోడ్ వైడ్నింగ్ పనులకు సంబంధించి అంగీకరించిన వారికి టీడీఆర్ బాండ్లు అందచేసి రోడ్ విస్తరణ పనులు మొదలు పెట్టాలని కలెక్టర్ సిటీ ప్లానింగ్ అధికారిని ఆదేశించారు.. ఆదోని, ఎమ్మిగనూరు, గూడూరు మున్సిపల్ కమిషనర్ లతో మాట్లాడుతూ జనరల్ ఫండ్స్, 15 ఫైనాన్స్ కింద వచ్చిన నిధులను ఏ విధంగా ఉపయోగించాలి అని యాక్షన్ ప్లాన్ తయారు చేసుకోవాలని కలెక్టర్ సంబంధిత మున్సిపల్ కమిషనర్ లను ఆదేశించారు.. అదే విధంగా ఈ మున్సిపాలిటీ ల్లో కూడా పారిశుధ్య పనులు సక్రమంగా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.. ఐ వి ఆర్ ఎస్ లో నెగెటివ్ ఫీడ్ బ్యాక్ వచ్చిన వార్డులను పరిశీలించి సమస్యలు ఉంటే పరిష్కరించాలన్నారు.. ఆదోని బసాపురం ట్యాంక్ కు సంబంధించిన మరమ్మతులను రిపేర్, రెనోవేషన్, రెస్టోరేషన్ (%===%) పథకం కింద చేపట్టే విధంగా ఇరిగేషన్, ఆర్ డబ్ల్యూ ఎస్ ఎస్ఈ లతో మాట్లాడి, ప్రతిపాదనలు పంపించాలని కలెక్టర్ ఆదోని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు..

గూడూరు పంచాయతీ నుండి నగర పంచాయతీ కి మారిన తర్వాత నార్మ్ ప్రకారం ఉండాల్సిన పారిశుధ్య కార్మికులు లేనందున, పారిశుధ్య కార్మికుల నియామకాన్ని డిఓ లెటర్ సిద్ధం చేయాలని కలెక్టర్ గూడూరు నగర పంచాయతీ కమిషనర్ ను ఆదేశించారు... టిడ్కో గ ృహాలకు సంబంధించి గ ృహాలు కేటాయింపు చేసిన వారికి హౌస్ నెంబర్ లు ఇవ్వాలని, జాయింట్ కలెక్టర్ తో మాట్లాడి రేషన్ షాప్ ఏర్పాటు చేయించాలన్నారు. అంగన్వాడి సెంటర్ ఏర్పాటు కూడా తగిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.... సమావేశంలో కర్నూలు మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ్, ఆదోని మున్సిపల్ కమిషనర్ క ృష?, ఎమ్మిగనూరు మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి, గూడూరు నగర పంచాయతీ కమిషనర్ రమేష్ బాబు, కర్నూలు నగరపాలక సంస్థ హెల్త్ ఆఫీసర్ విశ్వేశ్వర రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## 15 వేల ఎకరాల్లో వరి నాట్లు- ఏవో పవన్ కుమార్



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఆగస్టు 6:** ఈ ఏడాది ఖరీఫ్ సీజన్లో కర్నూలు కడప కాల్వ కింద 15 వేల ఎకరాల్లో రైతులు వరి నాట్లు వేశారని బండి ఆత్మకూరు మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ తెలిపారు. మండలంలో సాధారణ విస్తీర?ం 26వేల ఎకరాలు ఉందని తెలిపారు. బుధవారం లింగాపురం గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని చేపట్టిన సందరరేగా వ్యవసాయ అధికారి మాట్లాడారు. రైతులు కలుపు యాజమాన్య పద్ధతులు పాటించాలని నాట్లు వేసిన రెండు నుండి మూడు రోజులలోపు కలుపు మొక్కల పెరుగుదలను నియంత్రించాలని అన్నారు. నివారణకు గాను ఎకరాకు 500 మిల్లీలీటర్లు చొప్పున క్రేజ్ (ప్రేటిలాక్లూర్ 50% ఈసీ ) లేదా ఎకరాకు నాలుగు కిలోల చొప్పున స్ట్రాంగ్ (బెంసెలూఫరాన్ డీటెయిల్ 0.6%ంప్రేటిలాక్లూరు 6% గ్రాను ముందస్తుగా వాడాలి అని అన్నారు. వరి నాటిన 20 మరియు 40 రోజుల అనంతరం ఎకరాకు 80 మీ. లీ చొప్పున నామిని గోల్డ్ ( బీస్ పై రీబాక్ సోడియం 10% ఎస్సీ) ద్వారా కలుపుకొని మెరుగ్గా నివారించవచ్చునని తెలిపారు. మొక్కజొన్న పంటలో కాండం తులసి పురుగు నివారణకు సస్యరక్షణ చర్యల గురించి రైతులకు వివరించారు పిల్ల పురుగులు ఆకులపై హరితాన్ని గోకి తింటుంది తర్వాత కాండం లోపలికి చేరుతుందని అన్నారు. ఆకులపై వరుస క్రమంలో పొడవాటి చిల్లులు కనిపిస్తాయని దీని నివారణకు క్లోరిన్ ట్రీ నీప్రోల్ 18.5% ఎస్పీ 60 మిల్లీలీటర్లు/ ఎకరాకు పిచికారి చేయాలని అన్నారు. ఎక్కువగా ఉన్నప్పుడు కార్బో ఫిరాన్ 3జి మూడు కిలోలు ఎగరానికి పైరు మొలకెత్తిన 25 నుంచి 30 రోజుల కు ఆకుల సుడులలో వేయాలని తెలిపారు కత్తెర పురుగు మొదటి దశ గొంగళి పురుగు ఆకులపై పత్ర హరితాన్ని గోగి తింటూ, ఆకులపై రంగాలు చేస్తుంది ఇటువంటి రంధ్రాలు ఆకులపై నిలువుగా కనిపిస్తాయని, గొంగళి పురుగు పెరిగే కొద్దీ ఆకుల చివర నుండి చింటూ ఆకులను కత్తిరించినట్టుగా కనిపిస్తూ ఆకులను పూర్తిగా గమనించవచ్చునని అన్నారు ఆకుసుడులను కాండాన్ని కూడా తోల్చి రంగాలు చేసి పంటను నష్టపరుస్తుందని కంకి మరియు లేత కండలను కూడా నష్టపరుస్తుందని అన్నారు. నివారణకు ఇమామెక్టిన్ బెంజోయేట్ ఐదు% లేదా స్పినోసాడు 45% ఎసిసి 60 మిల్లీలీటర్లు ఎకరాకు పిచికారి చేయాలని అన్నారు. అన్నదాత సుఖీభవ అర్హత ఉండి లబ్ధి పొందని రైతులు సంబంధిత రైతు సేవా కేంద్ర సిబ్బంది వద్ద అర్జీ పెట్టుకోవాలని రైతులను ఏవో కోరారు. అనంతరం ఏ ఈ ఓ అశ్రఫ్ మాట్లాడుతూ రైతులు పంట నమోదు చేయించుకోవాలని పంట బీమా చేయించుకోవడానికి ఈ నెల 14వ తేదీ వరకు చివరి తేదీ కాబట్టి ఇన్సూరెన్స్ ప్రీమియం అమౌంటు చెల్లించి పంట బీమా సదుపాయం పొందాలని తెలిపారు. పశు వైద్యాధికారి అనూష మాట్లాడుతూ పాడిపశువులు కలిగిన రైతులు బ్లాంకెట్ సర్వేలో పాల్గొని ఆర్థికంగా లబ్ధి పొందడానికి కావాల్సిన పథకాలను ప్రభుత్వానికి తెలపాలని రైతులని కోరారు మినీ గోకులం కొరకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో వారితో పాటు వ్యవసాయ విస్తరణ సిబ్బంది మధు పలువురు రైతులు పాల్గొన్నారు.

## అధికారులు ముందస్తు చర్యలు తీసుకోకపోతే ఎలా.

### ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి వాల్మీకి.



**ఆదోని పల్లె వెలుగు ఆగస్టు 6** వర్షం కారణంగా జలమయమైన రోడ్లను పరిశీలన చేస్తున్న సందరరేగా మున్సిపల్ అధికారులు వర్షాకాలంలో ముందస్తు చర్యలు తీసుకోకపోతే ఇలాంటి భయంకరమైన పరిస్థితులు పునరావ ృతం అవుతాయని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే పార్థసారథి మాట్లాడుతూ వర్షం వల్ల అనేక కుటుంబాలు రోడ్డున పడ్డాయని చాలా కాలనీలో ఇళ్లలోకి నీరు చేరాయని వాటిని తొలగించేందుకు మునిసిపల్ అధికారులు శ్రామికులను తయారు చేసి ఉంచారని ఇబ్బంది పడుతున్న ప్రజలు టోల్ ఫ్రీ నెంబర్ 7032575929 కు ఫోన్ చేస్తే వెంటనే అధికారులు స్పందించి ఇళ్లలోని నీటిని బయటికి తోడేసేందుకు రెడీగా ఉన్నారని దయచేసి ప్రజలు ఇలాంటి కార్యక్రమాన్ని ఉపయోగి%శీ%చుకోవాలన్నారు, అలాగే ఇళ్లలోకి నీరు చేరడం వల్ల రేషన్ పాడైపోయిన వారికి ప్రభుత్వం ద్వారా అందిస్తున్నామని అలాగే పూర్తిగా ఇల్లు పడిపోయిన వారికి హౌసింగ్ అధికారులతో మాట్లాడి ఇల్లు నిర్మించేందుకు వారితో సమావేశం అవుతామని తెలియజేశారు, ఆదోని పాత ఓవర్ బ్రిడ్జ్ మీద అనేక రకాల రిపేర్లు ఉన్నాయని గుంతలు పడిపోవడం అలాగే పక్క గోడలు పడిపోయి ఉండడం లాంటి పరిస్థితులున్నాయని దీని స్థానంలో కొత్త బ్రిడ్జి ప్రతిపాదనకు 86 కోట్లు అవసరమవుతాయని ఈ విషయాన్ని కేంద్ర మంత్రులతో మాట్లాడతానని అంతలోపు ఆదోనిలో కొత్తగా నిర్మిస్తున్న బైపాస్ ను పూర్తి చేసి వాహనాలు రాకపోకలకు ఇబ్బంది లేకుండా అటువైపు వెళితే అప్పుడు ఈ బ్రిడ్జిని నిర్మించడానికి అనుకూలంగా ఉంటుందని తెలియజేశారు. ఎమ్మెల్యే తో పాటు మునిసిపల్ ఇంజనీర్ సత్య నారాయణ,డి ఈ లు రామూర్తి,గోపీనాథ్,ఆర్ అండ్ బీ అధికారులు, నేషనల్ హైవే అథారిటీ అధికారులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ఉచిత ఇంటి స్థలాలను మంజూరు చేయాలి

## - నందవరం శ్రీనివాసులు జిల్లా అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టుల యూనియన్ జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూఆధ్వర్యంలో కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన ఏపిజేయు జిల్లా కమిటీ జిల్లాలో ప్రెస్ క్లబ్ ను వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్.



**నంద్యాల ప్రతినిధి. ఆగస్ట్ 06. పల్లె వెలుగు** ):ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టుల యూనియన్ రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు "జర్నలిస్టు కోర్కెల దినోత్సవం" సందరరేగా ఏపీజెయు జిల్లా గౌరవ అధ్యక్షులు నరసింహమూర్తి , జిల్లా అధ్యక్షులు నందవరం శ్రీనివాసులు ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ రాజకుమారి గణియాకు జర్నలిస్టుల సమస్యల పై వినతి పత్రం సమర్పించారు. వర్కింగ్ జర్నలిస్టులకు అందరికీ అక్రిడిటేషన్లు మంజూరు చేయాలని, అక్రిడిటేషన్ కమిటీలో ఏపీజెయు నాయకులకు ప్రాధాన్యత కల్పించాలని, జర్నలిస్టులకు బీమా, పెన్షన్ సౌకర్యాలను కల్పించాలని, నివేశన స్థలాలు మంజూరు చేసి ప్రభుత్వపరంగా గ ృహ నిర్మాణం చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టుల యూనియన్ నాయకులు కలెక్టర్ ను కోరారు. కలెక్టర్ రాజకుమారి గణియా సానుకూలంగా స్పందించి మీ సమస్యలను ప్రభుత్వం ద ృష్టికి తీసుకెళ్లి కచ్చితంగా నెరవేరే విధంగా క ృషి చేస్తానని హామీ ఇచ్చారు, ఈ సందరరేగా ఏపీజేయు నంద్యాల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నందవరం శ్రీనివాసులు, సీఎం నాగేంద్రలు మాట్లాడుతూ దీరకాలికంగా నెలకొన్న జర్నలిస్టుల సమస్యలపై ప్రభుత్వం స్పందించాలన్నారు. ముఖ్యంగా నంద్యాలలో ప్రెస్ క్లబ్ ఏర్పాటుపై స్థానిక శాసనసభ్యులు గతంలో హామీనిచ్చారని, దాని అమలు దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే స్థానిక అడ్వైజర్ కమిటీలలో అర్హత కలిగిన జర్నలిస్టులకు అవకాశం కల్పించాలన్నారు. జిల్లా ఉపాధ్యక్షులు మరియదాస్, రామన్న యాదవ్ లు మాట్లాడుతూ వ ృత్తి రీత్యా జర్నలిస్టులు క్షేత్రస్థాయిలో అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని ఆయా సమస్యల పరిష్కారానికి మీడియా కమిషన్ ను ఏర్పాటు చేయాలన్నారు. జర్నలిస్టుల న్యాయమైన కోర్కెలను ప్రభుత్వం పరిష్కరించాలన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి అబ్దుల్ మజీద్, జిల్లా కార్యదర్శి శివశంకర్, ప్రేమ్ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ సాక్షి కరీం, జాకోబ్, అజి సలీం, ఖాజా శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## పోలవరం బనకచర్ల ప్రాజెక్టు కాంట్రాక్టర్ల ప్రయోజనాల కొరకే.?

### విశ్రాంత ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వర్రావు.

**పల్లె వెలుగు నంద్యాల.** పోలవరం బనకచర్ల ప్రాజెక్టు కాంట్రాక్టర్ల ప్రయోజనాల కొరకే తప్ప ఇది రాయలసీమకు ఏమాత్రం లబ్ధి చేకూరదని ఆలోచనాపరులు వేదిక నాయకులు విశ్రాంత ఐపియస్ అధికారి ఎ.బి. వెంకటేశ్వరరావు ఘాటుగా విమర్శించారు. రాయలసీమలో ప్రాజెక్టులు, నీటి లభ్యత క్షేత్రస్థాయిలో ప్రాజెక్టుల స్థితిగతులను తెలుసుకోవడానికి మూడు రోజుల పర్యటనలో భాగంగా నిన్న మల్యాల, ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకాలు, పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటర్, బనకచర్ల క్రాస్ రెగ్యులేటర్, తెలుగుగంగ ప్రాజెక్టులను సందర్శించడమైనది. ఈ సందరరేగా బుధవారం నంద్యాల రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి గ ృహంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో బొజ్జా దశరథరామిరెడ్డి, సాగునీటి రంగ విశ్లేషకులు తుంగ లక్ష్మీనారాయణ, రైతుసేవా అధ్యక్షులు అక్కినేని భవానీప్రసాద్, సామాజికవేత్త జొన్నాలగడ్డ రామారావు, సిపిఐ నాయకులు రామాంజనేయులు రైతు నాయకులు పాల్గొన్నారు.



# శత వసంతాలు పూర్తి చేసుకున్న భారత కమ్యూనిస్టు పార్టీ




## సిపిఐ పార్టీ 24వ మహాసభలను జయప్రదం చేయండి.

**ఆదోని పల్లె వెలుగు ఆగస్టు 6** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆదోని మండల సమితి ఆధ్వర్యంలో మండల పరిధిలో గల పెసలబండ గ్రామంలో సిపిఐ పార్టీ పతాకాన్ని ఆ గ్రామ శాఖ కార్యదర్శి గొల్ల రాఘవేంద్ర ఆవిష్కరించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అజయ్ బాబు ఆదోని మండల పార్టీ కార్యదర్శి కల్లుబావిరాజు. పార్టీ మండల సహాయ కార్యదర్శి వ్యవసాయ కార్మిక సంఘం తాలూకా కార్యదర్శి కొత్తూరు గంగన్న, ఏపీ రైతు సంఘం ఆదోని డివిజన్ కార్యదర్శి మధిర ఎల్లప్ప గ్రామ నాయకులు అర్జున్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందరరేగా హాజరైన పార్టీ ప్రజాసంఘాల నా కార్యకర్తలను ఉద్దేశించి నాయకులు మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26న ఉత్తరప్రదేశ్ లోని కాన్పూర్ లో ఆవిరవేంచిన కమ్యూనిస్టు పార్టీ దేశ స్వాతంత్ర కోసం జరిగిన మహా సంగ్రామములు అనేకమంది తమ ప్రాణాలను త్యాగం చేశారని అనంతరం స్వాతంత్ర ఫలాలను పాలకులు కొద్దిమంది గుత్త పెట్టుబడిదారులకు అనుకూలంగా పరిపాలన కొనసాగిస్తూ ప్రజలను అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఎప్పటికప్పుడు ప్రజలను చైతన్యపరిచి ఉద్యమాలకు సిద్ధం చేస్తున్నామని ఈ యొక్క వంద వసంతాలు పూర్తి చేసుకున్న సందరరేగా ఈ నెల 9 నుండి 11వ తేదీ వరకు కర్నూలులో కమ్యూనిస్టు పార్టీ జిల్లా 24వ మహాసభలను జరుపుకుంటున్న అటువంటి సందరరేలో మొదటి రోజు జరిగే ప్రదర్శనకు కార్మికులు కష్టజీవులు ప్రజలు రైతులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర పార్టీ కార్యదర్శి కామ్రేడ్ కే రామక ృష? మాజీ ఎమ్మెల్యే. సిపిఐ రాష్ట్ర పార్టీ సహాయ కార్యదర్శి కామ్రేడ్ ముప్పాళ్ళ నాగేశ్వరరావు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి.రామచంద్రయ్య పాల్గొంటున్నారని ఈ సందరరేగా మహాసభలు జయ రథం చేయడానికి అందరు కలిసి రావలసిందిగా విజ్ఞప్తి చేయడం జరిగింది.

# సీనియర్ సిటిజన్ సంక్షేమ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి

### తల్లిదండ్రులను సంరక్షించాల్సిన బాధ్యత పిల్లలపై ఉంది
### జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో సీనియర్ సిటిజన్ నిర్వహణ, సంక్షేమ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని కానారేన్స్ హాల్ లో సీనియర్ సిటిజన్ నిర్వహణ, సంక్షేమ చట్టం,2007 అమలుపై అవగాహనా సదస్సును నిర్వహించారు. ఈ సందఠరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వయోవ ృద్ధులు, తల్లిదండ్రుల నిర్వహణ, సంక్షేమం కోసం సీనియర్ సిటిజన్ నిర్వహణ, సంక్షేమ చట్టం,2007 ను ప్రవేశపెట్టారన్నారు.. తమను తాము ఆర్థికంగా పోషించుకోలేని తల్లిదండ్రులు, సీనియర్ సిటిజన్లకు ఆర్థిక సహాయం సంరక్షణ అందించాలని ఈ చట్టం నిర్దేశిస్తుందన్నారు. నేటి సమాజంలో బంధాలు, అనుబంధాలు దూరమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు..పిల్లలు తమను చూసుకోవడం లేదని పిజిఆర్ఎస్ లో ఎక్కువగా ఫిర్యాదులు వస్తున్నాయన్నారు..గుడివాడ ఆర్డీవో గా 2011 లో ఈ చట్టాన్ని అమలు చేస్తూ తల్లిదండులను నిర్లక్ష్యం చేసిన ఒక వ్యక్తికి రూ. 10 వేలు నిర్వహణ మొత్తాన్ని మంజూరు చేయాలని ఫస్ట్ ఆర్డర్ పాస్ చేశానని కలెక్టర్ గుర్తు చేసుకున్నారు..ఆర్థిక స్థోమత లేని తల్లిదండ్రులు తమ పిల్లలు సంరక్షించని పక్షంలో మెయింటెనెన్స్ కోసం సబ్ డివిజనల్ మేజిస్ట్రేట్ లేదా ఆర్డీవో కు దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ సూచించారు. నిర్వహణ ట్రిబ్యునల్ ద్వారా సబ్ డివిజనల్ మేజిస్ట్రేట్ లేదా ఆర్డీవో లు ఈ దరఖాస్తులను విచారించి నిర్వహణ మొత్తాన్ని నెలకు గరిష్ట పరిమితి రూ. 10 వేలు విధించవచ్చని కలెక్టర్ తెలిపారు..ఈ చట్టాన్ని పటిష్టంగా అమలు చేసి సీనియర్ సిటిజన్స్ హక్కులను కాపాడాలని, చట్ట ప్రకారంగా వైద్య సదుపాయాలు, వారికి లభించే అన్ని హక్కులను అందచేయాలని కలెక్టర్ సబ్ కలెక్టర్, ఆర్డీవోలను ఆదేశించారు.. డివిజన్ల వారీగా ఎన్ని కేసులు వచ్చాయి అని సబ్ కలెక్టర్, ఆర్డీవోలను అడిగి తెలుసుకున్నారు.. పత్తికొండ డివిజన్లో 6 కేసులు రాగా 2 కేసులు పరిష్కరించామని, కర్నూలు డివిజన్లో 13 కేసులు రాగా 6 కేసులు పరిష్కరించామని, ఆదోని డివిజన్లో 13 కేసులు రాగా, ఆరు కేసులు పరిష్కరించామని సబ్ కలెక్టర్, ఆర్డిఓలు వివరించారు..ఆర్డర్ పాస్ చేసిన తర్వాత, అమలవుతోందా లేదా అని కూడా ఫాలో అప్ ఉండాలని కలెక్టర్ ఆదేశించారు..జిల్లా అధికారులు కూడాఎక్కడైనా సీనియర్ సిటిజన్ లకు సంరక్షణ లేకపోతే, చట్టం గురించి అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు.. జిల్లాలో 15 వ ృద్ధాశ్రమాలు ఉన్నాయని, వాటిని జిల్లా అధికారులు విజిట్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.. వ ృద్ధాశ్రమాలు ఎలా నడుస్తున్నాయి, నిర్వహణ ఎలా ఉంది, ఏమైనా అవసరాలు ఉన్నాయా పరిశీలించి నివేదిక అందజేయాలని కలెక్టర్ జిల్లా అధికారులను ఆదేశించారు.అనంతరం అడ్వకేట్ మోహన క ృష?, రిటైర్డ్ డీఎస్పీ, అడ్వకేట్ పాపారావు, డా.నాగరాజు, రిటైర్డ్ ప్రిన్సిపల్ తదితరులు చట్టంపై అవగాహన కల్పించారు.. సమావేశంలో సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, డిఆర్వో వెంకట నారాయణమ్మ, ఆర్డీవోలు సందీప్ కుమార్, భరత్ నాయక్, వికలాంగుల సంక్షేమ శాఖ ఏడి రాయిస్ ఫాతిమా, జిల్లా అధికారులు పాల్గొన్నారు..



## కళాశాల ఆవరణంలో నిర్మిస్తున్న టవర్ ను వెంటనే తొలగించాలి

### విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపల్ ఆఫీస్ ముందు ధర్నా



ఆదోని పల్లె వెలుగు ఆగస్టు 6 ఆదోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన నెట్వర్క్ టవర్ను వెంటనే తొలగించాలి.అనంతరం డిఎస్ఎఫ్ పిడిఎస్ఓ ఆర్ పి ఎస్ ఎఫ్ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ ఆఫీస్ ముందు ధర్నా చేపట్టారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పిడిఎస్ఓ రాష్ట్ర నాయకుడు తిరుమలేష్, డి ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ధనాపురం ఉదయ్, ఆర్ పి ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు బాలు మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యానికి హానికరం అంటూ వారు ఆందోళన వ్యక్తం చేశారు.కాలేజ్ మైదానంలో టవర్ ఉండటం వల్ల విద్యా వాతావరణం ప్రభావితం అవుతోందని వారు తెలిపారు.ఆర్ట్స్ కళాశాల మేనేజ్మెంట్ ఈ విషయం పైన చొరవ చూపి వెంటనే స్పందించాల్సినటువంటి విషయం తక్షణమే టవర్ను తొలగించాలని, వారు హెచ్చరించారు.ఆదోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలో ఏర్పాటు చేసిన నెట్వర్క్ టవర్ను తక్షణం తొలగించాలని డీ.ఎస్.ఎఫ్, పీ.డీ.ఎస్.ఓ,ఆర్.పీ.ఎస్.ఎఫ్ విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి. ఒకవేళ ఆ టవర్ ను తొలగించ లేకపోతే విద్యార్థులు అందరినీ సమీకరించి రానున్న రోజుల్లో బందుకు పిలుపునిస్తామని విద్యార్థి సంఘాలుగా ఆర్ట్స్ కళాశాల మేనేజ్మెంట్ కు హెచ్చరిస్తున్నాము వేలాది మంది విద్యార్థులు ద ృష్టిలో ఉంచుకొని రేడియేషన్ సంబంధించి విద్యార్థులు అనారోగ్యాలకు ఇబ్బంది పరిస్థితి ఉంటుంది కాబట్టి ఏదైతే టవర్ కట్టినారు తక్షణమే తొలగించాలని ప్రత్యేకంగా మరొకసారి డిమాండ్ చేస్తున్నాము ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు షకీల్, వినీల్, రాజ్ కుమార్, నవీన్, వినోద్, మురళి తదితరులు పాల్గొనడం జరిగింది.

# గత పాలకుల నిర్లక్ష్యం ... రైతన్నలకు శాపం





### అనతి కాలంలోనే గోరుకల్లు రిజర్వాయర్ కుంగిన రాతికట్ట నిర్మాణం
### కమిషన్ల కక్కుర్తితో నాసిరకం పనులు

పాణ్యం, ఆగస్టు 6, పల్లె వెలుగు: గత పాలకులు అధికారులు అవినీతి కమిషన్లకు కక్కుర్తి విరచి రాయలసీమ రైతాంగానికి తీరని శాపంగా గోరకల్లు రిజర్వాయర్ నిర్మాణం చేపట్టణం జరిగిందని సాగునీటి విశ్లేషకులు తుంగ లక్ష్మీనారాయణ, విశ్రాంత మాజీ డిజిపి అధికారి,ఆలోచనపరుల వేదిక నాయకులు ఏపీ వెంకటేశ్వరరావు అన్నారు. మండల పరిధిలోని గోరుకల్లు రిజర్వాయర్ కుంగిన రాతి కట్ట నిర్మాణాన్ని బుధవారం సాగునీటి రంగ విశ్లేషకులు తుంగ లక్ష్మీనారాయణ,విశ్రాంత ఐపీఎస్ మాజీ డిజిపి ఏపీ వెంకటేశ్వరరావు, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామాంజనేయులు,నంద్యాల సిపిఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు, సిపిఐ సహాయ కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్, సాగునీటి సాధన సమితి అధ్యక్షుడు బొజ్జదశరథ రామిరెడ్డి లతో కలిసి పరిశీలించారు.గోరుకల్లు రిజర్వాయర్ క్షుణ?ంగా పరిశీలించి,కుంగిన రాతికట్ట నిర్మాణ పనులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందఠరేగా వారు మాట్లాడుతూ శ్రీశైలం బ్యాక్ వాటర్ ద్వారా గోరకల్లు రిజర్వాయర్ను నిర్మించి 12.5 టీఎంసీల పూర్తి సామర్థ్యంతో నీటిని నిల్వ ఉంచి లక్షలాది ఎకరాలకు సాగు,త్రాగునీరు అందించి రాయలసీమ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయడం ప్రధాన లక్ష్యం అన్నారు.అయితే గత పాలకులు,అధికారులు అంతులేని నిర్లక్ష్యంతో నిర్మాణ పనులలో భారీగా అవినీతి చోటు చేసుకుందన్నారు. నాసిరకం నిర్మాణంలో భాగంలోనే రాతికట్ట నిర్మాణం కుంగిపోవడమే అందుకు నిదర్శనమన్నారు.12.5 టీఎంసీలు నీటి నిల్వ ఉంచాల్సిన రిజర్వాయర్ లో 8 టీఎంసీల నీటిని నిల్వ ఉంచుకొనే దౌర్భాగ్యానికి గత ప్రభుత్వం కల్పించిందన్నారు. ప్రస్తుత ప్రభుత్వం గోరుకల్లో రిజర్వాయర్ పనులకు 53 కోట్ల రూపాయల నిధులు వెచ్చిచ్చిందని, కానీ త్వరితగతిన నిర్మాణ పనులు పూర్తి చేసి,పూర్తి నీటి నిల్వ సామర్థ్యాన్ని తీసుకువచ్చి రాయలసీమ రైతన్నల ఆశలను నెరవేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో రైతు సేవ అధ్యక్షులు భవాని ప్రసాద్, సామాజికవేత్త రామారావు,చక్రవర్తి రైతు సంఘం నాయకులు సోమన్న, ఎస్ ఆర్ బి సి పరి రక్షణ నాయకులు మురళీధర్ రెడ్డి,ఈశ్వర్ రెడ్డి,సమితి కార్యవర్గ సభ్యులు,రైతు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాల నిల్వలను తనిఖీ చేసిన వ్యవసాయాధికారి.



కొత్తపల్లి6ఆగస్టు2025 పల్లెవెలుగు, కొత్తపల్లి మండలంలో పంటలకు వాతావరణం అనుకూలించి వర్షం కురియడంతో రైతులుఒక్కసారిగా ఎరువుల కోసం పరుగులు పెట్టడంతో ఎరువుల దుకాణాలలో ఎరువులను నిల్వలు చేసుకొని రైతుల అవసరాలను ఆసరా చేసుకొని బ్లాక్ మార్కెట్ లో అధిక ధరలకు విక్రయాలు చేస్తూ వుంటారు.ఇలాంటి తరుణంలో ఆత్మకూరుమండల వ్యవసాయ అధికారి అమీరున్నిసా బేగంకొత్తపల్లి మండలంలోని ఎరువులు దుకాణాలను అకస్మాత్మకంగా తనిఖీ చెయ్యడం "జరిగిందికొత్తపల్లి మండలంలోని మన గ్రోమోర్ సెంటర్ ని వ్యవసాయ అధికారి తనిఖీ చేయడం జరిగింది. ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే తగిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. అనుమతి లేని ఎరువులు, పాత ఎరువులు, పురుగుమందులు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎరువుల డీలర్లకు తెలియజేశారు. ప్రతి దుకాణంలో స్టాక్ రిజిస్టర్లు, బిల్ బుక్కులు అప్డేట్ చేసుకోవాలని తెలియజేశారు. స్టాక్ రిపోర్ట్ ని ప్రతినెల 3 వ తేదీలోపు మండల వ్యవసాయ అధికారి గారి కార్యాలయానికి సమర్పించాలని తెలియజేశారు.

## జిల్లా స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు




నంద్యాల ఆగస్టు 6 పల్లె వెలుగు తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా బుధవారం నాడు స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ అధికారిని లీలావతి దేవి ఆదేశాల మేరకు నంద్యాల అర్బన్ సిడిపిఓ చంద్రకళ ఆధ్వర్యంలో జిల్లాలోని బస్టాండ్, రైల్వే స్టేషన్ ,హాస్పిటల్ మరియు జివి మాల్ నందు బ్రెస్ట్ ఫీడింగ్ రూమ్స్ ని ప్రారంభించడం జరిగింది. ఈ సందఠరేగా చంద్రకళ మాట్లాడుతూ ఆగస్టు ఒకటి నుండి ఏడవ తేది వరకు తల్లిపాల ప్రాధాన్యత అనే అంశంతో వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుంది. నలుగురిలో బిడ్డకు పాలు ఇచ్చేందుకు అసౌకర్యానికి గురి అవుతున్న మహిళలకు ఈ ఫీడింగ్ రూమ్స్ ఎంతగానో ఉపయోగపడతాయని ఆమె తెలిపారు. సంపూర? ఆరోగ్యవంతులైన శిశువులు దేశానికి సంపదలాంటి వారని, బిడ్డ పుట్టిన వెంటనే తల్లిపాలు అందించాలని, తల్లిపాలు బిడ్డకు సరైన పోషక ఆహారాన్ని అందిస్తుందని ఆమె అన్నారు. చను పాలలో విటమిన్స్, మాంసక ృతులు, క్రొవ్వు మిశ్రమాలు ఉంటాయని తెలిపారు. తల్లిపాలు బిడ్డ మేధా శక్తిని మెరుగుపరచడానికి తోడ్పడతాయని శిశువు జీర?వ్యవస్థకు ఎలాంటి అసౌకర్యాన్ని కలిగించవని, మొదటి ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు బిడ్డకు అందించాలని అలాగే ఆరు నెలలు దాటిన తర్వాత తల్లిపాలతో పాటు పౌష్టికాహారాన్ని అందిస్తూ రెండు సంవత్సరాల వరకు తల్లి పాలని అందించాలని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో ఓ ఎస్ సి సెంట్రల్ అడ్మినిస్ట్రేటర్ శిరీష మరియు సిబ్బంది, బస్టాండ్ డిపో మేనేజర్, రైల్వే స్టేషన్ మేనేజర్,జీజీహెచ్ హాస్పిటల్ ఎంహెచ్వో, మెడికల్ సూపర్డెంట్ మరియు జీవి మాల్ మేనేజర్ తదితరులు పాల్గొన్నారు.

# అడ్డు అదుపు లేని ప్రీస్కూల్ యాజమాన్యాలు

### ప్రీ స్కూల్స్ పై చర్యలు తీసుకోని ఎంఈఓ ను తొలగించాలి
### ప్రొద్దుటూరు పట్టణంలో విచ్చలవిడిగా పుట్టుకొస్తున్న ప్రీ స్కూల్స్
### ప్రొద్దుటూరు ఎంఈఓ ఆఫీస్ వెనకాలనే ప్రీస్కూల్ చోద్యం చూస్తున్న ఎంఈఓ
### రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ ఆర్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షులు జగన్ డిమాండ్



ప్రొద్దుటూరు ఆగస్టు 6 పల్లె వెలుగు ప్రొద్దుటూరు పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల నందు రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు, ఈ సందఠరేగా రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులు జగన్ మాట్లాడుతూ, కడప జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ అనుమతులు లేని ప్రీ స్కూల్స్ నడుపుతున్నారని గత కొన్ని రోజులుగా జిల్లా విద్యాశాఖ అధికారులకు తెలియజేయడం జరిగింది, అయితే సంబంధిత మండల విద్యాశాఖ అధికారులకు జిల్లా విద్యాశాఖ అధికారులు ప్రీ స్కూల్స్ క్లోజ్ చేయాలని ఉత్తర్వుల ద్వారా తెలియపరిచినప్పటికీ ఇంతవరకు ప్రొద్దుటూరు మండల విద్యాశాఖ అధికారి సావిత్రి గారు ప్రీ స్కూల్స్ ను మూసి వేయడానికి చర్యలు తీసుకోకుండా ప్రీ స్కూల్ యాజమాన్యాలను పిలిపించి వన్ టు ఫిఫ్త్ క్లాస్ వరకు పర్మిషన్లు పెట్టుకోవాలని చెప్పడం విద్యాశాఖకు సిగ్గుచేటని వారు విమర్శించారు, ముందు వాటిని రద్దుచేసి తరువాత వారు అన్ని సౌకర్యాలతో బిల్డింగ్ గ్రౌండ్ ఫ్యాకల్టీ ఏర్పాటు చేసుకున్న తర్వాత అనుమతులు ఇవ్వండి అని వారన్నారు, యాజమాన్యాలను ఈ విధంగా ప్రేరేపించడం వలన వారు ఎట్ల పడితే అట్లా అనుమతులు తెచ్చుకుంటారని వారు ఆవేదన వ్యక్తం చేశారు, నర్సరీకి 20 వేల నుండి 25 వేల వరకు వసూలు చేస్తూ అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని వీటన్నింటినీ పరిగణలోకి తీసుకోకుండా ప్రీ స్కూల్స్ ను ప్రోత్సహిస్తుందని వారు విమర్శించారు, ఈ విషయంపై తక్షణమే జిల్లా విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకొని ప్రీ స్కూల్స్ ను ప్రోత్సహిస్తున్న ప్రొద్దుటూరు ఎంఈఓ సావిత్రిని విధుల నుండి తొలగించాలని లేనిపక్షంలో ఉద్యమాలను చేపడతామని హెచ్చరిస్తున్నాం

## నొస్సం వారి పల్లె మరియు నల్లబల్లె గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యకమము.




ముద్దనూరు ఆగస్టు 6 పల్లె వెలుగు ముద్దనూరు మండలంలోని నోస్సం వారి పల్లె గ్రామంలో మరియు నల్లబల్లె గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించినట్లు మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిషా?రెడ్డి తెలిపారు.ఈ సందఠరేగా ఆయన మాట్లాడుతూ రైతులు సాగు చేసిన ప్రతి పంటను తప్పనిసరిగా పంట నమోదు చేసుకోవాలి అన్నారు.ప్రధానమంత్రి పసల్ భీమా యోజన పథకంను సద్వినియోగం చేసుకోవాలి అన్నారు.పొలం పిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొని పథకాల గురించి అవగాహన పొందాలి అన్నారు.కంది, మినుము,జొన్న ,రాగి ,సాగు చేసే రైతులకు మినికిట్స్ క్రింద ఉచితంగా ఒక్కొక్కరికి 4 కిలోల చొప్పున అందచేస్తున్నామని తెలిపారు.ప్రతి రైతు విత్తనాలు తీసుకుని సద్వినియోగం చేసుకోవాలన్నారు.పొలం పిలుస్తోంది కార్యక్రమం లో భాగంగా ప్రతి మంగళవారం ,మరియు బుధవారం ఉదయం ఒక గ్రామం మరియు మధ్యాహ్నం ఒక గ్రామం చొప్పున రైతులతో సమావేశాలు నిర్వహించి పంట పొలాలను పరిశీలించి సలహాలు సూచనలు అందిస్తున్నట్లు తెలిపారు.తదుపరి గ్రామంలో సాగు చేసిన ప్రొద్దుతిరుగుడు పంటను పరిశీలించి రైతులకు తగు సూచనలు సలహాలు అందించినట్లు తెలిపారు.పంట పూత దశలో ఉన్నపుడు బోరాక్స్ పిచికారి చేసుకోవాలి అన్నారు.ఈ కార్యక్రమంలో వి ఏ ఏ జి.నాగమణి,రెడ్డి భాష పక ృతి వ్యవసాయ సిబ్బంది రామ సుధ ఆత్మ ఏటీఎం యస్.తరుణ్ కుమార్ రెడ్డి మరియు గ్రామ రైతులు సుధాకర్ రెడ్డి,వెంకట సుబ్బారెడ్డి,రామ మోహన్ రెడ్డి తదితర రైతులు పాల్గొన్నారు.

# అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ( ఏఐఏ డబ్ల్యూ యు )

### ఏఐఏ డబ్ల్యూ యు జాతీయ సమావేశాలను జయప్రదం చేయండి.
### జిల్లా కార్యదర్శి అన్వేష్ , ప్రొద్దుటూరు మండల నాయకులు గుర్రం డేవిడ్ రాజ్ .



ప్రొద్దుటూరు ఆగస్టు 6 పల్లె వెలుగు అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ సమావేశాలు సెప్టెంబర్ 8,9,10 తేదీ లలోకడప జిల్లాలో పెద్ద ఎత్తున జరుగుతున్నాయి బుధవారం ఉదయం పాత బస్టాండ్ వద్ద సంఘం కార్యాలయం లో కరపత్రాలు విడుదల చేశారు ఈ సందఠరేగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అన్వేష్ , ప్రొద్దుటూరు మండల నాయకులు గుర్రం డేవిడ్ రాజ్ లు మాట్లాడుతూ... దేశవ్యాప్తంగా వ్యవసాయా కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల మీద చర్చించడానికి అన్ని రాష్ట్రాల నుంచి ప్రతినిధులు నాయకులు వస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం 1934లో భారతదేశం కార్మిక సంఘ నాయకునిగా పుచ్చలపల్లి సుందరయ్య గారు నెల్లూరు జిల్లాలో అలాగానిపాడులో సంఘాన్ని ప్రారంభించారు. నాటి నుంచి నేటివరకు 80 లక్షల సభ్యత్వం కలిగిన వ్యవసాయ కార్మిక సంఘం. భూమి లేని నీరుపేదలకు భూమి పంచాలి. గ్రామీణ ఉపాధి హామీ పనులు కల్పించాలి సబ్జెక్టులో నిధులు కేటాయించాలి. ప్రజా పంపిణీ వ్యవస్థను పటిష్టపరచాలి నగదు బదిలీ పథకాన్ని ఉపసంహరించుకోవాలి.

వ్యవసాయ కార్మిక సంఘాల్లో ఉన్నటువంటి పార్లమెంట్ సభ్యులు శాసనసభ్యులు, మాజీ మంత్రులు, ప్రజా ప్రతినిధులు, మేధావులు ,ఆర్థిక విశ్లేషకులు తదితరులు ఈ సమావేశాల్లో పాల్గొంటారు. కడప జిల్లాలో ఉన్న వ్యవసాయ కార్మికులు అంతా జాతీయ వ్యవసాయ కార్మిక సమావేశాలను జయప్రదం చేయాలని కోరారు. ఈ కరపత్రాల విడుదల లో శీను, ఓబయ్య, శివ ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శమైన జీవనమే ఉపాధ్యాయునికి ఆభరణం.





## డిప్యూటీ డిఇఓ.శంకర ప్రసాద్..

**మహానంది, పల్లె వెలుగు** ఆదర్శమైన జీవనమే ఉపాధ్యాయునికి ఆభరణమని నంద్యాల డిప్యూటీ డీఈవో శంకర ప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం మహానందిలోని వివేకానంద గురుకుల ఎయిడెడ్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు రుక్మాంగద రెడ్డి పదవీ విరణ సన్మాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం పదవీ విరమణ రుక్మాంగద రెడ్డి, రామతులశమ్మ దంపతులను ఘనంగా సత్కరించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మహానంది క్షేత్రంలో ప్రభుత్వ బడులు లేని, నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పలు ప్రాంతాలకు చెందిన విద్యార్థుల కోసం తన తండ్రి దివంగత వెంకటరెడ్డి స్థాపించిన వివేకానంద గురుకుల విద్యాలయంలో ఉపాధ్యాయులుగా పనిచేశారని వివరించారు. వేలాది మంది విద్యార్థులకు ఉత్తమ విలువలు, క్రమశిక్షణ, ఆదర్శవంతమైన బోధనా విధానాలను అవలంభించి ప్రజల్లో మంచి కీర్తిని సంపాదించారని అభినందించారు. విద్యార్థులను తమ స్వంత పిల్లలుగా భావించి వేలాది మందికి అతి కేవలం హాస్టల్ ఫీజులతో ఉచిత విద్యాబోధన సాగించిన తీరుపై హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు రామసుబ్బయ్య, విజయకుమార్, ఆదర్శ పాఠశాల మున్సిపల్ లక్ష్మణావు, పీఆర్టీయు జిల్లా అధ్యక్షులు రామపక్కీరరెడ్డి, రామక ృష? విద్యాలయం కరస్పాండెంట్ క ృష?మోహన్,



ప్రధానోపాధ్యాయులు హనుమంతరావు, పాల్గొన్నారు.

# పెయింటర్ యూనియన్ ఐదవ సమావేశం



**ప్రొద్దుటూరు ఆగస్టు 6 పల్లె వెలుగు** ప్రొద్దుటూరు పెయింటర్ యూనియన్ ఐదవ సమావేశం హరి అధ్యక్షతన జరిగినది ఈ సమావేశంలో పాల్గొన్న మేస్త్రీలు అందరూ ప్రెసిడెంట్ గా యు నాగేంద్రను వైస్ ప్రెసిడెంట్ గా వి వెంకటక ృష?ను సెక్రటరీగా పూసల ఏసోబుని.జాయింట్ సెక్రటరీగా జి ఎస్ ఎం భాషను ట్రెజరీగా పి సాంబయ్యను జాయింట్ ట్రెజరర్ గా ఎం. చిన్నా ను అదేవిధంగా సలహాదారులుగా.ఎం మత్తయ్యను వి.ప్రసాద్ రావు.కుండ బాల దాసు. దాసు జి.శివప్రసాద్ రొక్కం సుబ్బరాయుడు పి రవి జె. మదన్ ఎస్ సి రాజుద్దీన్.చంద్ర జి.హరినారాయణ.చంద్రారెడ్డి భాషాలను ఎన్నుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ యు.నాగేంద్ర మాట్లాడుతూ ప్రొద్దుటూరు పెయింటర్స్ యూనియన్ కు నా సాయశక్తిలా క ృషి చేస్తానని తెలిపారు.సెక్రటరీ ఏసోబు మాట్లాడుతూ. ప్రొద్దుటూరు పెయింటర్స్ యూనియన్ మేస్త్రీలు. సీనియర్ మేస్త్రీలు కలిసి నన్ను సెక్రటరీగా ఎన్నుకోవడం జరిగింది అందుకు క ృతజ్ఞతలు ఈ యూనియన్ లోని.పెయింటర్స్ అందరికీ ప్రభుత్వం తరపున ఏమేమి అవకాశాలు ఉన్నాయో ఎలాంటి ఇబ్బందులకైనా ఈ యూనియన్ తరపున నా సాయి శక్తుల క ృషి చేస్తానని ఈ సమావేశంలోని అందరి తరపున నేను హామీ ఇస్తున్నాను అని చెప్పడం జరిగినది

# పంచాయతీ నిధుల దుర్వినియోగం పై విచారణ.



**రుద్రవరం.పల్లె వెలుగు :** రుద్రవరం మేజర్ గ్రామ పంచాయతీలో నిధుల దుర్వినియోగం ఆరోపణల పై ఫిర్యాదులు అందడంతో ఉన్నతాధికారులు ప్రత్యేక కమిటీ నియమించారు. తొలి అడుగుగా పంచాయతీ కార్యదర్శిపై సస్పెన్షన్ వేటు వేశారు. అంతేకాకుండా, సర్పంచ్‌కు షోకాజ్ నోటీసులు జారీ చేసి, ఆమె చెక్ పవర్‌ను రద్దు చేసి ఎంపీడీవో భాగ్యలక్ష్మికి చెక్ పవర్ అప్పగించినట్లు బుధవారం డిపిఓ లలితా భాయ్ తెలిపారు.ఈ అవకతవకలపై పూర్తిస్థాయిలో విచారణ జరిపేందుకు జిల్లా కలెక్టర్ ఒక ప్రత్యేక కమిటీని నియమించారని, నిధుల దుర్వినియోగంపై క్షుణ?ంగా పరిశీలన జరపడమే ఈ కమిటీ ప్రధాన లక్ష్యం అని జిల్లా పంచాయతీ అధికారి (డిపిఓ) లలితా బాయ్ తెలిపారు. ఈ కమిటీ లో డిపిఓ తో పాటు జిల్లా ఆడిట్ ఆఫీసర్, సీనియర్ ఆడిటర్లు కె మహేశ్వరెడ్డి, రాఘవేంద్ర, డిప్యూటీ ఎంపీడీవో బాలాంజనేయులు, పంచాయతీ కార్యదర్శి అశ్విన్ కుమార్, అలాగే డిపిఓ కార్యాలయం నుండి ఇతర సిబ్బంది ఈ కమిటీలో సభ్యులుగా ఉంటారని తెలిపారు. అలాగే 10 పనిదినాల గడువులో గత నాలుగు సంవత్సరాలకు సంబంధించిన రికార్డులన్నింటినీ పరిశీలించనున్నామని, ముఖ్యంగా క్యాష్ బుక్‌లు, బిల్లులు, వోచర్లు, పారిశుద్ధ్య కార్మికుల వేతనాలు, 15వ ఆర్థిక సంఘం మరియు ఇతర నిధుల ఖర్చు వివరాలను క్షుణ?ంగా పరిశీలిస్తామని, ఫిర్యాదులో పేర్కొన్న అంశాలతో పాటు రికార్డుల్లో కనిపించే ఇతర అనుమానాస్పద లావాదేవీలపైనా ద ృష్టి పెడతామని, ప్రస్తుతం రికార్డుల పరిశీలన ప్రారంభమైందని, విచారణ పూర్తయ్యాక, కమిటీ తమ నివేదికను కలెక్టర్‌కు సమర్పిస్తుందని, కలెక్టర్ ద్వారా ఈ నివేదికను పంచాయతీరాజ్ కమిషనర్‌కు అందుతుందని ఆమె తెలిపారు. నిధుల దుర్వినియోగం నిజమని తేలితే, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవడానికి అధికారులు సిద్ధంగా ఉన్నారని ఆమె స్పష్టం చేశారు.

# ఈవ్ టీజింగ్ కు పాల్పడితే సమాచారం అందించండి.





**శక్తి యాప్ ఉపయోగించే విధానం,ప్రయోజనాలపై అవగాహన.**

**నంద్యాల పట్టణ కేంద్రంలోని గవర్నమెంట్ బాలికల కళాశాలలో ప్రస్తుత చట్టాలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు.**

**మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ జయరాం .**

**పల్లె వెలుగు నంద్యాల.** నంద్యాల ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్ ఆదేశాలమేరకు మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ జయరాం నంద్యాల పట్టణ కేంద్రంలోని గవర్నమెంట్ బాలికల కళాశాల నందు ప్రస్తుత చట్టాలపై, శక్తి యాప్, ఈవ్ టీజింగ్ మొదలగు వాటిపై అవగాహన అల్పించడం జరిగింది.ఈ సంధర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత చట్టలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగిఉండాలని ఎలాంటి క్లిష' సంధారాలే వచ్చిన ఎదుర్కొనేల సిద్ధం కావాలని మహిళలకు ఉపయోగపడే చట్టలగురించి వాటి ప్రాముఖ్యత గురించి వివరించారు. శక్తి యాప్ వాటి ప్రయోజనాలు ,శక్తి టీమ్ జిల్లాలో ఏ విధంగా పనిచేసేవిధానం గురించి వివరించారు.

ఏదైనా కొత్త ప్రదేశం వెళ్లినప్పుడు అక్కడ వన్ స్టాప్ వాట్సప్ సాయం కోరే శక్తి యాప్ లోని ఫీచర్స్ వివరించారు. ఏదైనా అపాయం వచ్చినప్పుడు మహిళలు తమను తాము రక్షించుకునేదుకు సెల్ాఫ్ డిఫెన్స్ పై కూడా జిల్లా శక్తి టీం బుందాలు అవగాహన కల్పించడం జరుతుందన్నారు.ఎవరైనా ఈవ్ టీజింగ్ కు గురైతే పోలీసులకు సమాచారం అందించాలని అత్యవసర సమయంలో ఉపయోగించవలసిన నంబర్ల వివరాలు తెలియజేశారు.ఏ ఆపదలోనైనా 112 కాల్ చేయాలని తెలిపారు. ఏదైనా సైబర్ నేరాలు జరిగినప్పుడు 1930,ఉమెన్ హెల్ప్ లైన్ మరియు చైల్డ్ మ్యారేజెస్ మొదలగు వాటికి 181 డయల్ చేయాలని కోరారు.చిన్నపిల్లల రక్షణ మరియు భద్రత కొరకు 1098, డ్రగ్స్ టోల్ ఫ్రీ నంబర్ 1972 మొదలగు వాటిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమనకు మహిళా కాలేజీ ప్రిన్సిపాల్ మరియు డిస్టిక్ హెడ్ క్వార్టర్ మరియు సబ్ డివిజనల్ శక్తి టీమ్ మెంబర్స్ పాల్గొన్నారు.

# వైసీపీ ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ పై దాడి అమానుషం..

## రాష్ట్ర బీసీ సెల్ జాయింట్ సెక్రెటరీ పుల్లయ్య యాదవ్..



**మహానంది, పల్లె వెలుగు** పులివెందుల జెడ్పీటీసీ ఉప ఎన్నికల్లో వైసీపీ ఎమ్మెల్సీ,బీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు రమేష్ యాదవ్, వేముల రాముపై టీడీపీ కార్యకర్తలు దాడి చేయడం అమానుషం అని వైయస్సార్సీపి రాష్ట్ర బీసీ సెల్ జాయింట్ సెక్రెటరీ పుల్లయ్య యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు.బుధవారం ఆయన మాట్లాడుతూ ...ఎమ్మెల్సీ రమేష్, వేముల రాము వాహనాన్ని కారుతో ఢీకొట్టి, రాళ్లతో కారు అద్దాలను ధ్వంసం చేశారన్నారు.ఈ దాడిలో పలువురికి తీవ్ర గాయాలు కావడంతో ఆసుపత్రికి తరలించారన్నారు. ఇది కేవలం వ్యక్తిపై చేసిన దాడి కాదని, బీసీల స్వాభిమానాన్ని, నాయకత్వాన్ని, ప్రజాస్వామ్య విలువలను కించపరిచే విధంగా ఉన్నాయన్నారు. ప్రజాస్వామ్యంలో తుపాకులు, దాడులు కాదని, భావాలు, మాటలు, చేసిన సేవలే గెలుసా ్తయన్నారు.ఇలాంటి దాడులు భవిష్యత్తులో పునరావ ృతం కాకుండా, నిందితులను వెంటనే అరెస్టు కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆయన త్వరగా కోలుకోవాలని కోరుకున్నట్లు చెప్పారు.

# ప్రతి ఒక్కరూ హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి:

## ట్రాఫిక్ సీఐ మన్సురుద్దీన్.

## హెల్మెట్ ధరించకపోతే జరిమానా తప్పదు.



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు కర్నూలు డిఎస్పీ బాబు ప్రసాద్ సూచనల మేరకు కర్నూలు పట్టణంలో ద్విచక్ర వాహనదారులు ప్రతి ఒక్కరూ హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని కర్నూలు ట్రాఫిక్ సిఐ మన్సురుద్దీన్ తెలిపారు.

బుధవారం సాయంత్రం కిడ్స్ వరల్డ్ , రాజ్ విహార్ పలు చోట్ల వాహనాల తనిఖీలు నిర్వహించారు. రికార్డులు లేని వాటికి జరిమానాలు విధించారు. ద్విచక్ర వాహనదారులు ప్రతి ఒక్కరూ హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని సీఐ సూచించారు. హెల్మెట్ ధరించని వారిపై జరిమానాలు విధించబడుతాయని , అతి వేగం వల్ల హెల్మెట్ ధరించకపోవడం వలననే రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతాయన్నారు.



# టీడీపీ గూటిని వీడి వైసీపీ గూటికి చేరిన తెలుగు తమ్ముళ్లు...

- పెద్దకడుబూరు మండలంలో అధికార పార్టీకి షాక్
- నమ్మించి మోసం చేసిన అధికార కూటమి ప్రభుత్వాన్ని వీడి వైసిపి తీర్థం పుచ్చుకున్న తెలుగు తమ్ముళ్లు.
- జిల్లా ఉపాధ్యక్షులు వై. ప్రదీప్ రెడ్డి సమక్షంలో వైసీపీ పార్టీలో చేరిక
- పెద్దకడబూరు మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ముచ్చిగిరి గ్రామం నుండి 20కుటుంబాలు వైసీపీలో చేరిక...



**పల్లె వెలుగు ప్రతినిధి షబ్బీర్ షా / పెద్దకడుబూరు మండలం ఆగస్టు 06 :-** పెద్దకడుబూరు మండలంలో అధికార టీడీపీ పార్టీకి షాక్ ఇచ్చిన తెలుగు తమ్ముళ్లు. టీడీపీ గూటిని వీడి వైసీపీ గూటికి చేరిన తెలుగు తమ్ముళ్లు. వైసీపీ మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో, వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు ప్రదీప్ రెడ్డి సమక్షంలో ముచ్చిగిరి గ్రామం నుండి 20కుటుంబాలు వైసీపీలో చేరిక. నాయకులు సర్పంచ్ హనుమంతు, సురేష్ గౌడ్, మాజీ డీలర్ నాగప్ప గారి, ఆధ్వర్యంలో మంత్రాలయం నియోజకవర్గంలోని పెద్దకడబూరు మండల పరిధిలోగల ముచ్చిగిరి గ్రామం నుండి బోయ తాయప్ప , బోయ శివారెడ్డి, బోయ గోవిందు , రంగస్వామి, నాగరాజు, రామాంజి, గురూరాజు, రంగస్వామి వీరితో పాటు 20 కుటుంబాలను ఎమ్మిగనూరులో ఉన్నటువంటి శాసనసభ సభ్యులు బాలనాగిరెడ్డి నివాసంలో వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు వై ప్రదీప్ రెడ్డి వైసిపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు...పార్టీలోకి చేరిన అనంతరం బోయ తాయప్ప, బోయ శివారెడ్డి బోయ గోవిందు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 14నెలలు కావస్తున్న ఇటువంటి పథకాలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారంలోకి రావడానికి ఏదైనా చేయడానికి సిద్ధమైనటువంటి నారావారి పాలన మాకు నచ్చలేదని అందుకనే కూటమి పార్టీని వీడి , ఏదైనా మాట ఇస్తే ఆ మాట తప్పని నాయకుడు మాజి ముఖ్యమంత్రి జగన్ మోహన్మోహన్ వెంట నడవడానికి సిద్ధపడి ఈరోజు జిల్లా ఉపాధ్యక్షులు వై ప్రదీప్ రెడ్డి సమక్షంలో పార్టీలోకి చేరడం సంతోషంగా ఉందని అన్నారు. వైఎస్ఆర్సిపి పార్టీ బలోపేతానికి తమ వంతు క ృషి చేస్తామని పార్టీ యొక్క సిద్ధాంతాలకు కట్టుబడి ఉంటామని మీడియా ప్రకటనలో తెలియజేశారు...



# నులిపురుగుల నివారణ పై అవగాహన.



**రుద్రవరం. పల్లె వెలుగు :** చిన్నారులలో మరియు యుక్త వయసు బాలబాలికలలో రక్తహీనత నిస్సత్తువ తీవ్ర పోషకాహార లోపాన్ని కలిగించే నులిపురుగుల నివారణ కోసం ఆగస్టు నెల 12వ తారీకున అన్ని అంగన్వాడి సెంటర్లు మరియు ప్రాథమిక ఉన్నత పాఠశాలలో మరియు కళాశాలలో చదువుకుంటున్న బాలబాలికలకు ఆల్బెండజోల్ మాత్రలు మింగించడం జరుగుతుందని ఆలమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ అమర్నాథ్ రెడ్డి డాక్టర్ నాగశ్రీజా రెడ్డి తెలిపారు బుధవారం ఆలమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రాంగణంలో నిర్వహించిన ఆశాడే కార్యక్రమంలో డాక్టర్స్ మాట్లాడుతూ 1 నుంచి 2 సంవత్సరాలు మరియు5 నుంచి 19 సంవత్సరాల పిల్లలందరూ ఆల్బెండజోల్ మాత్రలు తప్పక తీసుకునేలా చూడాలని ఆశ కార్యకర్తలకు మరియు వైద్య సిబ్బందికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ రత్నాలు మరియు హెల్త్ సూపర్వైజర్స్ రసూల్ మల్లీశ్వరి లు పాల్గొన్నారు.

# శివాలయం ఆధునికీకరణ పనులకు అంచనాలు



**మహానంది, పల్లె వెలుగు** మహానంది దేవస్థానం సంబంధించిన భూములలో మరుగున పడ్డ శివాలయం ఆధునికీకరణ పనులకు అంచనాలను తయారు చేస్తున్నట్లు మహానంది దేవస్థానం ఏఈ శ్రీనివాసులు తెలిపారు. బుధవారం మండలంలోని అల్లీనగరం పొలం వద్ద అసిస్టెంట్ స్థపతి సుబ్రహ్మణ్యంతో కలిసి గుడి ఆవరణం, గుడి కొలతలు వేశారు. ఆయన మాట్లాడుతూ.. దేవదాయ శాఖ కమిషనర్ ఉత్తర్వుల మేరకు అంచనాలను తయారు చేస్తున్నామని తెలిపారు. త్వరలో ఆధునికీకరణ పనులకు శ్రీకారం చేపడుతున్నామన్నారు.క్షేత్ర పరిధిలో నిశ్చితార్థ మండప నిర్మాణానికి కూడా అంచనాలు వేశామన్నారు.ఈ నివేదికలను ఈవో ఎన్. శ్రీనివాస రెడ్డి ద్వారా పంపుతామన్నారు.

# కమిషనర్ ని కలిసిన ప్రొద్దుటూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఇర్ఫాన్ బాషా



**ప్రొద్దుటూరు ఆగస్టు 6 పల్లె వెలుగు** ప్రొద్దుటూరు శివాలయం సెంటర్ నుండి కాసెట్టి స్కూల్ వరకు ఉన్న ప్లాట్ ఫార్మ్ పై మ్యాన్ హోల్స్ ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు పూడికలు తీయించాలని, వర్షపునీరు రోడ్లపై నిలవకుండా చేయాలని అందుకు తగిన ప్రణాళిక రచించి ప్రజలకు అసౌకర్యం కలగకుండా చూడాలని కోరారు. 13వ వార్డులోని పలు అభివ ృద్ధి పనులు చేపట్టాలని కమిషనర్ గారికి వినతి పత్రాలు ఇచ్చారు.


# నంద్యాల పట్టణంలో నెరవాటి పాలి క్లినిక్ ప్రారంభం






నంద్యాల ప్రతినిధి. ఆగస్ట్ 07 .పల్లె వెలుగు ):నంద్యాల పట్టణంలోని గాంధీ చౌక్ వద్ద ఉన్న హెడ్ పోస్ట్ ఆఫీస్ ఎదురుగా నెరవాటి పాళీ క్లినిక్ నెరవాటి సత్యనారాయణ, డాక్టర్ నెరవాటి వినోద్ కుమార్, డాక్టర్ అరుణకుమారి, డాక్టర్ సుమంత్ కుమార్ , డాక్టర్ నటరాజ్,డాక్టర్ దివ్య తేజ, డాక్టర్ పద్మ ప్రియాంక తదితరులు ప్రారంభించారు. ఈ సందరరేగా డాక్టర్ నెరవాటి వినోద్ కుమార్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా నెరవాటి హాస్పిటల్ నందు ప్రజలకు సేవలు అందిస్తున్నారన్నారు. బుధవారం నెరవాటి పాలి క్లినిక్ ను ప్రారంభించామన్నారు . ఈ హాస్పిటల్ ను ప్రజల సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అడ్డగాల్ల రమేష్ బాబు, హరినాథ్ బాబు, శ్రీరామ డిజిటల్ మోహన్, డాక్టర్ అల్లి భాష, ఇంజనీర్ కిరణ్, సుదర్శన్ రెడ్డి, ప్రతాపరెడ్డి, పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# రామప్ప దేవాదుల నీటిని గణప సముద్రానికి తరలించాలి




## ఆయకట్టు రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలి

## మాజీ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

## గణప సముద్రం సరస్సు నీటిమట్టాన్ని పరిశీలించిన బిఆర్ఎస్ నాయకులు

భూపాలపల్లి ఆగస్టు 06 పల్లె వెలుగు ప్రతినిధి: రామప్ప నుండి దేవాదుల నీటిని గణప సముద్రం సరస్సుకు తరలించాలని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఆయన కాకతీయులు నిర్మించిన గణప సముద్రం సరస్సు నీటి మట్టాన్ని బి ఆర్ఎస్ నాయకులతో కలిసి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ వ్యవసాయ సీజన్ లో సరైన వర్షాలు పడకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఏర్పడిందని ప్రస్తుతం సరస్సులో కేవలం 15 అడుగుల నీరు మాత్రమే నిల్వ ఉందని ప్రతిరోజు మిషన్ భగీరథ పథకం ద్వారా నాలుగు మండలాలకు నీటిని తరలిస్తుండడంతో ఆయకట్టు రైతులు ఆందోళనలో ఉన్నారన్నారు. ఈ వర్షాకాలం సీజన్ లో ఇప్పటివరకు భారీ వర్షాలు పడకపోవడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని అడపాదడప పడ్డ వర్షాలకు రైతులు నాట్లు వేసుకొని సాగునీటి కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రస్తుతం ఉన్న నీటిమట్టం కనీసం 15 రోజులకు కూడా సరిపోయే పరిస్థితి లేదని ఇప్పటికే రైతాంగం వేలాది రూపాయల పెట్టుబడి పెట్టి మరి నాట్లు వేసి నష్టపోయే పరిస్థితి కనిపిస్తుందన్నారు. రైతుల కష్టాన్ని ద ృష్టిలో ఉంచుకొని స్థానిక ఎమ్మెల్యే ఇరిగేషన్ శాఖ అధికారులు వెంటనే స్పందించి దేవాదుల నీటిని రామప్ప సరస్సు నుండి గ్రావిటీ కెనాల్ ద్వారా గణప సముద్రం సరస్సుకు తరలించాలని మాజీ ఎమ్మెల్యే గండ్ర డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట భూపాలపల్లి మాజీ కౌన్సిలర్ గండ్ర హరీష్ రెడ్డి, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పోలుసాని లక్ష్మీనరసింహారావు, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మోతే కరుణాకర్ రెడ్డి, కొండాపూర్ మాజీ ఎంపీటీసీ మండల అశోక్ రెడ్డి, బి ఆర్ఎస్ సీనియర్ నాయకులు కసిరెడ్డి వెంకటరమణారెడ్డి, బైరగాని కుమార్ స్వామి,కట్ల శంకరయ్య, గాజర్ల చింటూ గౌడ్, మంగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహనీయుడు ఆచార్య జయశంకర్ : జిల్లా కలెక్టర్




భూపాలపల్లి ఆగస్టు 06 పల్లె వెలుగు ప్రతినిధి: స్వరాష్ట్ర సాధనలో జీవితాన్ని త్యాగం చేసిన ఆచార్య జయశంకర్ తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహనీయుడని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు.బుధవారం ఆచార్య జయశంకర్ జయంతిని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని ఆయన విగ్రహానికి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పూలమాలలు వేసి నివాళు లర్పించారు.అనంతరం ఐడిఓసి కార్యాలయంలో జరిగిన జయంతి వేడుకల్లో ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళు లు అర్పించారు.ఈ సందరరేగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలు, ఆలోచనలు నేటి తరం స్పూర్తిగా తీసుకోవాలని పేర్కొన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం అహర్నిశలు క ృషి చేశారని ఆయన త్యాగనిరతిని కొనియాడారు.ఆచార్య జయశంకర్ సేవలు నేటి తరానికి తెలియాలని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జయంతి నిర్వహిస్తున్నట్లు స్పష్టం చేశారు.1969 తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారని,తెలంగాణ ఉద్యమానికి వెన్నెముకగా నిలిచారని పేర్కొన్నారు. స్వరాష్ట్ర సాధనకు తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుని ఆశయాలు సాధనకు మనమంతా క ృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కలెక్టరేట్ ఏఓ మురళీధర్, అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మారుమూల అటవీ ప్రాంతంలో విస్తృతంగా పర్యటించిన :జిల్లా కలెక్టర్





## విద్యార్థులతో కలిసి భోజనం

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,సమీకృత కార్యాలయాల భవన నిర్మాణ పనుల,ఏంఆర్ సి భవనాలు పరిశీలన

## అటవీ శాఖ వాచ్ టవర్ ప్రాంతంలో మొక్కలు నాటిన కలెక్టర్

భూపాలపల్లి ఆగస్టు 06 పల్లె వెలుగు ప్రతినిధి: మారుమూల అటవీ ప్రాంతమైన పలిమల మండలంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ బుధవారం విస్తృతంగా పర్యటించారు.ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మొదటగా పంకెన గ్రామంలోని కెజిబివి పాఠశాలను సందర్శించి 6వ తరగతి విద్యార్థులతో పాఠాలు చదివించి సంత ృప్తి వ్యక్తం చేశారు.అనంతరం పాఠశాలలోని స్టోర్ రూమ్, వంట గది, సైన్స్ ల్యాబ్ ను పరిశీలించారు.విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి,భోజనంలో నాణ్యత తప్పనిసరిగా పాటించాలని సూచించారు.నాణ్యత లోపించకుండా చూసుకోవాలని, ఏవైనా జాప్యం లేదా నిర్లక్ష్యమైతే కఠిన చర్యలతో పాటు అవసరమైతే సస్పెన్షన్ చేసేందుకు కూడా వెనుకాడబోమని స్పష్టం చేశారు. విద్యార్థుల్లో ఆత్మ స్థైర్యాన్ని నింపాలని వారిలో ఉన్న ఆసక్తిని గమనించి ప్రోత్సహిస్తే అదుతేమైన ఫలితాలు రాబొట్టొచ్చని సూచించారు.అనంతరం పలిమల మండలం కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, సమీక ృత కార్యాలయాల భవన నిర్మాణ పనులు,ఏంఆర్ సి భవనాలను పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రోడ్డు, ప్రహరీ గోడ నిర్మాణానికి నిధులు విడుదల చేస్తామని తెలిపారు. ఇంటిగ్రేటెడ్ ఆఫీస్ క్యాంప్లెక్స్ నిర్మాణాన్ని వేగవంతం చేయాలని ఆదేశించారు.అనంతరం నర్సరీని పరిశీలించిన కలెక్టర్, నర్సరీలో వెదురు మొక్కల పెంపకం తీరును పరిశీలించారు.ఈ ప్రాంతం వెదురు మొక్కల పెంపకానికి అనుకూలం కావడంతో వెదురు మొక్కలు పెంపకానికి చర్యలు తీసుకోవాలని అటవీశాఖ అధికారులకు సూచించారు.అక్కడి నుంచి మొదెదు రేంజ్ పరిధిలోని దట్టమైన అడవిలో పర్యటించి అటవీ శాఖ వాచ్టవర్, అడవుల సంరక్షణ, పెంపకానికి తీసుకుంటున్న చర్యలను పరిశీలించారు.అటవీ శాఖ వాచ్ టవర్ ప్రాంతంలో మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణకు ఖాళీగా ఉన్న అటవీ భూముల్లో పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి నవీన్ రెడ్డి, తహసీల్దార్ అనిల్, ఎంపిడిఓ ప్రకాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# వినూత్న అగ్రిటెక్ వారి జీవన్ గోల్డ్, సి గోల్డ్, న్యూట్రన్స్ వాడండి

## అధిక లాభలు సాధించండి

## జిల్లా ఫీల్డ్ ఆఫీసర్ కే. కిరణ్ కుమార్



ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఆగస్టు 6 పంట సాగులో రసాయనిక ఎరువులు ఆధికంగా వాడడం వల్ల ఆహార ఉత్పత్తులు విషతుల్యం ఆవుతున్నాయి. రసాయన ఎరువులు వాడకం వల్ల క్రమక్రమంగా భూమిలో భూసారం తగ్గిపోయి, పంట దిగుబడులు తగ్గిపోతాయి. మానవ జంతువాళికి ముప్పును కల్పిస్తాయి. పర్యావరణ కలుష్యాన్ని పెంచుతాయనీ "వినూత్న ఆగ్రో టెక్ ఎల్.ఎల్.పి" మార్కెట్ డెవలప్ మెంట్ ఆఫీసర్ కె.కిరణ్ కుమార్ పెర్కొన్నాడు. కర్నూల్ జిల్లా, యెమ్మిగనూరు మండలంలోని కడివిల్లా, కందనతి గ్రామాలలో ఆయన " రైతు అవగాహన సదస్సు" ఏర్పాటు చేసి రైతులకు సేంద్రీయ ఎరువులు, జీవన ఎరువులు గురించి వివరించారు. సేంద్రీయ ఎరువులు, జీవన ఎరువులు వాడడం వల్ల పెట్టుబడులను తగ్గించుకోవచ్చు అన్నారు. అలాగే అధిక దిగుబడులను సాధించ వచ్చు అన్నారు . "వినూత్న ఆగ్రో టెక్ ఎల్.ఎల్.పి" వారు రైతులకు అందించే సేంద్రీయ జీవన ఎరువులైనా "యోధ సేంద్రియ ఎరువులు, యోధ %జమీా%, జీవన్ గోల్డ్, రైతుమిత్ర, ప్రణయ్, గ్రో హై గ్రాన్యూల్స్, గ్రో హై లిక్విడ్, డెల్టా ప్రో, తులిప్, యువరాజ్, డైనమైట్, జనని, ట్రిగర్ %××%, టర్బో %××, ఖ+ఖీ%6, రోషిని, ఉజ్వల్ %××%, త్రిసూల్, ధర్మవీర్ , రత్నా, ప ృధ్వీరాజ్, తిరంగా, నైట్స్, త్రిలోక్, ఇగ్నిస్ 5 అవనీ న్యూట్రిన్, అవనీ గోల్డ్, అవనీ జింక్ ప్లస్ (%g33%యా%15%), అవనీ న్యూట్రిసోల్ (%ఖమీా%-22.18.20), అవనీ కాబన్, అవనీ సీ గోల్డ్ (పౌడర్/గ్రానువాల్స్) , అవనీ సీ గోల్డ్ (లిక్విడ్), అగ్ని, విభా ప్లస్, వాల్ట్, ధన్వి , వాల్ యు ప్యాక్, టిల్లరింగ్ బోస్టర్, సాయిల్ రిసువేటర్, లను పంటకు వాడి భూమిలోని మిత్ర పురుగులు అయినటువంటి సూక్ష్మజీవులను అభివ ృద్ధి చేసి మొక్కలకు కావాలసిన పోషకాలను అందించి మొక్కలలో వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయని రైతులకు తెలిపారు. "వినూత్న ఆగ్రో టెక్ఎల్.ఎల్.పి." సంస్థ గత 2 సం?రాలుగా సేంద్రీయ, జీవన ఎరువులను అందిస్తూన్నారు. పలు గ్రామాల్లో సేంద్రీయ జీవన ఎరువులపై "రైతు అవగాహన సదస్సు " కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు అయిన జిఎం శశిధర్ జిఎం శ్రీనివాస రెడ్డి,మరియు %ూావీ% లింగన్న, %ూా% సోమన్న, %ఖీూ% శేఖర్ %ఖ% కిరణ్ కుమార్ మరియు గ్రామ పెద్దలు మరియు రైతులు పాల్గొన్నారు.

# పుట్టిన బిడ్డకు ముర్రు పాలు తాగించాలి

## ఐసిడిఎస్ సూపర్వైజర్ కవిత.



మహానంది, పల్లె వెలుగు పుట్టిన బిడ్డకు వెంటనే ముర్రు పాలు తాగించాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ తోట కవితా పేర్కొన్నారు. బుధవారం మహానంది మండలం అబ్బీపురం గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ..ముర్రు పాలలో వ్యాధి నిరోధక శక్తి మెండుగా ఉంటుందని తెలిపారు. తల్లికి, బిడ్డకి మధ్య చక్కటి అనుబంధం కూడా పెరుగుతుందన్నారు. తల్లి, బిడ్డకు పాలివ్వడం వల్ల నార్మల్ స్టైల్ శక్తి వస్తుందన్నారు. ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే తాగించాలన్నారు.ఏడు నెలల నుంచి అనుబంధ ఆహారం పెంచుతూ రెండేళ్ల వరకు కూడా తల్లిపాలు కొనసాగించాలన్నారు. తల్లి పాలలో అన్ని రకాల కొవ్వు మాంస క ృత్తులు, పోషకాలు అధికంగా ఉంటాయని, దాంతో రోగ నిరోధక శక్తి కూడా పెరుగుతుందని తెలిపారు. తల్లిపాలు సులువుగా జీర?ం అవుతాయని అన్నారు.

# కోనేరును కలిసిన బిజెపి నేత.. గురు రాజారావు దేశాయ్..



ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఆగస్టు 6 ఎమ్మిగనూరు నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వచ్చే విధంగా ఈ నాలుగు సంవత్సరాలు ప్రజలకు సేవ చేయాలని ఈ రోజు బిజెపి నేత , దేశాయి నెట్వర్క్ అధినేత దేశాయి గురు రాజారావు టిడిపి మాజీ కౌన్సిలర్ కోనేరు నాగేంద్ర ప్రసాద్ ని ఆయన కార్యాలయంలో కలవడం జరిగింది. గతంలో కారణాలు ఏవైనా చేసుకున్న విమర్శలు వంటివి మనసులో ఉంచుకోకుండా ప్రజాసేవలో అందరం పనిచేయాలని చర్చించుకున్నారు. నియోజకవర్గంలో వివిధ సమస్యలపై ప్రజలకి అవగాహన చేస్తూ ప్రభుత్వం తరఫున ప్రజలకు న్యాయం అందేలాగున కూటమి ప్రభుత్వంలో కలిసి పనిచేయాలని వారు తెలిపారు కార్యక్రమంలో నందవరం మాజీ సర్పంచ్ రామన్న గౌడ్, వాల్మీకి నాయకుడు తోట పాండు, డానియేల, అబ్దుల్లా, అనుమన్నా, శివ తదితరులు ఉన్నారు.

# కోటగుళ్ళు భవాని మాతకు రూ.5 వేలతో గాజుల వితరణ



భూపాలపల్లి ఆగస్టు 06 పల్లె వెలుగు ప్రతినిధి: కాకతీయుల కళా క్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లు భవాని మాతకు గణపురం మండల కేంద్రానికి చెందిన హరిప్రియ కంగన్ హల్ నిర్వాహకులు సంగెపు మానస సతీష్ దంపతులు రూ.5 వేలతో గాజులను అందజేశారు. శ్రావణమాసం సందరరేగా నూతన గ ృహప్రవేశాన్ని పురస్కరించుకొని సతీష్, మానస దంపతులు స్వామి వారికి పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు జూలపల్లి నాగరాజు వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు. భవాని మాతకు గాజులను అందజేసిన సతీష్ మానస దంపతులకు కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ప్రత్యేక క ృతజ్ఞతలు తెలిపింది.

# ఈనెల 30 చలో కొండారెడ్డి పల్లి విజయవంతం చేయాలి... ఆచారీ






## ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని తహాశీల్దార్ ఇబ్రాహీంకు బిజెపి పార్టీ తరపున వినతి

**కల్వకుర్తి ఆగస్టు06 పల్లె వెలుగు దినపత్రిక** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను 6 గ్యారంటీ లను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తహశీల్దార్ ఇబ్రాహీం బుధవారం బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు తల్లోజు ఆచారి స్థానిక నాయకులతో కలిసి వినతి పత్రం అందజేశారు. ముందుగా బిజెపి పట్టణ అధ్యక్షులు గన్నోజు బాబీదేవ్ ఆధ్వర్యంలో స్థానిక పాలమూరు చౌరస్తా నుంచి పెద్ద ఎత్తున బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలతో ర్యాలీ గా రఘుపతి పేట చౌరస్తా శివాజీ చౌక్ లో ఏర్పాటు చేసిన సభలో బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు తల్లోజు ఆచారి మాట్లాడుతూ అబద్ధపు హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసి గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని అదికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్నా ఇచ్చిన హామీలు రైతులకు రైతు బంధు 15 వేలు, వ ృద్దులకు 4 వేల పెన్షన్, వికలాంగుల కు 6 పెన్షన్, యువతకు నిరుద్యోగ భ ృతి, ఆడబిడ్డ వివాహానికి తులం బంగారం ఇలా చెప్పుకుంటూ పోతే చాలా ఉన్నాయి మాట తప్పిన కాంగ్రెస్ పార్టీ కి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్థానిక ఎన్నికల్లో తగిన విధంగా బుద్ది చెప్పాలని, ఈనెల 15 తేదీ లోపు ఇచ్చిన హామీలను అమలు చెయ్యాక పోతే ఈనెల 30 చలో కొండారెడ్డి పల్లకి వ ృద్దులు, వికలాంగులు, వితంతువులతో నియోజకవర్గం ముఖ ద్వారం కడ్తల్ నుంచి ముఖ్య మంత్రి సోంత ఊరు కొండారెడ్డి పల్లకి ర్యాలీ నిర్వహిస్తామని చెప్పారు.ఆనతరం ర్యాలీ గా తరలి వెళ్ళి తహశీల్దార్ ఇబ్రాహీం డిమాండ్ లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బండేలా రామచంద్రారెడ్డి, కండె హరిప్రసాద్,రాంభూపాల్ రెడ్డి,దుర్గాప్రసాద్, రాఘవేందర్ గౌడ్,శేఖర్ రెడ్డి,బోడ నరసింహ, శ్యామ్ ,గుండోజు గంగాధర్,వివేకానంద, నరేష్ గౌడ్ , సురేందర్ గౌడ్, పట్టణ,మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన వ ృద్ధులు, వితంతువులు, వికలాంగులు, బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు, అర్హత ఉన్న పథకాలు అందని ప్రజలు పాల్గొన్నారు.

# ఢిల్లీలో జయశంకర్ జయంతి, గద్దర్ వర్ధంతి వేడుకలు..

### ఘన నివాళులు అర్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. కార్యక్రమంలో పాల్గొన్న నీలం మధు ముదిరాజ్....



**హైదరాబాద్ ఆగస్టు 06 పల్లె వెలుగు ప్రతినిధి:** బీసీ రిజర్వేషన్ల అమలు కోసం తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద తలపెట్టిన ధర్నా కార్యక్రమానికి వచ్చిన సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ మహనీయులు ప్రొఫెసర్ జయశంకర్, ప్రజా యుద్ధ నౌక గద్దర్ కు ఘన నివాళులు అర్పించారు.బుధవారం ప్రొఫెసర్ జయశంకర్ జయంతి, గద్దర్ వర్ధంతిని పురస్కరించుకొని ఢిల్లీ తుగ్లక్ రోడ్ లోని సీఎం అధికారిక నివాసంలో ఆ మహనీయుల చిత్ర పటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందరరేగా ఆ మహనీయులు స్వరాష్ట్ర సాధన కోసం చేసిన పోరాటంతో పాటు తెలంగాణ సమాజానికి వారు అందించిన సేవలను గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, ఎమ్మెల్యేలు జయవీర్ రెడ్డి, మనోహర్ రెడ్డి,రాజేష్ రెడ్డి, మల్ రెడ్డి రంగారెడ్డి, ఎంఎల్సీ మహేందర్ రెడ్డి, ఖైరతాబాద్ డిసిసి అధ్యక్షులు రోహిన్ రెడ్డి, ముఖ్యనేతలతో కలసి నీలం మధు ముదిరాజ్ పాల్గొన్నారు, ఆ మహనీయులను స్మరించుకుంటూ నివాళులు అర్పించారు.

## ఆలయాల పునరుద్ధరణకు బజరంగ్‌దళ్ కృషి



**మలుగు జిల్లా ప్రతినిధి ఆగస్టు 6 (పల్లె వెలుగు న్యూస్)** వెంకటాపూర్ ఆగస్ట్ 6 : మండలంలోని లక్ష్మీదేవిపేట గ్రామం పూస వేర్లపల్లె శివారులో చారిత్రక ప్రాధాన్యత కలిగిన శివాలయాన్ని పునరుద్ధరించాలని భజరంగ్‌దళ్ నిర?యించింది. కాకతీయుల కాలం నాటిగా భావిస్తున్న ఈ ఆలయాన్ని మంగళవారం బజరంగ్‌దళ్ వెంకటాపూర్ శాఖ సభ్యులు పరిశీలించారు. ఆలయ పరిసరాలను శుభ్రం చేసి, ఆలయాన్ని సంరక్షించుకోవాల్సిన ఆవశ్యకతపై స్థానికులకు వివరించారు. ఈ సందరరేగా పిడిసిల్ల శివకుమార్ ఆచార్యులు మాట్లాడుతూ, మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. చారిత్రక ఆలయాల పునరుద్ధరణకు అందరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా, మండలంలో అక్రమంగా గోవులను తరలిస్తున్నవారిని అడ్డుకుంటామని, గోవుల రక్షణకు కట్టుబడి ఉంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గోస్కుల రాజు, గోస్కుల అఖిల్, చేను శ్యామ్, గ్రామ పంచాయతీ సిబ్బంది బీరెల్లి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపేట గ్రామం పూస వేర్లపల్లె శివారులో చారిత్రక ప్రాధాన్యత కలిగిన శివాలయాన్ని పునరుద్ధరించాలని భజరంగ్‌దళ్ నిర?యించింది. కాకతీయుల కాలం నాటిగా భావిస్తున్న ఈ ఆలయాన్ని మంగళవారం బజరంగ్‌దళ్ వెంకటాపూర్ శాఖ సభ్యులు పరిశీలించారు. ఆలయ పరిసరాలను శుభ్రం చేసి, ఆలయాన్ని సంరక్షించుకోవాల్సిన ఆవశ్యకతపై స్థానికులకు వివరించారు ఈ సందరరేగా పిడిసిల్ల శివకుమార్ ఆచార్యులు మాట్లాడుతూ, మన సంస్క ృతి, సంప్రదాయాలను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. చారిత్రక ఆలయాల పునరుద్ధరణకు అందరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా, మండలంలో అక్రమంగా గోవులను తరలిస్తున్నవారిని అడ్డుకుంటామని, గోవుల రక్షణకు కట్టుబడి ఉంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గోస్కుల రాజు, గోస్కుల అఖిల్, చేను శ్యామ్, గ్రామ పంచాయతీ సిబ్బంది బీరెల్లి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## సీఎంపై రాజగోపాల్ రెడ్డి విమర్శలు.. స్పందించిన కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ



**పల్లె వెలుగు న్యూస్** సీఎం రేవంత్ రెడ్డిపై సొంత పార్టీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు దుమారం రేపుతున్నాయి. అయితే.. తాజాగా రాజగోపాల్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ మల్లు రవి స్పందించారు. రాజగోపాల్ రెడ్డి చేసిన వ్యాఖ్యల్లో నిజం లేదని ఆయన స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డిని రాజగోపాల్ రెడ్డి విమర్శించడంపై ఉన్న కారణం ఏంటో తెలుసుంటామని మల్లు రవి తెలిపారు. రేపు రాజగోపాల్ రెడ్డితో మాట్లాడి వివరాలు తీసుకుంటామని చెప్పారు. రాజగోపాల్ రెడ్డితో మాట్లాడిన తర్వాత ఏం చేయాలనే దానిపై నిర?యం ఉటుందని స్పష్టం చేశారు. అన్ని విషయాలపై రాజగోపాల్ రెడ్డి నుంచి త్వరలోనే వివరణ తీసుకుంటామని పేర్కొన్నారు. రెండు రోజులగా బీసీ ధర్నా ఏర్పాట్లలో ఉన్నట్లు చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ పార్టీ నియమ నిబంధనలను ఎవరు పట్టించుకోకపోయినా వారిపై కఠిన చర్యలు ఉంటాయని మల్లు రవి తేల్చి చెప్పారు. మంత్రి పదవి ఇస్తానంటేనే కాంగ్రెస్‌లోకి వచ్చా అని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కుండబద్దలు కొట్టారు. కాంగ్రెస్ పార్టీలో జూనియర్లకు మంత్రిపదవి ఇచ్చి తనను దూరం పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భువనగిరి ఎంపీని గెలిపిస్తే మంత్రి పదవి ఇస్తామని కాంగ్రెస్ పెద్దలు చెప్పారని తెలిపారు. ఇకపై తాను ఎంత దూరమైనా వెళ్తానని తేల్చి చెప్పారు. మనసు చంపుకుని బతకడం తన వల్ల కాదన్నారు. ప్రజల కోసం మరోసారి పదవీ త్యాగానికైనా రెడీ అని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు...

## ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు



**ఆగస్టు 6 పల్లె వెలుగు దినపత్రిక** తెలంగాణ సిద్ధాంతకర్త, ఉద్యమ సూర్తి ప్రదాత ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతిని పురస్కరించుకొని బుధవారం కీసర తహసీల్దార్ కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి ఎమ్మార్వో అశోక్ కుమార్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మార్వో మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆయన పాత్ర కీలకమన్నారు. తెలంగాణ రాష్టం సాధించేవరకు ఉద్యమాన్ని నడిపించడంలో కీలక పాత్ర పోషించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ అశ్విన్, ఆర్ఐ విశ్వనాథ్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు 42% రిజర్వేషన్ కోసం ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ మహాధర్నా పాల్గొన్న మంత్రి వివేక్

### టీపిసీసీ అధ్యక్షుడు బి. మహేష్ గౌడ్, లిముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి



**పల్లె వెలుగు న్యూస్** ఆశయాల మేరకు మద్దతుగా మంత్రి వివేక్ వెంకటస్వామి గారు. ఢిల్లీ జంతర్ మంతర్ లో ప్రసంగించారు దేశవ్యాప్తంగా బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన మహా ధర్నా విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి గారు పాల్గొని, బీజేపీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. ఈ సందరరేగా మంత్రి గారు మాట్లాడుతూ: మా %పూజజ% ప్రెసిడెంట్ బి. మహేష్ గౌడ్ గారి నాయకత్వంలో, బీసీలకు న్యాయం సాధించాలన్న లక్ష్యంతో ఈ ఉద్యమం ముందుకు సాగుతోంది. సీఎం శ్రీ రేవంత్ రెడ్డి గారు అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టి 42% రిజర్వేషన్ ను అనుమతించాల్సిందిగా గవర్నర్ కు పంపారు. కానీ బీజేపీ పార్టీ హస్తక్షేపంతో ఇప్పటివరకు ఆమోదం లేదు ఇది బీసీలకు రాజ్యాంగబద్ధమైన హక్కులపై దాడి అన్నారు.రాహుల్ గాంధీ గారి స్పష్టమైన ఆలోచన దేశంలోని బీసీలకు పూర్తి న్యాయం జరగాలి. అది ఒక దశగా మన తెలంగాణలో మొదలైంది. ఇప్పుడు దేశవ్యాప్తంగా ఉద్యమంగా మారింది. కేంద్ర బీజేపీ ప్రభుత్వం తక్షణమే స్పందించాలి. అని మంత్రి గడ్డం వివేక్ గారు స్పష్టం చేశారు.ఈ ధర్నాలో పలు రాష్ట్రాల నుంచి కాంగ్రెస్ ఎంపీలు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. బీసీలకు 42% రిజర్వేషన్ వచ్చే దాకా ఈ పోరాటం ఆగదు అని నేతలు స్పష్టం చేశారు.

## జయశంకర్ జయంతి సందర్భంగా నాగారం.మున్సిపాలిటీలో జయంతి వేడుకలు




**ఆగస్ట్ 6 పల్లె వెలుగు దినపత్రిక.** తెలంగాణ ఉద్యమ పితామహుడు, ఉద్యమ నాయకుడు ప్రొఫెసర్ కె. జయశంకర్ గారి వర్ధంతి సందరరేగా నాగారం మున్సిపాలిటీ కార్యాలయంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ శ్రీ భాస్కర్ రెడ్డి గారు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో భాగంగా ప్రొ. జయశంకర్ గారి చిత్రపటానికి కమిషనర్‌తో పాటు మున్సిపల్ అధికారులు, సిబ్బంది పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కమిషనర్ శ్రీ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ: "తెలంగాణ రాష్ట్ర సాధనలో జయశంకర్ గారి చేసిన సేవలు అమూల్యమైనవే. ఆయన ఆశయాలను సూర్తిగా తీసుకొని మున్సిపాలిటీ పరంగా ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి ప్రయత్నిస్తున్నాం," అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ మేనేజర్ శ్రీ సురేష్ రెడ్డి, రెవెన్యూ అధికారిగా బి. నాగేశ్వరరావు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. జయశంకర్ గారి సేవలను వారు గుర్తు చేసుకుంటూ ఆయన చూపిన మార్గంలో కొనసాగే ప్రతిజ్ఞను తీసుకున్నారు.

## మొదటి విడత ఇందిరమ్మ ఇండ్ల బిల్లులు మంజూరు ఎమ్మెల్యే కసిరెడ్డి గారికి కృతజ్ఞతలు



**ఆమనగల్ ఆగస్ట్06 పల్లె వెలుగుదినపత్రిక** మేడిగడ్డ తాండలో 18 మంది కి 18లక్షల బిల్లు మంజూరు ఈరోజు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో మేడిగడ్డ తాండ గ్రామపంచాయతీ లో మంజూరు చేసిన 23 ఇందిరమ్మ ఇల్లు అందులో భాగంగా ఈరోజు 18 మంది ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారుల ఖాతాలో 100.000 రూ"ల బిల్లు రావడం జరిగింది .ఈ సందరరేగా %జవీ% రేవంత్ రెడ్డి గారికి.మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారికి. కల్వకుర్తి ఎమ్మెల్యే గౌరవ శ్రీ కసిరెడ్డి నారాయణరెడ్డి సార్ గారి సహకారంతో ఇందిరమ్మ ఇళ్ల బిల్లు వచ్చిన సందరరేగా వారికి మా మేడిగడ్డ తాండ గ్రామపంచాయతీ తరపున క ృతజ్ఞతలు తెలియజేశారు

## శివరాంపల్లి రాందేవ్ బాబా సంకీర్తన మందిర్ నూతన కమిటీ సభ్యులు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌కు సత్కారం

**రంగారెడ్డి రాజేంద్రనగర్ (పల్లె వెలుగు ప్రతినిధి):** నియోజకవర్గంలోని శివరాంపల్లిలో గల రాందేవ్ బాబా సంకీర్తన మందిర్ నూతన కమిటీ సభ్యులు ఈరోజు ఎమ్మెల్యే శ్రీ ప్రకాష్ గౌడ్ రాందేవ్ బాబా మందిరానికి ఆహ్వానించారు, ఎమ్మెల్యే రాందేవ్ బాబా దర్శనం చేసుకొన్నారు. ఎమ్మెల్యే గారి ఆశీస్సులతో నూతన కమిటీ నియమింపబడినందుకు క ృతజ్ఞతలు తెలుపుతూ ఆయనను శాలువాతో సత్కరించారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ, ఆలయ అభివ ృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. నూతన కమిటీ ఆధ్వర్యంలో ఆలయం మరింత అభివ ృద్ధి చెందుతుందని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నూతన కమిటీ సభ్యులు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు..



## ఘట్కేసర్ నూతన సీఐ ని మర్యాదపూర్వకంగా కలిసిన ఎలక్ట్రానిక్ మీడియా జనరల్ సెక్రెటరీ చిన్నపాక సంజయ్ కుమార్



**ఆగస్ట్ 06. పల్లె వెలుగు దినపత్రిక.** మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ నూతన సీఐ బాలస్వామిని బుధవారం ఘట్కేసర్ మండలం ఎలక్ట్రానిక్ మీడియా జనరల్ సెక్రెటరీ చిన్నపాక సంజయ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు జనరల్ సెక్రెటరీ చిన్నపాక సంజయ్ కుమార్ తో పాటు కమిటీ సభ్యులు రత్న సంపత్ జర్నలిస్ట్ విశ్వంభర న్యూస్ పేపర్ చిర్ర బాల రత్నం తెలంగాణ ఎక్స్ప్రెస్ నర్సింగ్ రావు నమస్తే హైదరాబాద్ డి 9 విజయ్ కుమార్ పాల్గొన్నారు

## ఇంటింటికి బిజెపి బూత్ స్థాయిలో మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమం

**అచ్చంపేట ఆగస్టు 06 పల్లె వెలుగు దినపత్రిక** రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు ప్రతి ఇంటికీ బిజెపి రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్న మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా సింగారం గ్రామంలో బీజేపీ అచ్చంపేట మండల అధ్యక్షురాలు – కాట్రావత్ జ్యోతి గారి ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి వెళ్లి కేంద్ర ప్రభుత్వ పథకాలు, ప్రధాని నరేంద్ర మోదీ గారి నాయకత్వం లో సాగుతున్న అభివ ృద్ధిని ప్రజలకు వివరించడం జరిగింది . అనంతరం భారతీయ జనతా పార్టీ సింగారం గ్రామంలో బూత్ కమిటీలను ఎన్నుకున్నారు... 124 బూత్ అధ్యక్షుడిగా పీట్ల అంజు 125వ బూత్ అధ్యక్షునిగా సురేష్ యాదవ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు... ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి పార్టీ గిరిజన మోర్చా రాష్ట్ర కార్యదర్శి జర్పుల గణేష్ మోడీ, బిజెపి అచ్చంపేట మండల ఉప అధ్యక్షులు గండికోట తిరుపతయ్య గారునాయకులు హమీద్ , బోడ గోపాల్ యాదవ్, వర్ధం రాజేందర్,. తదితరులు పాల్గొన్నారు



# ప్రతి నెల అర్హులందరికీ పెన్షన్ అందే విధంగా చూడాలి

## జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

**ములుగు జిల్లా బ్యూరో ( పల్లె వెలుగు ) ఆగస్టు 6 :** ప్రతి నెల అర్హులందరికీ పెన్షన్ అందే విధంగా సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సూచించారు. బుదవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న చేయూత పెన్షన్ అమలుపై ఎంపీడీవోలకు , మున్సిపల్ కమిషనర్, పంచాయతీ కార్యదర్శులకు, బిల్లు కలెక్టర్లు మరియు పోస్టల్ డిపార్ట్మెంటకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్. ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ పెన్షన్ కు అర్హత ఉన్న వారందరినీ ప్రతి నెల పెన్షన్ ఇప్పించే విధంగా క ృషి చేయాలని అనహరులను గుర్తించి పెన్షన్ నుండి తొలగించాలని అలాగే ముఖచిత్రం ద్వారా పెన్షన్ ఇవ్వడం రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముందుగా టీజీ సెర్ప్ పెన్షన్ డైరెక్టర్ గోపాల్ రావు , అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీ ఎం సంపత్ రావు చేయూత పెన్షన్ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి డిపిఓ దేవ్ రాజ్, అదనపు డి ఆర్ డి ఓ గొట్టే శ్రీనివాస్, ములుగు మున్సిపాల్ కమీషనర్ సంపత్, టీజీ ఆన్లైన్ ప్రతినిధి రాజు, జిల్లాలోని ఎంపీడీవోలు, సెర్ప్ డిపిఎంలు, ఏ పి ఎం లు, సి సీలు, పంచాయతీ కార్యదర్శులు హాజరైనారు.



# మంత్రి నారా లోకేష్ ను కలిసిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు...



**విజయవాడ చీఫ్ బ్యూరో ఆగస్టు 6 పల్లె వెలుగు** కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, యువనేత బండారు సంజీవ్ తో కలిసి బుధవారం రాష్ట్ర ఇనార్మేషన్ టెక్నాలజీ, మానవ వనరుల శాఖా మంత్రి నారా లోకేష్ ను ఉండవల్లి లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. బండారు సంజీవ్ మంత్రి లోకేష్ కు వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి చిత్రపటం, ప్రసాదం అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే బండారు మంత్రి నారా లోకేష్ కు ప్రసాద్ స్కీం లో వాడపల్లిని అభివ ృద్ధి చేయాలని విన్నవించారు. లొల్ల లాకుల అభివ ృద్ధికి సహకరించాలని కోరారు. కొత్తపేట నియోజకవర్గం అభివ ృద్ధిపై ఎమ్మెల్యే కొద్దిసేపు చర్చించారు. మంత్రి లోకేష్ ఆయా అంశాలపై సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు డైరీలు పంపిణీ చేసిన మార్కెట్ చైర్మన్.



**కేసముద్రం, ఆగస్టు 06(పల్లె వెలుగు** కల్వల గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాల, మండల పరిషత్ పాఠశాల లోని విద్యార్థులకు కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి డైరీలను అందజేశారు. తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగుల సంఘం(టీఎన్జీఓ) అనుబంధం అద్వర్యంలో వేం ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా బుధవారం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహించిన కార్యక్రమంలో కేసముద్రం మార్కెట్ కమిటి చైర్మన్ గంట సంజీవ రెడ్డి, తెలంగాణ రవాణా అథారిటీ డైరెక్టర్ రావుల మురళి చేతుల మీదుగా డైరీలు పంపిణీ చేసినట్లు చైర్మన్ తెలిపారు. ఈ సందరరేగా విద్యార్థులకు ఎన్నో రకాలుగా తనవంతు సహాయం అందిస్తున్న తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగుల సంఘం జెఏసి కార్యదర్శి కందిపాటి నాగరాజును ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బ ృందం, గ్రామ పెద్దలు గండి శ్రీను, బాలక ృష? రెడ్డి, బొడ్డు మల్లేష్, అరెపు నవీన్ పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీలకు ఎంపికైన విద్యార్థులు.

**కేసముద్రం, ఆగస్టు 06(పల్లె వెలుగు :** జనగామలో జరిగే రాష్ట్రస్థాయి అథ్లెటిక్ ఛాంపియన్ షిప్ పోటీలకు కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని తెలంగాణ బాలికల గిరిజన సంక్షేమ ఉన్నత గురుకుల జూనియర్ కళాశాల విద్యార్థులు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ కె హర్షిత ఒక ప్రకటనలో తెలిపారు. మహబూబాబాద్ లో నిర్వహించిన అథ్లెటిక్ ఛాంపియన్ షిప్ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు హన్సిక, నిత్యశ్రీ, కిరణ్మయి, స్వాతి లు ఎంపికైనట్లు తెలిపారు. రాష్ట్రస్థాయి అథ్లెటిక్ ఛాంపియన్ షిప్ పోటీలకు ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపల్ హర్షిత, వైస్ ప్రిన్సిపల్ శ్రీలత, ఉపాధ్యాయురాలు సునీత లు అభినందించి, ఇందుకు క ృషి చేసిన పిఈటి విజయనిర్మల, పిడి స్రవంతి లను ప్రత్యేకంగా అభినందించారు.



# విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యను నేర్పించాలి...

## జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.






**ములుగు జిల్లా బ్యూరో (పల్లె వెలుగు ) ఆగస్టు 6 :** బుదవారం ములుగు మున్సిపాలిటీ పరిధిలోని బండారుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల లను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందరరేగా కలెక్టర్ 9వ తరగతి గదులను సందర్శించి విద్యార్థులకు వివిధ సబ్జెక్టులలో ఉపాధ్యాయులు విద్యను బోధిస్తున్న తీరును గమనించారు. ఆయా సబ్జెక్టులలో వెనుకబడి ఉన్న విద్యార్థులను గుర్తించి, అలాంటి వారి పట్ల ప్రత్యేక ద ృష్టిని కేంద్రీకరించాలని హితవు పలికారు. వంట గది, స్టోర్స్ రూమ్ తనిఖీ చేసిన కలెక్టర్, విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం, ఉడకబెట్టిన కోడి గుడ్డును అందించాలని ఆదేశించారు. విద్యార్థులు అందరూ తరగతులకు ప్రతిరోజూ హాజరయ్యేలా చూడాలని అన్నారు. ప్రతి విద్యార్థి ఒక గోల్ పెట్టుకోవాలని దానిని సాధించేందుకు క ృషి చేయాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలని ఉపాధ్యాయులు, వంట ఏజెన్సీ నిర్వాహకులను ఆదేశించారు. భోజనం మంచిగా ఉంటుందా ?లేదా ? అని విద్యార్థులను ప్రశ్నించగా బాగా ఉంటుందని విద్యార్థులు కలెక్టర్ కు తెలిపారు. మధ్యాహ్న భోజన పథకంలో ఫుడ్ కమిటీ చాలా కీలక పాత్ర పోషించాలని, తప్పనిసరిగా కమిటీ సభ్యులు భోజనం తిని మంచిగా ఉందని నిర్ధారణ చేసిన తర్వాతే విద్యార్థులకు భోజనం వడ్డించాలని ఆయన సూచించారు. రోజూవారీ మధ్యాహ్న భోజనం రుచి చూసి టేస్ట్ రిజిస్టర్ లో తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు.

# మల్లంపల్లి మండలంలో తల్లి పాలు వారోత్సవాలు కార్యక్రమం





## ములుగు ప్రాజెక్ట్ సిడిపిఓ కే శిరీష ముఖ్యఅతిథి

**ములుగు జిల్లా బ్యూరో (పల్లె వెలుగు ) ఆగస్టు 6:** ఐ సి డి ఎస్ ప్రాజెక్ట్ ములుగు పరిధిలోని మల్లంపల్లి మండలం మల్లంపల్లి సర్కిల్లో తల్లిపాల వారోత్సవాలు జరపడం జరిగింది ఈ కార్యక్రమానికి ములుగు ప్రాజెక్ట్ సిడిపిఓ కే శిరీష మేడం ముఖ్యఅతిథిగా వచ్చారు. ఈ కార్యక్రమం లో భాగంగా తల్లులు గర్భిణీల కు కౌన్సిలింగ్ ద్వారా తల్లిపాల ప్రాముఖ్యత గురించి చెప్పడం జరిగింది పుట్టిన వెంటనే గంటలోపు మురుపాలు పట్టాలని చెప్పడం జరిగింది, తల్లిపాల ప్రాముఖ్యత గురించి చెప్పడం జరిగింది ,పిల్లలకు తల్లి పాలిచ్చే విధానం చూపించడం జరిగింది ప్రతి పిల్లవాడికి రెండు గంటలకు ఒకసారి పాలు పట్టాలని మరియు ఆరు నెలల వరకు కచ్చితంగా తల్లిపాలు మాత్రమే ఇవ్వాలి తల్లులకు అవగాహన కల్పించడం జరిగింది. తల్లిపాలు కాకుండా బిడ్డకు ఏమీ తాగించరాదు తినిపించరాదు ,తల్లిపాలు మొదటి ఆరు నెలలు బిడ్డకు సంపూర? పోషకాహారము బిడ్డకు సరిపోను ప్రోటీన్లు విటమిన్స్ క్యాల్షియం నీరు మొదలైనవి పోషకాలు మరియు రోగనిరోధక శక్తి అందులో లభిస్తుంది .రోజుకు 8 నుండి పది సార్లు తల్లిపాలు బిడ్డకు పట్టాలి , తక్కువ బరువున్న బిడ్డకు ప్రతి రెండు గంటలకు తల్లిపాలు పట్టాలి ఒక్క రొమ్ము పూర్తిగా త్రాగాక రెండో రొమ్ము పట్టాలి ముందు వచ్చే పాలు పల్చగా తక్కువ పోషకాలతో ఉంటాయి తర్వాత పాలు చిక్కగా ఉండి ఎక్కువ పోషకాలతో ఉంటాయి పాలు త్రాగేపుడు గుట్కా వేస్తుంది గమనించాలి బిడ్డ ఆకలి సౌలభ్యాలను అవసరాన్ని గుర్తించి పాలు త్రాగించాలి. తల్లిపాలు చీకలేని బిడ్డ మరియు తక్కువ బరువుతో ఉన్నవారికి రొమ్ము పాలు గిన్నెలోకి పిండి చెంచాలో తాగించాలి తాగిన తరువాత బుజం పైన వేసుకోవాలని అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎంపీఓ హనమంతరావుగారు మరియు ములుగు ప్రాజెక్ట్ సూపర్వైజర్స్ కమరున్నిసాబేగం, సరస్వతి, రమాదేవి, అనంతలక్ష్మి, కావ్య ,కళావతి మరియు అంగన్వాడి టీచర్స్ అందరూ హాజరు అయ్యారు.

# మాజీ ఎమ్మెల్యే గండ్ర రమణారెడ్డి పరామర్శ



**ములుగు జిల్లా బ్యూరో(పల్లె వెలుగు ) ఆగస్టు 6 :** గణపురం మండలం మైలారం గ్రామ శాఖ అధ్యక్షుడు గాదె శేఖర్ కుమార్తె మనస్విని శస్త్ర చికిత్స అనంతరం కోలుకుంటున్న ఆమెను మరియు చెల్పూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని మాధవరావుపల్లి గ్రామ వాస్తవ్యులు రాజు రోడ్డు ప్రమాదంలో గాయపడి కాలికి శస్త్ర చికిత్స అనంతరం ఇంటి వద్ద కోలుకుంటున్న వారిని పరామర్శించి,ధైర్యం చెప్పిన భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి . అనంతరం బుద్దారం గ్రామ వాస్తవ్యులు కీ.శే బీనబోయిన రామక ృష? గారు మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,తన ప్రగాఢ సానుభూతి తెలియచేశారు. వారి వెంట మండల మరియు గ్రామ శాఖ బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆచార్య ప్రొపెసర్ కొత్త పల్లి జయశంకర్ సార్ తెలంగాణ జాతి పిత

**ములుగు జిల్లా బ్యూరో ( పల్లె వెలుగు ఆగస్టు 6 :** తెలంగాణ జాతి గర్వించదగ్గ వ్యక్తి ఆచార్య కొత్తపెల్లి జయశంకర్ సార్ అని ఆయన జీవితం ఆదర్శనీయమని పంచాయతీరాజ్ శాఖ అధికారీ అజయ్ కుమార్ సార్ తమ అభిప్రాయం వ్యక్తం చేశారు. బుధవారం ములుగు జిల్లా కేంద్రంలోని పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ కార్యనిర్వహక అధికారి అజయ్ కుమార్ అధ్యక్షతన ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి కార్యక్రమాన్ని వివిధ శాఖల అధికారుల సమక్షంలో ఘనంగా నిర్వర్తించారు. ఈ కార్యక్రమానికి వివిధ శాఖల అధికారులు ఉద్యోగులు హాజరైనారు ఈ కార్యక్రమంలో పిఆర్ ఇంజనీర్ శాఖ అధికారి వి అజయ్ కుమార్ అధ్యక్షతన ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. హార్టికల్చర్ జిల్లా అధికారి డి. సంజీవరావు మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ సార్ 1934 ఆగస్టు ఆరో తారీఖు నాడు ఆత్మకూరు మండలం అక్కంపేట గ్రామంలో జన్మించి బాల్యం నుండే మేదో శక్తితో ఎదిగి ఉన్నత చదువులు చదివి యూనివర్సిటీలలో ఉన్నత బాధ్యతలు అధిరోహించి కీర్తి ప్రతిష్టలు సంపాదించుకున్నారని అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ సార్ ఇప్పుడ బ్రతికున్నట్లయితే ఎంతో సంతోషపడే వారిని కొని ఆడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ మలుగు జిల్లా అధ్యక్షులు గుల్లగట్టు సంజీవ డి రాజు బి వెంకటేశ్వర్లు జి లక్ష్మణ్ శివకుమార్ కరిష్మా లక్ష్మీనారాయణ రమేష్ సురేష్ సమ్మయ్య అనిల్ తదితరులు పాల్గొన్నారు.



# మోడల్ స్కూల్ విద్యార్థులకు సైబర్ మోసాలపై అవగాహన సదస్సు సిఐ సర్వయ్య.



**కేసముద్రం, ఆగస్టు 06(పల్లె వెలుగు** :కేసముద్రం మండలం లోని కల్వల మోడల్ స్కూల్ లో బుధవారం సైబర్ మోసాలపై అవగాహన సదస్సు కళాశాల ప్రిన్సిపాల్ పరిమి నవీన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మహబూబాబాద్ రూరల్ సిఐ సర్వయ్య మాట్లాడుతూ రోజురోజుకు సైబర్ మోసాలు చాలా జరుగుతున్నాయని, ఎవరికి ఓటిపిలు చెప్పవద్దని, చిన్న చిన్న యాప్ ల ద్వారా రుణాలు తీసుకోకూడదని, ఇంస్టాగ్రామ్, వాట్సాప్ లో డీపీగా అమ్మాయిలు ఫోటోలు పెట్టకూడదని సూచించారు. విద్యార్థులందరూ క్రమశిక్షణతో ఉండి నైతిక విలువలు సంపాదించి, గురువులకు, తల్లిదండ్రులకు పేరు సంపాదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు మురలీధర్ రాజ్, నరేష్, ఉపాధ్యాయులు వీరబాబు, యాకయ్య, క ృష?, పార్థసారథి, రమేష్, చంద్రమోహన్, చంద్రశేఖర్, సోమయ్య, సురేందర్, నరసయ్య, దుర్గాప్రసాద్, ఫిజికల్ డైరెక్టర్ లలిత తదితరులు పాల్గొన్నారు.


# ఘనంగా ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలు..

## టీఎన్జీవోస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో




**మంచిర్యాల జిల్లా 6 ఆగస్టు పల్లె వెలుగు** తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ గారి జయంతిని పురస్కరించుకొని టీఎన్జీవో భవన్ మంచిర్యాలలో జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు . జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి మాట్లాడుతూ తెలంగాణ తొలిదశ ,మలిదశ ఉద్యమంలో కీలకపాత్ర పోషించి తెలంగాణ రావడానికి ప్రొఫెసర్ జయశంకర్ చేసిన త్యాగాలను తెలంగాణ ప్రజానీకం మరువకూడదని వారు చూపిన బాటలో తెలంగాణ అభివ ృద్ధికి ఉద్యోగులందరూ క ృషి చేయాలని కోరారు. ఈ జయంతి కార్యక్రమంలో టీఎన్జీవో మంచిర్యాల జిల్లా కార్యదర్శి .భూముల రామ్మోహన్ కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య అసోసియేట్ అధ్యక్షులు శ్రీపతి బాపురావు ఉపాధ్యక్షులు కేజియా రాణి, రామ్ కుమార్ సంయుక్త కార్యదర్శి రవి కిరణ్ మంచిర్యాల యూనిట్ అధ్యక్షులు నాగుల గోపాల్ బెల్లంపల్లి యూనిట్ అధ్యక్షులు వెంకటేష్ సభ్యులు రోశయ్య తదితరులు పాల్గొన్నారు..

# ములుగు జిల్లాలో విషాదం.. కౌలు రైతు ఆత్మహత్య



**ములుగు జిల్లా బ్యూరో( పల్లె వెలుగు ) ఆగస్టు 6 :** ములుగు జిల్లా మంగపేట మండలం కమలాపూర్లోని సుభాష్ చంద్రబోస్ కాలనీలో ఓ కౌలు రైతు ఆత్మహత్య చేసుకున్నాడు. కౌలు డబ్బుల విషయంలో వివాదం నెలకొని.. మనస్తాపానికి గురైన రైతు సమ్మయ్య పురుగుమందు తాగి ఆత్మహత్యకు యత్నించాడు. దీంతో ఎంజీఎంకు తరలిస్తుండగా మార్గమధ్యంలో మ ృతి చెందాడు. పూర్తి వివరాలు పోలీసుల కేసు నమోదు చేసి విచారణలో వెల్లడి కావాల్సి ఉంది.

# డీఎస్సీ, పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగ నియామకాల్లో వర్గీకరణ అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఏపీ ఎంఆర్పిఎస్ విజ్ఞప్తి

## దండు వీరయ్య మాదిగ

బుధవారం కర్నూలులోని సి క్యాంపు నందు టీజీవి కళాక్షేత్రంలోని సమీక్ష సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన దండు వీరయ్య మాదిగ ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో గత రెండు దశాబ్దాల కాలంలో వర్గీకరణ లేక మాదిగ ఉపకులాలు విద్యా ఉద్యోగ రంగాలలో వెనుకబడి ఉన్నారు 2024 ఆగస్టు ఒకటో తేదీన సుప్రీంకోర్టు వర్గీకరణ చేసుకునే అధికారం రాష్ట్రాలకు ఉందని సంచలనాత్మక తీర్పు ఇచ్చినది ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం రిటైర్డ్ ఐఏఎస్ అధికారి రాజీవ్ రంజాన్ మిశ్రా నేతృత్వంలో కమిషన్ ఏర్పాటు చేశారు.కమిషన్ నివేదిక రాష్ట్ర ప్రభుత్వానికి మార్చి నెలలో సమర్పించినది. అయిన నేటికీ వర్గీకరణ పై ప్రభుత్వము తుది నిర్ణయం తీసుకోలేదు ఉద్యోగ నియామకాల భర్తీలో వర్గీకరణ లేకపోతే మాదిగలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ప్రభుత్వానికి గుర్తు చేస్తున్నాం వర్గీకరణ లేకపోతే మా బిడ్డల భవిష్యత్తు అంధకారం అవుతుందని గుర్తు చేస్తూ మరో ఉద్యమానికి ఎమ్మార్పీఎస్ సిద్ధపడబోతుందని తెలియజేయడమైనది. సభ అనంతరం కర్నూలు జిల్లా లోని వివిధ జిల్లా, మండలాలకు ఇన్చార్జిలు నియమించడం జరిగినది. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకులు దేవనకొండ అంజనేయ మాదిగ, సూరిబాబు మాదిగ ప్రతాప్ మాదిగా, దేవిపుత్ర మాదిగ బైరాపురం రాజు, గుడిపాడు శ్రీనివాసులు,రాజశేఖర్, అబ్రహాము, మంద్రి యోబు, భీమన్న, దాసు, తిరుమలేశు, నాగరాజు మహిళా నాయకులు సుజాత, అయ్యమ్మ తదితర నాయకులు పాల్గొనడం జరిగినది.




# మారం జగదీష్ జన్మదిన వేడుకలు

## టిఎన్జీవో మంచిర్యాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా




మంచిర్యాల జిల్లా ,6 ఆగస్టు ((పల్లె వెలుగు టి జి ఈ జె ఎ సి చైర్మన్ టీఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీష్ జన్మదినోత్సవ ను పురస్కరించుకొని టీఎన్జీవో భవన్ మంచిర్యాలలో జిల్లా అధ్యక్షులు శగదీయారం శ్రీహరి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అభివృద్ధికి ఉద్యోగుల సమస్యలు సాధించడానికి ఉద్యోగులందరూ మన పెద్దన్న టి జి ఈ జె ఎ సి చైర్మన్ . టీఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్ కి అండగా ఉండాలని తెలిపారు ఈ కార్యక్రమంలో టీఎన్జీవో మంచిర్యాల జిల్లా కార్యదర్శి భూముల రామ్మోహన్ కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య అసోసియేట్ అధ్యక్షులు శ్రీపతి బాపురావు ఉపాధ్యక్షులు కేజియా రాణి, రామ్ కుమార్ సంయుక్త కార్యదర్శి రవి కిరణ్ మంచిర్యాల యూనిట్ అధ్యక్షులు నాగుల గోపాల్ బెల్లంపల్లి యూనిట్ అధ్యక్షులు వెంకటేష్ సభ్యులు రోశయ్య తదితరులు పాల్గొన్నారు..

# వినూత్న అగ్రిటెక్ వారి జీవన్ గోల్డ్, సి గోల్డ్, న్యూట్రిన్స్ వాడండి

## అధిక లాభాలు సాధించండి

## జిల్లా ఫీల్డ్ ఆఫీసర్ కే. కిరణ్ కుమార్

ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఆగస్టు 6 పంట సాగులో రసాయనిక ఎరువులు అధికంగా వాడడం వల్ల ఆహార ఉత్పత్తులు విషతుల్యం అవుతున్నాయి. రసాయన ఎరువులు వాడకం వల్ల క్రమక్రమంగా భూమిలో భూసారం తగ్గిపోయి, పంట దిగుబడులు తగ్గిపోతాయి. మానవ జంతువాళికి ముప్పును కల్పిస్తాయి. పర్యావరణ కలుష్యాన్ని పెంచుతాయని "వినూత్న ఆగ్రో టెక్ ఎల్.ఎల్.పి" మార్కెట్ డెవలప్ మెంట్ ఆఫీసర్ కె.కిరణ్ కుమార్ పేర్కొన్నారు. కర్నూల్ జిల్లా, యెమ్మిగనూరు మండలంలోని కడివిల్లా, కందనతి గ్రామాలలో ఆయన " రైతు అవగాహన సదస్సు" ఏర్పాటు చేసి రైతులకు సేంద్రీయ ఎరువులు, జీవన ఎరువులు గురించి వివరించారు. సేంద్రీయ ఎరువులు, జీవన ఎరువులు వాడడం వల్ల పెట్టుబడులను తగ్గించుకోవచ్చు అన్నారు. అలాగే అధిక దిగుబడులను సాధించ వచ్చు అన్నారు . "వినూత్న ఆగ్రో టెక్ ఎల్.ఎల్.పి" వారు రైతులకు అందించే సేంద్రీయ జీవన ఎరువులైనా "యోధ సేంద్రియ ఎరువులు, యోధ %జీమ్-%, జీవన్ గోల్డ్, రైతుమిత్ర, ప్రణయ్, గ్రో హై గ్రాన్యూల్స్, గ్రో హై లిక్విడ్, డెల్టా ప్రో, తులిప్, యువరాజ్, ట్రైసమైట్, జనని, టైగర్ %××%, టర్బో %××, ఖ+ఖీ%6, రోషిని, ఉజ్వల్ %××%, త్రిసూల్, ధర్మవీర్ , రత్నా, ప్ర ృద్వీరాజ్, తిరంగా, నైట్స్, త్రిలోక్, జగ్గస్ 5 అవనీ న్యూట్రిన్, అవనీ గోల్డ్, అవనీ జింక్ ప్లస్ (%33%ా%15%), అవనీ న్యూట్రిసోల్ (%ఖమీ%-22.18.20), అవనీ కాబన్, అవనీ సీ గోల్డ్ (పౌడర్/గ్రాన్యువల్) , అవనీ సీ గోల్డ్ (లిక్విడ్), అగ్ని, విభ ప్లస్, వాల్ట్, ధన్వి , వాల్ యు ప్యాక్, టిల్లరింగ్ బోస్టర్, సాయిల్ రిస్టోరేటర్, లను పంటకు వాడి భూమిలోని మిత్ర పురుగులు అయినటువంటి సూక్ష్మజీవులను అభివృద్ధి చేసి మొక్కలకు కావాలసిన పోషకాలను అందించి మొక్కలలో వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయని రైతులకు తెలిపారు. "వినూత్న ఆగ్రో టెక్.ఎల్.ఎల్.పి" సంస్థ గత 2 సం?రాలుగా సేంద్రీయ, జీవన ఎరువులను అందిస్తున్నారు. పలు గ్రామాల్లో సేంద్రీయ జీవన ఎరువులపై "రైతు అవగాహన సదస్సు " కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు అయిన జీఎం శేఖర్ జీఎం శ్రీనివాస రెడ్డి,మరియు %ూూఖీ% లింగన్న, %ూూ% సోమన్న, %ఫీూ% శేఖర్ %ఖ% కిరణ్ కుమార్ మరియు గ్రామ పెద్దలు మరియు రైతులు పాల్గొన్నారు.




# టిజి.వెంకటేష్ ను మర్యాదపూర్వకంగా కలిసిన మాల మహానాడు నాయకులు.



పాములపాడు ఆగస్టు 5 (పల్లె వెలుగు – కేంద్ర మాజీ రాజ్యసభ సభ్యుడు %ఠ% బిజెపి సీనియర్ నాయకుడు టి.జి.వెంకటేష్ ను మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు కలిశాంది.అంకన్న మర్యాదపూర్వకంగా కలిసి, శాలువా కప్పి, పూలమాల మెడలో వేసి ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు కలిశాంది. అంకన్న మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో టీ.జీ.వెంకటేష్ ప్రముఖ వ్యాపారవేత్తగా ఆల్కలిస్ వంటి ఫ్యాక్టరీలను ఏర్పాటు చేసి, ఎంతోమంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించిన గొప్ప సామాజికవేత్త అన్నారు. ఆయన రాజకీయాలలో కూడా అనేక పదవులు చేసి, ప్రజలకు ఉచిత మినరల్ ప్లాంట్ లు తదితర వాటిని ఏర్పాటు చేసి, ఎనలేని సమాజ సేవ చేయడం జరిగిందన్నారు. ఆయన వ్యాపారవేత్తగా దేశ విదేశాలలో మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చుకోవడం జరిగిందన్నారు. ఆయన కుమారుడు టీ.జీ.భరత్ కూడా తెలుగుదేశం పార్టీ తరపున కర్నూలు ఎమ్మెల్యేగా గెలుపొంది, ఇప్పుడు రాష్ట్ర మంత్రిగా పనిచేస్తున్నారన్నారు.

# భగవంతుడే సర్వాధికారి



చాలా పేదరాలైన ఒక వృద్ధురాలు పరమాచార్య స్వామివారిపై పరమ భక్తితో తనకున్న అత్యంత అల్పమైన ధనంతో పాదుపుగా జీవనం సాగిస్తోంది. వేదవిహితమైన పరమ ధార్మిక జీవనం గడుపుతూ, నిజమైన భక్తురాలిగా రోజులు గడుపుతోంది. ఆమె ప్రతీరోజూ పరమాచార్య స్వామివారు ఉపయోగించే స్థలాలను శుభ్రపరచి, రంగవల్లులతో అలంకరించి దీపం వెలిగించేది. ఆమె మొత్తం ఆస్తి కేవలం రెండు చీరలు అంటే. మూడవది కొనగలిగే ఆర్థిక స్థితి కూడా లేదు. స్వామివారి భక్తుడొకసారి చాలా పెద్ద మొత్తంలో బియ్యము, బెల్లము సమర్పించాడు. అది సరైన విధంగా ఉపయోగించాలి కదా? అందుకే స్వామివారు ఈమెను ఎంచుకున్నారు."కాంచీపురంలో ఉన్న ప్రతీ చీమలపుట్ట వద్దకు వెళ్ళి, అందులో వీటిని కొద్దిగా వెయ్యి"మని స్వామివారు ఆజ్ఞాపించారు.ఆమె విధేయత ఎటువంటిదో అందరికీ తెలుసు. మొత్తం కాంచీపురం అంతా తిరిగి, ఎన్నో పుట్టలను వెతికి పట్టుకుని అందులోకి బియ్యము, బెల్లము వేసింది. ఇది చూడడానికి చిన్న విషయంలా కనిపించినా అన్నీ పుట్టలను కనుక్కోవడం చాలా కష్టం. మహాస్వామి వారి అనుగ్రహంతో ఈ పని పూర్తిచెయ్యగానే, స్వామివారామెకు పెద్ద వత్తుల దండ, నూనె డబ్బా ఇచ్చి, "దీన్ని చిన్న చిన్న దీపపు వొత్తులుగా కత్తిరించి, ప్రతీ దేవాలయానికి వెళ్ళి, నీకు ఎన్ని వీలైతే అన్ని దీపాలను వెలిగించు. రోజూ రెండు మూడు దేవాలయాలకు వెళ్ళగలితే చాలు" అని ఆజ్ఞాపించారు. స్వామివారి నుండి మరొక్క ఆదేశం వచ్చింది. ఆ వృద్ధురాలు వినగానే ఎంతోసంతోషంతోషించింది. స్వామివారి ఆజ్ఞానుసారం రోజూ వీలైనన్ని దేవాలయాలకు వెళ్ళి కొద్దిరోజుల్లోనే ఇచ్చిన పనిని పూర్తిచేసింది. ఆ విషయం స్వామివారికి చెప్పేటప్పుడు తన ఆనందానికి అవధులు లేవు. అందరికీ తెలిసినట్టు, స్వామివారు ఏమి చేసినా దానికొక బలమైన కారణం ఉన్నట్టు, ఈవిడతో ఈ పనులు చేయించడంలో కూడా ఏదో కారణం ఉండేఉంటుంది.ఒకరోజు శ్రీమఠానికి పెద్ద దాబు దర్పంతో ఒక ధనిక వ్యక్తి వచ్చాడు. అతను వచ్చిన క్షణం నుండి తన సంపదను ప్రదర్శించడం, నిర్లక్ష్య ధోరణి ప్రస్ఫుటంగా కనిపిస్తున్నాయి. తన గురించి తాను గొప్పగా భావిస్తూ, సంస్కార హీనుడిగా ప్రవర్తిస్తున్నాడు. అహంకారం తొణికిసలాడుతున్న మాటలతో, "నేను సహస్ర భోజనం (వెయ్యిమందికి అన్నదానం) చేసి ఇక్కడకు వచ్చాను. అంతేకాదు, లక్ష దీపాలను వెలిగించాను" అని చెప్పాడు.ఆ ధనవంతుని అహంకారము, గర్వము స్వామివారికి తెలుసు. మంచి పనులు చేసి వాటి గురించి గొప్పగా చెప్పుకుంటే దాని ఫలితం ఉండదు. అటువంటి చర్యలవల్ల కలిగిన మంచి అంతా శూన్యమైపోయి, ఆ పుణ్యాన్ని పొందే అర్హతను కోల్పోతాడు. ఇదే విషయాన్ని ఈ వ్యక్తి వినయంతో, భక్తిగా చెప్పివుంటే స్వామివారు చాలా సంతోషించేవారు. కానీ ఇతను అహంకారంతో మాట్లాడాడు. దాంతో స్వామివారు వెంటనే విషయం మార్చాలని మాట్లాడడం మొదలుపెట్టారు."ఇక్కడ ఒక వృద్ధురాలు ఉంది. ఆమె కూడా లక్ష భోజనాలు చేసింది. అంతేకాక లక్షల దీపాలను కూడా వెలిగించింది" అని ఆ ధనికునికి చెప్పారు స్వామివారు.తను చెప్పిన విషయం స్వామివారు ఏమీ వినకుండానే తనలాంటి పనులు చేసిన ఒక వృద్ధురాలు గురించి చెబుతున్నారు స్వామివారు అని ధనవంతుడు ఆలోచనలో పడ్డాడు. అంతేకాక ఆమె తనకంటే ధనవంతురాలేమో అని కూడా ఆలోచన చేస్తున్నాడు. ఆమె గురించి ఇంకాస్త తెలుసుకోవాలన్న కుతూహలం కూడా హెచ్చింది. అప్పుడు స్వామివారు ఇతని ఆలోచనలను తెలుసుకుని ఆమెను అక్కడకు పిలిపించారు. "అంతటి పుణ్యకార్యాలు చేసిన వ్యక్తి ఈవిడే" అని ఆమె గురించి చెప్పారు స్వామివారు. చిరిగిన చీరలో ఉన్న ఆ వృద్ధురాలిని చూసి ఆ ధనవంతుడు నిశ్చేష్టుడయ్యాడు. సుదూటన పెట్టకున్న తెల్లని విభూతిరేఖలు ఆమె నిర్మలమైన స్వచ్ఛమైన మనస్సుకు సంకేతంలా ఉన్నాయి. తరువాత స్వామివారు మాట్లాడనారంభించారు."భగవంతుడు అన్నీ జీవరాశులలోనూ ఉన్నాడు. బ్రహ్మ నుండి చీమ దాకా అన్నిటిలో పరమాత్మ ఉన్నాడు. మనుషుల్లో కూడా ఉన్నాడు. నువ్వు వెయ్యి మందికి అన్నం పెట్టావు. కానీ ఈ వృద్ధురాలు లక్షల లక్షల ప్రాణుల ఆకలి తీర్చింది. ఒక దేవాలయంలో లక్ష దీపాలను వెలిగించడానికి కావాల్సిన సంభారాలు ఇవ్వావేమో నువ్వు. కానీ ఈమె ఎంతో భక్తితో విధేయతతో ఎన్నో దేవాలయాలకు వెళ్ళి, స్వయంగా ప్రమిదలను తెచ్చి, నూనె పోసి, వత్తి పెట్టి, తన చేతులతో దీపాలను వెలిగించింది".స్వామివారు చెప్పడం ఆపగానే, తన తప్పును గ్రహించి మౌనంగా నిలబడ్డున్నాడు. స్వామివారి ఎదుట అలా అహంకరించి మాట్లాడడం తప్పు అని తెలుసుకున్నాడు.

సత్యం గ్రహించగానే ఇతర భక్తులు స్వామివారిని దర్శించుకోవడానికి వీలుగా పక్కకు తప్పుకున్నాడు.తల్లి కంటే అధికంగా కరుణను కురిపించే స్వామివారు, తప్పు గ్రహించిన ఆ ధనవంతుడిని పిలిచి, దగ్గరగా కూర్చోబెట్టుకుని మాట్లాడి ప్రసాదం ఇచ్చి పంపారు. మంచి పనులు చేసినప్పుడు అహంకరించకుండా వినయంగా ఎలా ఉండాలో ఆరోజు నేర్చుకున్నాడు. భక్తితో కేవలం ఒక్క బిల్వదళాన్ని అర్పించినా చాలు, పరమేశ్వరుడైన పరమాచార్య స్వామివారు ప్రేమతో స్వీకరిస్తారు.

పెరుమాళ్ళ వెంకట సురేంద్ర (రుద్రవరం ప్రతినిధి)

# కమిషనర్ ని కలిసిన ప్రొద్దుటూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఇర్ఫాన్ బాషా



ప్రొద్దుటూరు ఆగస్టు 6 పల్లె వెలుగు ప్రొద్దుటూరు శివాలయం సెంటర్ నుండి కొసెట్టి స్కూల్ వరకు ఉన్న ఫ్లాట్ ఫార్మ్ పై మ్యాన్ హోల్స్ ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు పూడికలు తీయించాలని, వర్షపునీరు రోడ్లపై నిలవకుండా చేయాలని అందుకు తగిన ప్రణాళిక రచించి ప్రజలకు అసౌకర్యం కలగకుండా చూడాలని కోరారు. 13వ వార్డులోని పలు అభివృద్ధి పనులు చేపట్టాలని కమిషనర్ గారికి వినతి పత్రాలు ఇచ్చారు.

# హిందూ ఆలయాల వద్ద హలాల్ వద్దు, ముర్దాల్ ముద్దు.





కేసముద్రం, ఆగస్టు 06(పల్లె వెలుగు శ్రావణ మాసం బోనాల పండుగ సందర్భంగా హలాల్ నిషేధం ఫ్లెక్సీని విశ్వ హిందూ పరిషత్, హిందూ ధర్మ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విశ్వ హిందూ పరిషత్ అధ్యక్షుడు కంచ సురేందర్ మాట్లాడుతూ హలాల్ అనేది హిందూ సాంప్రదాయం కాదని, హిందూ సంప్రదాయం ప్రకారం జట్కా లేక ముర్దాల్ పద్ధతి పాటించాలని హిందూ బంధువులకు విజ్ఞప్తి చేశారు. హలాల్ చేసి అమ్మవారికి మొక్కడం మహా పాపమని, కావున హిందూ బంధువులు అందరూ హిందూ సంప్రదాయం, ధర్మాన్ని కాపాడుకొని, భవిష్యత్ తరాలకు హిందూ సంప్రదాయం, ధర్మాన్ని అనుసరించే విధంగా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో విశ్వ హిందూ పరిషత్ అధ్యక్షుడు కంచ సురేందర్, ఉపాధ్యక్షుడు పడిదాల కరుణాకర్ రావు, ముత్యాలమ్మ ఆలయ కమిటీ అధ్యక్షుడు జాటోత్ హరి నాయక్, మాజీ ఉప సర్పంచ్ గుగులోత్ భద్రు నాయక్, కార్యదర్శి గుండు దామోదర్, సహ కార్యదర్శి మధుకర్, బోగోజు నాగేశ్వర చారి, బోగోజు వేణుగోపాల్ చారి, ఉప్పునూతుల రమేష్, గాంతి వెంకట్ రెడ్డి, గొల్లపల్లి రాజేష్, గొట్టం లక్ష్మణ్, విజయలక్ష్మి ఇండస్ట్రీస్ అధినేత సంకెపెల్లి జనార్దన్, మాజీ వార్డ్ సభ్యులు రడం శ్రీను, మాజీ సర్పంచ్ ఎన్నమాల ప్రభాకర్, కదిర శ్రీనివాస్, రడం సురేందర్, కీర్తి సారయ్య, చిట్ల సంపత్, శావరపు రాము, దురేష్ రజక సంఘం అధ్యక్షులు బండి వెంకన్న, కొలిపాక బాబు, కాంపాటి వసంత్, విశ్వహిందూ పరిషత్ కేసముద్రం శాఖ మెంబర్ గుండు దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ సాగుకు ప్రాధాన్యం ఇవ్వాలి

## రైతులతో మాట్లాడుతున్న కలెక్టర్ విజయేందిర బోయి

### - ప్రభుత్వ రాయితీలు సద్వినియోగం చేసుకోవాలి

### - కలెక్టర్ విజయేందిర బోయి

రైతులు ఆయిల్ పామ్ సాగుకు ప్రాధాన్యం ఇవ్వా.. ఆర్థికంగా బలోపేతం కావాలని కలెక్టర్ విజయేందిర బోయి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని తాటిపర్తిలో రైతులు సాగు చేస్తున్న ఆయిల్‌పామ్ తోటలను పరిశీలించారు. ఆదే గ్రామానికి చెందిన మహిళా రైతు మంజుల ఐదెకరాల్లో సాగు చేసిన ఆయిల్‌పామ్ తోటను పరిశీలించి, మాట్లాడారు. ఇప్పటి వరకు 29 మెట్రిక్ టన్నుల ఆయిల్ పామ్ గెలలను కోసి విక్రయించగా, రూ.4.32 లక్షల ఆదాయం వచ్చిందని మహిళా రైతు కలెక్టర్‌కు వివరించారు. ఈ ఆయిల్ గెలలను ప్రీయూనిట్ కంపెని వారు ప్రభుత్వం నిర్దేశించిన ధరకు రైతుల వద్ద కొనుగోలు చేసి సత్వరమే డబ్బులు అందిస్తారని కలెక్టర్ అన్నారు. అక్కడికి వచ్చిన హస్నాపూర్ గ్రామానికి చెందిన ఆయిల్ పామ్ తోటలను సాగు చేస్తున్న రైతులు శేఖర్‌రెడ్డి, నర్సిహారెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డితో కలెక్టర్ మాట్లాడారు. అదే గ్రామానికి చెందిన రైతు ఎగ్గని నర్సిములు 25 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు చేస్తున్నట్లుగా కలెక్టర్‌కు వివరించారు. అక్కడి నుంచి కొత్తమొల్గర గ్రామ శివారులో రైతు చింతకాయల రాములు తోటను కలెక్టర్ సందర్శించారు. ఆయిల్ పామ్ తోటలను సాగు చేయడానికి ప్రభుత్వం రూ.50 వేలు అందించడం జరుగుతుందన్నారు. 4 సంవత్సరాల పాటు మొక్కల పెంపకానికి రూ.11 వేలు, డ్రిప్ పరికరాలకు రూ.21 వేలు, మెయిటెన్స్ కోసం ఎకరాకు రూ.16.800 అందిస్తుందని కలెక్టర్ రైతులకు వివరించారు. జిల్లా వ్యాప్తంగా 4298 ఎకరాల్లో రైతులు ఆయిల్ పామ్ సాగు చేస్తున్నారన్నారు. ఆయితే జిల్లా వ్యాప్తంగా 39 మంది రైతులు 255 ఎకరాల్లో దాదాపు 500 మెట్రిక్ టన్నుల ఆయిల్ పామ్ గెలలు ఉత్పత్తి అయినట్లుగా జిల్లా ఉద్యాన శాఖ అధికారులు వేణుగోపాల్, అనిల్‌కుమార్ వివరించారు. అధికారులు స్వప్న, ప్రీయూనిట్ ఆయిల్ పామ్ కంపెని జోనల్ మేనేజర్ రాకేష్, జిల్లా మేనేజర్ బాలరాజు పాల్గొన్నారు.

**ఉదండాపూర్ నిర్వాసితులకు వసతులు కల్పించాలి**

మహబూబ్‌నగర్ కలెక్టరేట్ : ఉదండాపూర్ రిజర్వాయర్ నిర్వాసిత కుటుంబాలకు కేటాయించే ప్లాట్లలో వసతులు కల్పించాలని కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో రెవెన్యూ, ఇరిగేషన్, సర్వేల్యాండ్ రికార్డ్స్, మిషన్‌భగీరథ, సంబంధిత అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. ఉదండాపూర్ రిజర్వాయర్ కింద వల్లూర్, తుమ్మలకుంటతండా, రేగడిగడ్డతండా, చిన్నగుంటతండా, శాంతుతండా, ఒంటిగుడిసె తండా, పోలేపల్లి వ్యవసాయ క్షేత్రంలో ఇళ్లు కోల్పోయిన నిర్వాసిత కుటుంబాలకు, అవార్డు అందుకున్న వారందరికీ పునరావాసం కింద 300 గజాల స్థలం త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ప్రైమరీ హెల్త్ సెంటర్, ఇంటిగ్రేటెడ్ పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలు, వెటర్నరీ హాస్పిటల్, కమ్యూనిటీ హాల్స్, గ్రామ పంచాయతీ భవనం, పార్కులను, రోడ్లను, డ్రైనేజీలు, విద్యుత్, ఓవర్ హెడ్‌ట్యాంక్, మిషన్‌భగీరథ పైపులు వంటి మౌలిక వసతులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.



# శిథిలావస్థకు చేరిన జానంపల్లి గ్రామ పంచాయతీ భవనం

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అనంతరం గ్రామ పంచాయతీల్లో పాత జీపీ భవనాల స్థానాల్లో అన్ని హంగులతో నూతన భవనాలు ఏర్పాటు చేస్తున్నారు. కానీ మండలంలోని జానంపల్లి గ్రామ పంచాయతీ భవనం శిథిలావస్థకు చేరుకోగా, నూతన భవన నిర్మాణానికి నోచుకోలేదు. అదే విధంగా సల్మర్ పేట్ గ్రామ పంచాయతీకి స్థలం ఉండగా, నూ తన భవనం మంజూరైనప్పటికీ నిర్మాణం ఆగి పోయింది. రెండు గ్రామాల్లో గ్రామ పంచాయతీ స్థలం కొంత భాగం ఎన్‌హెచ్ 167 రోడ్డు వెడ ల్పులో పోగా, ఉన్న భవనంలో కూడా సరైన వ సతులు లేక పంచాయతీ సిబ్బంది నానా ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారు. వర్షాకాలంలో పై క ప్పు నుంచి నీరు కురవడంతో పాటు స్టోర్‌రూం కు ఉన్న మూతకు చెదలు పట్టి చెక్కలు ఊడి పోయే స్థితిలో ఉన్నాయి. ఉన్న వస్తువులకు సైతం రక్షణ లేకుండా పోయిందని గ్రామ కార్య దర్శితో పాటు గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశా రు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నూతన గ్రామ పంచాయతీ భవనాల మంజూరు చేసి, ఇబ్బందులు తొలగించాలని కోరుతున్నారు.

# నడిచే దేవుడు పరమాచార్య స్వామి

మంత్రాలయం నడిచే దేవుడు పరమాచార్య పత్రం పుష్పం ఫలం తోయమ్ చాలా పేదరాలైన ఒక వృద్ధురాలు పరమాచార్య స్వామివారిపై పరమ భక్తితో తనకున్న అత్యంత అల్పమైన ధనంతో పొదుపుగా జీవనంసాగిస్తోంది. వేదవిహితమైన పరమ ధార్మిక జీవనం గడుపుతూ, నిజమైన భక్తురాలిగా రోజులు గడుపు తోంది. ఆమె ప్రతీరోజూ పరమాచార్య స్వామివారు ఉపయోగించే స్థలాలను శుభ్రపరచి, రంగవల్లులతో అలంకరించి దీపం వెలిగించేది. ఆమె మొత్తం ఆస్తి కేవలం రెండుచీరలు అంటే. మూడవది కొనగలిగే ఆర్థిక స్థితి కూడా లేదు. స్వామివారి భక్తుడు ఒకసారి చాలా పెద్దమొత్తంలో బియ్యము, బెల్లము సమర్పించాడు. అది సరైన విధంగా ఉపయోగించాలి కదా? అందుకే స్వామివారు ఈమెను ఎంచుకున్నారు. కాంచీపురంలో ఉన్న ప్రతీ చీమలపుట్ట వద్దకు వెళ్ళి, పుట్టలో వీటిని కొద్దిగా వెయ్యమని స్వామివారు ఆజ్ఞాపించారు. ఆమె విధేయత ఎటువంటిదో అందరికీ తెలుసు. మొత్తం కాంచీపురం అంతా తిరిగి, ఎన్నో పుట్టలను వెతికి పట్టుకుని అందులోకి బియ్యము, బెల్లము వేసింది. ఇది చూడడానికి చిన్న విషయంలా కనిపించినా అన్నీ పుట్టలను కనుక్కోవడం చాలా కష్టం. మహాస్వామి వారి అనుగ్రహంతో ఈ పని పూర్తిచెయ్యగానే, స్వామివారు ఆమెకు పెద్ద వత్తుల దండ, నూనె డబ్బా ఇచ్చి దీన్ని చిన్న చిన్న దీపపు వొత్తులుగా కత్తిరించి, ప్రతీ దేవాలయానికి వెళ్ళి, నీకు ఎన్ని వీలైతే అన్నీ దీపాలను వెలిగించు. రోజూ రెండు మూడు దేవాలయాలకు వెళ్లగలితే చాలు అని ఆజ్ఞాపించారు. స్వామివారి నుండి మరొక్క ఆదేశం వచ్చింది. ఆవృద్ధురాలు వినగానేఎంతో సంతోషించింది. స్వామి వారి ఆజ్ఞానుసారం రోజూ వీలైనన్ని ఆలయాలకు వెళ్ళి కొద్దిరోజుల్లోనే ఇచ్చిన పనిని పూర్తిచేసింది. ఆవిషయం స్వామివారికి చెప్పేటప్పుడు తన ఆనందానికి అవధులు లేవు. అందరికీ తెలిసినట్టు, స్వామివారు ఏమి చేసినా దానికొక బలమైన కారణం ఉన్నట్టు, ఈవిడతో ఈపనులు చేయించడంలో కూడా ఏదో కారణం ఉండిఉంటుంది. ఒకరోజు శ్రీమఠానికి పెద్దడాబు దర్పంతో ఒక ధనిక వ్యక్తి వచ్చాడు. అతను వచ్చిన క్షణం నుండి తన సంపదను ప్రదర్శించడం, నిర్లక్ష్య ధోరణి ప్రస్ఫూటంగా కనిపిస్తున్నాయి. తన గురించి తాను గొప్పగా భావిస్తూ, సంస్కారహీనుడిగా ప్రవర్తిస్తున్నాడు. అహంకారం తొణికిసలాడుతున్న మాటలతో, నేను సహస్ర భోజనం (వెయ్యిమందికి అన్నదానం) చేసి ఇక్కడకు వచ్చాను. అంతేకాదు, లక్ష దీపాలను వెలిగించాను" అని చెప్పాడు. ఆధనవంతుని అహం కారము, గర్వము స్వామి వారికి తెలుసు. మంచి పనులు చేసి వాటి గురించి గొప్పగా చెప్పుకుంటే దాని ఫలితం ఉండదు. అటువంటి చర్యలవల్ల కలిగిన మంచి అంతా శూన్యమైపోయి, ఆ పుణ్యాన్ని పొందే అర్హతను కోల్పోతాడు. ఇదే విషయాన్ని ఈవ్యక్తి వినయంతో, భక్తిగా చెప్పివుంటే స్వామివారు చాలా సంతోషించేవారు. కానీ అతను అహంకారంతో మాట్లాడాడు. దాంతో స్వామి వారు వెంటనే విషయం మార్చాలని మాట్లాడడం మొదలుపెట్టారు. అక్కడ ఒక వృద్ధురాలు ఉంది. ఆమె కూడా లక్ష భోజనాలు చేసింది. అంతేకాక లక్షల దీపాలను కూడా వెలిగించింది అని ఆధనికునికి చెప్పారు స్వామివారు. తను చెప్పిన విషయం స్వామివారు ఏమీ వినకుండానే అలాంటి పనులు చేసిన ఒక వృద్ధురాలు గురించి చెబుతున్నారు స్వామివారు అని ధనవంతుడు ఆలోచనలో పడ్డాడు. అంతేకాక ఆమె తనకంటే ధంవంతురాలెమో అని కూడా ఆలోచన చేస్తున్నాడు. ఆమె గురించి ఇంకాస్త తెలుసుకోవాలన్న కుతూహలం కూడా హెచ్చింది. అప్పుడు స్వామివారు ఇతని ఆలోచనలను తెలుసుకుని ఆమెను అక్కడకు పిలిపించారు. అంతటి పుణ్యకార్యాలు చేసిన వ్యక్తి ఈవిడే అని ఆమె గురించి చెప్పారు స్వామివారు. చిరిగిన చీరలో ఉన్న ఆ వృద్ధురాలిని చూసి ఆ ధనవంతుడు నిశ్చేష్టుడయ్యాడు. నుదుటన పెట్టుకున్న తెల్లని వీభూతి రేఖలు ఆమె నిర్మలమైన స్వచ్ఛమైన మనస్సుకు సంకేతంలా ఉన్నాయి. తరువాత స్వామివారు మాట్లాడటం ఆరంబించారు. భగవంతుడు అన్నీ జీవరాశుల లోనూ ఉన్నాడు. బ్రహ్మ నుండి చీమ దాకా అన్నిటిలో పరమాత్మ ఉన్నాడు. మనుషుల్లో కూడా ఉన్నాడు. నువు వెయ్యి మందికి అన్నం పెట్టావు. కానీ ఈవృద్ధురాలు ఎన్నో లక్షల ప్రాణుల ఆకలి తీర్చింది. ఒక దేవాలయంలో లక్షదీపాలను వెలిగించడానికి కావాల్సిన సంభారాలు



ఇచ్చావెమో నువ్వు. కానీ ఈమె ఎంతో భక్తి, విధేయతతో ఎన్నో దేవాలయాలకు వెళ్ళి, స్వయంగా ప్రమిదలను తెచ్చి, నూనె పోసి, వత్తి పెట్టి, తన చేతులతో దీపాలను వెలిగించింది. స్వామివారు చెప్పడం ఆపగానే, తన తప్పును గ్రహించి మౌనంగా నిలబడున్నాడు. స్వామివారి ఎదుట అలా అహంకరించి మాట్లాడడం తప్పు అని తెలుసుకున్నాడు. సత్యం గ్రహించగానే ఇతర భక్తులు స్వామివారిని దర్శించు కోవడానికి వీలుగా పక్కకు తప్పుకున్నాడు. తల్లి కంటే అధికంగా కరుణను కురిపించే స్వామివారు, తప్పు గ్రహించిన ఆ ధనవంతుడిని పిలిచి, దగ్గరగా కూర్చో బెట్టుకుని మాట్లాడి ప్రాసాదం ఇచ్చి పంపారు. మంచి పనులు చేసినప్పుడు అహంకరించ కుండా వినయంగా ఎలా ఉండాలో ఆరోజు ఆయన నేర్చుకున్నాడు. అవును భక్తితో కేవలం ఒక్క బిల్వ దళాన్ని అర్పించినా చాలు, పరమేశ్వరుడైన పరమాచార్య స్వామివారు ప్రేమతో స్వీకరిస్తారు.

## ప్రభుత్వ పథకాలపై సీఎం బొమ్మలు, పార్టీ గుర్తులు ఉండొచ్చు... మద్రాస్ హైకోర్టు తీర్పును కొట్టివేసిన సుప్రీంకోర్టు

రాజకీయ యుద్ధాలు కోర్టుల్లో కాదు, ప్రజల మధ్యే జరగాలని సుప్రీంకోర్టు సంచలన వ్యాఖ్యలు చేసింది. ప్రభుత్వ సంక్షేమ పథకాలకు జీవించి ఉన్న రాజకీయ నాయకులు, మాజీ ముఖ్యమంత్రులు లేదా పార్టీల సైద్ధాంతిక నాయకుల పేర్లు, ఫోటోలు, చిహ్నాలు వాడరాదంటూ మద్రాస్ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను సర్వోన్నత న్యాయస్థానం బుధవారం కొట్టివేసింది. ఈ తీర్పుతో తమిళనాడులోని డీఎంకే ప్రభుత్వానికి భారీ ఊరట లభించింది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) బి.ఆర్. గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ కేసును విచారించింది. తమిళనాడు ప్రభుత్వం దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్‌ను అనుమతించింది. మద్రాస్ హైకోర్టులో ఈ వ్యాజ్యాన్ని దాఖలు చేసిన ఏఐఏడీఎంకే ఎంపీ సి.వి. షణ్ముగంపై తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. ఆయన పిటిషన్‌ను కొట్టివేయడమే కాకుండా, రూ. 10 లక్షల జరిమానా విధించింది.రాజకీయ నాయకుల పేర్లతో పథకాలు ప్రవేశపెట్టడం దేశవ్యాప్తంగా సర్వసాధారణంగా జరుగుతున్న విషయమని ధర్మాసనం అభిప్రాయపడింది. "అన్ని రాజకీయ పార్టీల నాయకుల పేర్లతో పథకాలు అమలులో ఉన్నప్పుడు, పిటిషనర్ కేవలం ఒకే పార్టీని, ఒకే నాయకుడిని లక్ష్యంగా చేసుకోవడం వెనుక ఉద్దేశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ప్రజాధనం దుర్వినియోగంపై నిజంగా ఆందోళన ఉంటే, అన్ని పథకాలపైనా పిటిషన్ వేయాల్సింది" అని కోర్టు పేర్కొంది. షణ్ముగం దాఖలు చేసిన ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్) చట్ట ప్రకారం చెల్లదని, ఇది న్యాయ ప్రక్రియను దుర్వినియోగం చేయడమేనని ధర్మాసనం స్పష్టం చేసింది. ముఖ్యమంత్రి స్టాలిన్ పేరుతో ఉన్న 'ఉంగళుదన్ స్టాలిన్' (మీ స్టాలిన్) పథకాన్ని సవాల్ చేస్తూ ఏఐఏడీఎంకే ఎంపీ షణ్ముగం మొదట కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. ఆ తర్వాత కేవలం మూడు రోజులకే మద్రాస్ హైకోర్టులో పిల్ దాఖలు చేశారు. దీనిపై విచారణ జరిపిన మద్రాస్ హైకోర్టు, జూలై 31న ప్రభుత్వ పథకాలకు రాజకీయ నాయకుల పేర్లు, ఫోటోలు వాడరాదని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉత్తర్వులను డీఎంకే ప్రభుత్వం సుప్రీంకోర్టులో సవాల్ చేయగా, తాజాగా అనుకూల తీర్పు వెలువడింది.

## లిక్కర్ స్కాం సొమ్ముతో హీరోయిన్లతో కలిసి ఫ్లైట్లలో తిరిగారు: ఆనం వెంకటరమణారెడ్డి

గత వైసీపీ ప్రభుత్వ హయాంలో భారీ లిక్కర్ స్కామ్ జరిగిందని, ఆ కుంభకోణం ద్వారా వచ్చిన డబ్బుతో ఆ పార్టీ నేతలు విలాసవంతమైన జీవితం గడిపారని టీడీపీ అధికార ప్రతినిధి ఆనం వెంకటరమణారెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. గొట్టిపాటి వెంకటేశ్ నాయుడు అనే వ్యక్తి స్కామ్ సొమ్ముతో హీరోయిన్లతో కలిసి ప్రత్యేక విమానాల్లో జల్సాలు చేశారని ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, వైసీపీ నేతలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.ఈ సందర్భంగా ఆనం మాట్లాడుతూ, లిక్కర్ స్కామ్‌లో కీలక పాత్ర పోషించిన వ్యక్తులంతా మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి బంధువులు, సన్నిహితులేనని ఆరోపించారు. "రాజకాశిరెడ్డి ఎవరో తెలియదని, ఆయన వైఎస్ సుజాతారెడ్డికి అల్లుడు కాదని జగన్ చెప్పగలరా? రాజకాశిరెడ్డి, ముప్పిడి అవినాష్ రెడ్డి బంధువులు కాదా? చంద్రగిరికి చెందిన చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, మిథున్ రెడ్డి వంటి వారితో తమకు ఎలాంటి సంబంధం లేదని జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించే ధైర్యం ఉందా?" అని ఆనం సవాల్ విసిరారు. వైసీపీ నేతలను ఈ విషయంపై ప్రశ్నిస్తే, తమకు ఏమీ తెలియదని, స్కామే జరగలేదని చెప్పడం వారి ద్వంద్వ వైఖరికి నిదర్శనమని విమర్శించారు.ఈ మొత్తం లిక్కర్ స్కామ్‌కు సూత్రధారి, కింగ్‌పిన్ వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డేనని ఆనం వెంకటరమణారెడ్డి ఆరోపించారు. జగన్‌మోహన్‌రెడ్డికి అత్యంత సన్నిహితుడైన విజయసాయిరెడ్డే ఈ వ్యవహారాన్ని ముందుండి నడిపించారని అన్నారు. "ఆ పొట్టోడిని నమ్మొద్దని, నమ్మితే సంకనాకిపోతారని నేను ముందే చెప్పాను" అంటూ తన పాత వ్యాఖ్యలను గుర్తుచేశారు. ఇటీవల విజయసాయిరెడ్డి మాట్లాడుతూ, "లిక్కర్ స్కామ్ జరిగింది కానీ, తనకు సంబంధం లేదు" అని చెప్పడాన్ని ఆనం ప్రస్తావించారు. పార్టీలో కీలక నేతగా, వైజాగ్ ఇన్‌ఛార్జ్‌గా పనిచేసిన వ్యక్తి అలా చెప్పడాన్ని ఎలా అర్థం చేసుకోవాలని ప్రశ్నించారు.విజయసాయిరెడ్డి స్కామ్ జరిగిందని ఒప్పుకున్నారంటే, వైసీపీ ప్రభుత్వంలోని ప్రతి నాయకుడికీ అందులో భాగం ఉన్నట్లేనని ఆయన స్పష్టం చేశారు. తమ ప్రభుత్వంలో తప్పు చేస్తే దండించడానికి చంద్రబాబు నాయుడు అనే హెడ్ మాస్టర్ బెత్తం పట్టుకుని ఉంటారని, అందుకే తాము తప్పులు చేయలేమని ఆనం అన్నారు. కానీ, వైసీపీ నేతలు మాత్రం ప్రజల సొమ్ముతో రాజభోగాలు అనుభవించారని మండిపడ్డారు. ప్రజలు ఎన్నికల్లో తిరస్కరించినా వైసీపీ నేతలు ఇంకా అబద్ధాలు చెబుతున్నారని, మాట్లాడే ముందు ఒక్కసారి మనస్సాక్షిని ప్రశ్నించుకోవాలని హితవు పలికారు. గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రిగా ఉన్నందున ఈ ఆరోపణలన్నింటికీ జగన్‌మోహన్‌రెడ్డి సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఉందని ఆనం వెంకటరమణారెడ్డి డిమాండ్ చేశారు.




## ద్విచక్ర వాహన ప్రమాద బాధితులను పరామర్శించిన: మాజీ ఎమ్మెల్సీ గుండుమల

అమరాపురం పల్లె వెలుగు న్యూస్ ఆగస్టు 06: మండలంలో ఎర్రగుంటపల్లి గ్రామం నందు మాజీ ఎంపీటీసీ రాజు మరియు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు నిద్ర గట్ట అలుగుండే గౌడ్ లను బుధవారం మాజీ ఎమ్మెల్సీ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు గుండుమల తిప్పే స్వామి పరామర్శించారు. టిడిపి మండల కన్వీనర్ దేవగానపల్లి క ృష?మూర్తి, మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు మరియు స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు సర్పంచ్ లోకేష్ ,మాజీ సర్పంచ్ హనుమంతరాయ, సన్న రంగప్ప మరియు హేమావతి పంచాయితీ సీనియర్ నాయకులు కుమారస్వామి , గొల్ల మారనపల్లి రామచంద్రప్ప, పంచాయితీ టిడిపి అధ్యక్షుడు తిప్పజ్జ ,మండల క్లస్టర్ కన్వీనర్ క ృష?మూర్తి, ఎంపీటీసీ ఓంకార్ స్వామి తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా ఇటీవల ద్విచక్ర వాహన రోడ్డు ప్రమాదంలో గాయాలపాలైన వార్త దినపత్రిక రిపోర్టర్ శివాచారి మరియు అతని కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పరామర్శించారు. ప్రమాదం జరిగిన విషయంపై ఆరా తీశారు. తలకు హెల్మెట్ ధరించడం ద్వారా భారీ ప్రమాదం తప్పిందని విధిగా ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని, దీని ద్వారా మీతో పాటు మీ కుటుంబాలు కూడా క్షేమంగా ఉంటారని మాజీ ఎమ్మెల్సీ టిడిపి శ్రేణులకు సూచించారు. ఈ కార్యక్రమం నందు టిడిపి మండల కన్వీనర్ క ృష?మూర్తి, మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు, క్లస్టర్ మండల కన్వీనర్ నవీన్ కుమార్, సీనియర్ టిడిపి నాయకులు నాగోనపల్లి మంజునాథ్, డీలర్ నాగరాజు, శ్రీనివాస్, రఘు, మల్లికార్జున, డీలర్ రమేష్, పంచాయతీ కన్వీనర్ నాగరాజ్, ఉప్పార్లపల్లి శివకుమార్, డీలర్ల సంఘం ఉపాధ్యక్షుడు స్టూడియో హనుమంతు, బిజెపి నాయకుడు సిహెచ్ హనుమంతరాయప్ప , మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు విరుపాక్ష,



చంద్రశేఖర్ గుప్త, యూనిట్ ఇన్చార్జిలు రామాంజనేయులు, మాజీ ఎంపీటీసీ లింగరాజు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు చెన్నప్ప, మాజీ సర్పంచ్ సేకనప్ప, సిద్దేష్, ఉపాధి హామీ టెక్నికల్ ఈరన్న, వెంకటప్ప,ఫీల్డ్ అసిస్టెంట్లు చంద్రశేఖర్, ప్రదీప్ రెడ్డి, మంజు, గౌడ రంగప్ప, నాగరాజు, ఎర్రగుంటప్ప తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన సంస్కృతికి ప్రతీక తీజ్ పండుగ. తీజ్ ఉత్సవాల్లో పాల్గొన్న గంట సంజీవరెడ్డి.



కేసముద్రం, ఆగస్టు 06(పల్లె వెలుగు తీజ్ పండుగ గిరిజన సంస్కృతికి, సంప్రదాయానికి ప్రతీక అని కేసముద్రం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి అన్నారు. బుధవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కల్వలలో ఇంచార్జ్ ప్రధాన ఉపాధ్యాయులు రాచకొండ ఏకాంబరం అధ్యక్షతన నిర్వహించిన తీజ్ పండుగ ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. తీజ్ పండుగను ప్రతి సంవత్సరం శ్రావణమాసంలో గిరిజన మహిళలు సాంప్రదాయంగా జరుపుకుంటారని, పాఠశాలలో కూడా సంస్క ృతి సాంప్రదాయాలను పెంపొందించడానికి ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గండి శ్రీను, బాలక ృషా?రెడ్డి, శేఖర్ రెడ్డి, ఉపాధ్యాయ బ ృందం, బేతి సత్యనారాయణ, టి.సదానందం, వి.నాగేందర్, ఆర్.బిక్షపతి, ఎం.యాకాంబరం, బి.రాజేంద్ర చారి, బి.బాలశౌ రెడ్డి, కే.రాములు, ఏం.శ్రీనివాస్ కే.పార్వతి, ఎండి జుబేర్ అలీ, వి.రాము, ఫిజికల్ డైరెక్టర్ కొప్పుల శంకర్, జి నాగరాజు, ఏ.లింగయ్య, రాధా, సిఆర్పి ఉదయ్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.




## నామాట ధిక్కరిస్తే నిన్ను నీకుటుంబాన్ని నాశనం చేస్తాను.

మంత్రాలయం ఆగష్టు06 (పల్లె వెలుగు ప్రతినిధి) నామాట ధిక్కరించి , ఒక్క అడుగు ముందుకు వేసినా నిన్ను , నీకుటుంబాన్ని సర్వ నాశనం చేసేస్తాను. అని భయంకరమైన స్వరంతో గంభీరమైన మాటలు వినిపించగానే షన్నుగుండె ఆగినంత పనైంది. ఆరోజు నాగపంచమి . తన తండ్రి వెంకటపతి చెప్పిన విధంగా నాగదేవతకి పూజ చేసి ఉపవాస దీక్ష తీసుకుని, పుట్టలో పాలు పోసి కాలేజీకి వెళ్ళింది షన్ను .ఆమె ఢిల్లీ లోని ఎయిమ్స్ మెడికల్ కాలేజీలో ఏం. బి . బీఎస్ చదువుతోంది. షన్ను డిసెక్షన్ ల్యాబ్ లోకి అడుగు పెట్టబోయి, ఉపవాస దీక్షలో ఉండి , శవాన్ని ముట్టుకుంటే నాగమ్మకి కోపం వస్తుందన్న భయంతో ఆగిపోయింది . అది గమనించిన అనాటమి ప్రొఫెసర్ వాట్ హప్పెన్డ్ షన్ను . త్వరగా రా క్లాస్ స్టార్ట్ అవుతోంది అని తొందర పెట్టడంతో షన్ను అడుగు ముందుకు వేయబోయింది . అంతలోనే ఒకపది అడుగుల తెల్లని పాము షన్ను అడుగు ఆల్యాబ్ లో పడనివ్వకుండా అడ్డు నిలబడిపోయింది . ఒక్క అడుగు ముందుకు వేసినా నీ వంశాన్నే నాశనం చేస్తాను అంటున్న ఆ గంభీర మైన స్వరానికి షన్ను గుండె వేగంగా కొట్టుకుంది. భయంతో ఏడుస్తూ పరుగున తన గదిలోకి వచ్చి పడింది . నేనేం పాపం చేశాను నాగమ్మా ? నన్ను ఎందుకు ఇలా వేధిస్తున్నావు..? అని ఏడుస్తూనే తండ్రి వెంకటపతికి ఫోన్ చేసి, నన్ను ఎందుకు నాన్న ఆపాము ఇలా హింసిస్తోంది?అంటూ క్లాస్ లో జరిగినది అంతా చెప్పింది .మీరు చెప్పారన్న గౌరవంతో ఆనాగమ్మకి పూజలు చేస్తూ ఉన్నాను. కానీ ఆమెదేవత కాదు నాన్న, నిలువెల్లా విషయం కక్కే సర్పం మాత్రమే. నేను ఇకనాగమ్మ పూజలు చేయను. ఆమె ఆగ్రహించి నన్ను కాటేస్తుందా? చస్తే చస్తాను అంటున్న షన్ను మాటలకి అప్పటి వరకు మౌనంగా ఉన్న ఆమెతండ్రి ఒక్కసారిగా షన్ను ఇక చాలు అని గట్టిగా అరిచారు. ఛస్తే చస్తాను అంటున్నావే ఆచావు ఎంత భయంకరంగా ఉంటుందో నీకు తెలుసా? మన ఇంట్లో పుట్టిన ఏ ఆడపిల్లా 23 ఏళ్ల కన్నా బ్రతకలేదు. కనీసం నిన్నయినా కాపాడుకోవాలని నీచిన్నతనం నుండే నీచేత నాగమ్మ పూజలు చేయిస్తున్నాం అంటున్న తండ్రి మాటలకి ఏమంటున్నారు నాన్న ? మనఇంటి ఆడపిల్లలనే ఆమె ఎందుకు బలితీసుకుంటుంది?అని బాధగా అడిగింది షన్ను మనది నాగమ్మ చేత శపించ బడిన వంశం తల్లి. మన పూర్వీకులు నాగమ్మని ఆరాధించేవారు. మన ఇంట్లో ఆడబిడ్డ కలగనేలేదు. మాఇంట్లో ఆడబిడ్డ పుట్టాలి తల్లి అని మన పూర్వీకులు మొక్కితే ఆతల్లి చలువ వలన మన వంశంలో ఒక ఆడబిడ్డ జన్మించింది ఆమె నాగమ్మ వరం వల్ల పుట్టింది అన్నదానికి సాక్ష్యంగా ఆఅమ్మాయి కళ్ళు పాము కళ్ల లాగా ఉండేవి. జుట్టు, గోళ్ళు అన్నీ పాములా ఉండేవి. ఆమె రక్తంలో విషం ఉందని



అందరూ నమ్మేవారు . పాము లక్షణాలతో మనుషుల మధ్య తిరుగుతున్న ఆ అమ్మాయి ఎప్పటికైనా మనుషులకి ప్రమాదమే అని భావించి మన గ్రామస్తులు ఆమె పట్ల చేసిన ఒక అక ృత్యం మన వంశానికి శాపంగా మారింది తల్లి అంటూ తన తండ్రి చెప్పిన మాటలకి షన్ను వెన్నులో వణుకు మొదలైంది గ్రామస్తులు చేసిన అక ృత్యం ఏమిటి ? నాగమ్మ పెట్టిన శాపం ఏమిటి ? షన్ను ఆశాపాన్ని తప్పించుకుంటుందా..? లేక బలైపోతుందా....?తెలుసుకోవాలంటే అది ప్రశ్నార్థకమే?

## కౌంటర్ దాఖలు చేయడంలో జాప్యం... ఈడీకి జరిమానా వడ్డించిన మద్రాస్ హైకోర్టు

కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయడంలో పదేపదే జాప్యం చేస్తున్న ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) తీరుపై మద్రాసు హైకోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. ఈడీకి రూ. 30,000 జరిమానా విధిస్తూ బుధవారం కీలక ఆదేశాలు జారీ చేసింది. మరింత గడువు కావాలంటే జరిమానా చెల్లించి తీరాల్సిందేనని స్పష్టం చేసింది. సినీ నిర్మాత ఆకాశ్ భాస్కరన్, వ్యాపారవేత్త విక్రమ్ రవీంద్రన్‌లకు చెందిన నివాస, కార్యాలయ ప్రాంగణాల్లో ఈడీ సోదాలు నిర్వహించి, వాటిని సీల్ చేసింది. తాము లేనప్పుడు, ఎలాంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండా ఈ చర్యలు చేపట్టారని ఆరోపిస్తూ వారు హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్లపై విచారణ సందర్భంగా కౌంటర్ దాఖలు చేయడానికి ఈడీ పలుమార్లు గడువు కోరింది.

జస్టిస్ ఎం.ఎస్. రమేశ్, జస్టిస్ వి. లక్ష్మీనారాయణన్‌లతో కూడిన ధర్మాసనం బుధవారం ఈ పిటిషన్లపై విచారణ చేపట్టింది. గతంలోనే 'చివరి అవకాశం'గా గడువు ఇచ్చామని ఈ సందర్భంగా కోర్టు గుర్తుచేసింది. అయినప్పటికీ, ఈడీ ప్రత్యేక ప్రాసిక్యూటర్ ఎన్. రమేశ్ మరోసారి గడువు పొడిగించాలని కోరారు. అధికారుల బదిలీల కారణంగా కేసును కొత్త అధికారులు స్వీకరించారని, సమగ్రమైన కౌంటర్ దాఖలు చేయడానికి సమయం కావాలని విన్నవించారు. దీనిపై స్పందించిన ధర్మాసనం, జరిమానాతో కూడిన షరతుపై మాత్రమే గడువు ఇస్తామని స్పష్టం చేసింది. ఒక్కో పిటిషన్‌కు రూ. 10,000 చొప్పున మొత్తం మూడు పిటిషన్లకు కలిపి రూ. 30,000 జరిమానా విధించింది. ఆ మొత్తాన్ని చెల్లించిన తర్వాతే కౌంటర్ దాఖలు చేయాలని తేల్చిచెప్పింది. కౌంటర్లు వేసేందుకు ఈడీకి రెండు వారాల సమయం మంజూరు చేసింది. తమిళనాడు స్టేట్ మార్కెటింగ్ కార్పొరేషన్ (టాస్మాక్) అవినీతి కేసుతో తమకు ఎలాంటి సంబంధం లేదని పిటిషనర్లు వాదిస్తున్నారు. టాస్మాక్ ఎండీ మొబైల్ ఫోన్‌లో తమ ఫోన్ నంబర్లు సేవ్ చేసి ఉండటమే ఏకైక కారణంగా ఈడీ చూపిస్తోందని తెలిపారు. ఆయనతో ఫోన్ కాల్స్ మాట్లాడినట్లుగానీ, వాట్సాప్ సందేశాలు పంపినట్లుగానీ ఎలాంటి ఆధారాలు లేవని స్పష్టం చేశారు. గతంలో ఈ కేసును విచారించిన కోర్టు, ఈడీ సమర్పించిన ఆధారాలను పరిశీలించి... సోదాలకు అధికారం ఇచ్చిన నేపథ్యంలో పరిధిని మీరినట్లు ఉందని వ్యాఖ్యానించింది. పిటిషనర్లకు వ్యతిరేకంగా ఎలాంటి బలమైన సమాచారం లేదని పేర్కొంటూ ఈడీ చర్యలపై స్టే విధించిన విషయం తెలిసిందే.



# ఫ్యాన్ గుర్తుకు ఓటెయ్యండి...

## ఇరగం రెడ్డి సుబ్బారెడ్డిని భారీ మెజార్టీ తో గెలిపించండి..



ఒంటిమిట్ట పల్లె వెలుగు ఆగస్టు 6 ఒంటిమిట్ట జెడ్పీటీసీ ఉపఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. ఈ నేపథ్యంలో లివైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సుబ్బారెడ్డి మద్దతుగా పార్టీ నేతలు ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహించారు ఒంటిమిట్ట టౌన్ లో జరిగిన ప్రచార కార్యక్రమాల్లో పాల్గొన యం.పి, రాజ్యసభ మరియు తిరుపతి పార్లమెంట్ పరిధి పరిశీలకులు మేడా రఘునాథ్ రెడ్డి, కడప నగర జిల్లా అధ్యక్షుడు పి. రవీంద్రనాథ్ రెడ్డి, వైఎస్ఆర్సీపీ రాష్ట ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి, లక్కిరెడ్డిపల్లి మాజీ శాసన సభ్యులు వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డెప్పగారి. రమేష్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్సీ రామచంద్ర రెడ్డి, నందలూరు ఎం.పీ.పీ, మేడా విజయ భాస్కర్ రెడ్డి, రాజంపేట మున్సిపల్ చైర్మన్ పోల శ్రీనివాస్ రెడ్డి, మరియు మాజీ సోషల్ వెలేరే బోర్డ్ చైర్మన్ పులి సునీల్ కుమార్, డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి,పాక సురేష్, రాష్ట్ర యూత్ ఉప అధ్యక్షుడు షఫీ, రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి ఏ కుల రాజేశ్వరి రెడ్డి, ఇంటింటికి తిరుగుతూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఇరగంరెడ్డి సుబ్బారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట మండలంలోని వైసిపి మండల అధ్యక్షులు శివారెడ్డి, రాజంపేట నియోజకవర్గం అధ్యక్షులు ఓబుల్ రెడ్డి, శివ నారాయణ, లక్ష్మీనారాయణ సిద్ధవటం మండల ఉపాధ్యక్షులు శ్రీనివాసులు రెడ్డి, నిమ్మకాయల ప్రసాద్ రెడ్డి, మేకపాటి కిషోర్ రెడ్డి, మేకపాటి సుబ్బారెడ్డి, శ్రీనివాసరెడ్డి, పల్లె సుబ్బరామిరెడ్డి, నాగార్జున రాజు, దసరామిరెడ్డి, మురళి, రామ సుబ్బారెడ్డి, బ్రహ్మారెడ్డి, అబ్బులు, వెంకటేశ్వర్ రెడ్డి ప్రజా ప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు..

## నరవకాటి పల్లెలో వైసిపి ముమ్మర ఎన్నికల ప్రచారం



ఒంటిమిట్ట పల్లె వెలుగు ఆగస్టు 6 ఒంటిమిట్ట జెడ్పీటీసీ ఉపఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. ఈ నేపథ్యంలో లివైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సుబ్బారెడ్డి మద్దతుగా పార్టీ నేతలు ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహించారు నరవకాటి పల్లెలో లో జరిగిన ప్రచార కార్యక్రమాల్లో పాల్గొన యం.పి, రాజ్యసభ మరియు తిరుపతి పార్లమెంట్ పరిధి పరిశీలకులు మేడా రఘునాథ్ రెడ్డి, విజయ్ భాస్కర్ రెడ్డి ఇంటింటికి తిరుగుతూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఇరగంరెడ్డి సుబ్బారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట మండలంలోని వైసిపి మండల అధ్యక్షులు శివారెడ్డి, మేకపాటి కిషోర్ రెడ్డి, మేకపాటి సుబ్బారెడ్డి, శ్రీనివాసరెడ్డి, పల్లె సుబ్బరామిరెడ్డి, నాగార్జున రాజు, దసరామిరెడ్డి, మురళి, రామ సుబ్బారెడ్డి, బ్రహ్మారెడ్డి, అబ్బులు, వెంకటేశ్వర్ రెడ్డి ప్రజా ప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు..

## శ్రీ సాక్షిగణపతిస్వామికి విశేష అభిషేకం



శ్రీశైల దేవస్థానం, శ్రీశైలం ఆగస్టు 06 పల్లె వెలుగు లోక కల్యాణం కోసం దేవస్థానం ఈ రోజు (06.08.2025) ఉదయం సాక్షిగణపతిస్వామి వారికి విశేష అభిషేకాన్ని నిర్వహించింది. కాగా ప్రతి బుధవారం, సంకటహరచవితిరోజులు మరియు పౌర?మిరోజులలో శ్రీసాక్షిగణపతి వారికి ఈ విశేష అభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానం సేవగా (సర్కారి సేవగా) నిర్వహించబడుతున్నాయి. ఈ ఉదయం సాక్షిగణపతి స్వామివారికి పంచామ ృతాలతోనూ, పలుపలోద ్కాలతోనూ, హరిద్రోదకం, గంధోదకం, పుష్పోదకం, కలశోదకం, శు ద్ధజలంతో అభిషేకం నిర్వహించబడింది. తరువాత స్వామివారికి విశేషపుష్పార్చన, నివేదన కార్యక్రమాలు జరిపించ బడ్డాయి. వైదిక సంప్రదాయా లలో గణపతి అభిషేకానికి ఎంతో ప్రాముఖ్యం ఉంది. ఈ గణపతి అభిషేకం వలన అనుకున్న పనులలో ఆటంకాలు తొలగి విజయం లభిస్తుందని చెప్పబడుతోంది. అలాగే కోరిన కోరికలు నెరవేరుతాయని, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు కలుగుతాయని, ముఖ్యంగా విద్యార్థులలో ఆలోచనా శక్తి పెరిగి విద్య బాగా వస్తుందని చెప్పబడుతోంది. కాగా శ్రీశైలక్షేత్ర పరివార ఆలయాలలో సాక్షిగణపతి ఆలయానికి ఎంతో విశిష్టత ఉంది. భక్తులు శ్రీశైల మహాక్షేత్రాన్ని సందర్శించినట్లుగా కైలాసంలో పరమేశ్వరుని వద్ద ఈ స్వామి సాక్ష్యం చెబుతాడని ప్రసిద్ధి. అందుకే ఈ స్వామి సాక్షిగణపతిగా పేరొందాడు. చక్కని నల్లరాతితో మలచబడిన ఈ స్వామి ఒకచేతిలో కలం, మరోచేతిలో పుస్తకాన్ని ధరించి భక్తుల పేర్లను నమోదు చేస్తున్నట్లుగా దర్శనమిస్తాడు.

## విద్యార్థులకు గుడ్ న్యూస్..



హైదరాబాద్, ఆగస్ట్ 06: విద్యార్థులకు గుడ్ న్యూస్. వారికి వరుసగా సెలవులు వచ్చాయి. దీంతో మూడు రోజుల పాటు తెలుగు రాష్ట్రాల్లోని అన్ని పాఠశాలలు మూతపడనున్నాయి. ఆగస్ట్ 8వ తేదీ శ్రావణ శుక్రవారం, ఆగస్ట్ 9వ తేదీ రాఖీ పౌర?మి. అదీకాక ఆ రోజు రెండో శనివారం కూడా. ఇక ఆగస్ట్ 10 వ తేదీ ఆదివారం. దీంతో బడులు, కాలేజీలకు వరుసగా మూడు రోజులు సెలవులు ఇచ్చారు. అయితే వరుసగా స్కూళ్లకు సెలవులు రావడంతో.. పిల్లలతో వారి తల్లిదండ్రులు లాంగ్ టూర్ వెళ్లేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకున్నారు. వరుసగా సెలవులు రావడంతో.. దూర ప్రాంతాలకు వెళ్లే రైళ్లకు సంబంధించిన రిజర్వేషన్ల లిస్ట్ భారీగా పెరిగింది. మరోవైపు ఆగస్ట్ 15వ తేదీ స్వాతంత్ర దినోత్సవం. ఆ రోజు సైతం సెలవు దినమే. ఆగస్ట్ 16వ తేదీ శ్రీక ృషా?ష్టమి దీంతో శనివారం సెలవు వచ్చింది. ఇక ఆగస్ 17వ తేదీ ఆదివారం. దీంతో ఈ వారంతోపాటు వచ్చే వారంలో సైతం శుక్ర, శని, ఆదివారాలు వరుసగా సెలవులు వచ్చాయి. ఆ రోజుల్లో సైతం తమ పిల్లలతో టూర్లు వెళ్లేందుకు తల్లిదండ్రులు సమాయత్తమవుతున్నారు.

## నంద్యాల పట్టణంలో నెరవాటి పాలి క్లినిక్ ప్రారంభం






నంద్యాల ప్రతినిధి. ఆగస్ట్ 07 . పల్లె వెలుగు ):నంద్యాల పట్టణంలోని గాంధీ చౌక్ వద్ద ఉన్న హెడ్ పోస్ట్ ఆఫీస్ ఎదురుగా నెరవాటి పాలీ క్లినిక్ నెరవాటి సత్యనారాయణ, డాక్టర్ నెరవాటి వినోద్ కుమార్, డాక్టర్ అరుణకుమారి, డాక్టర్ సుమంత్ కుమార్ , డాక్టర్ నటరాజ్,డాక్టర్ దివ్య తేజ, డాక్టర్ పద్మ ప్రియాంక తదితరులు ప్రారంభించారు. ఈ సందరరేగా డాక్టర్ నెరవాటి వినోద్ కుమార్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా నెరవాటి హాస్పిటల్ నందు ప్రజలకు సేవలు అందిస్తున్నారన్నారు. బుధవారం నెరవాటి పాలి క్లినిక్ ను ప్రారంభించామన్నారు . ఈ హాస్పిటల్ ను ప్రజల సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అడ్డగాల్ల రమేష్ బాబు, హరినాథ్ బాబు, శ్రీరామ డిజిటల్ మోహన్, డాక్టర్ అల్లి భాష, ఇంజనీర్ కిరణ్, సుదర్శన్ రెడ్డి, ప్రతాపరెడ్డి, పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## చెప్పినట్టే చేశాడు... భారత్ పై మరో 25 శాతం సుంకం విధించిన ట్రంప్

రష్యా నుంచి చమురు కొనుగోలును కొనసాగిస్తున్న భారత్‌పై అమెరికా కఠిన వైఖరి అవలంబించింది. భారతదేశం నుంచి వచ్చే దిగుమతులపై అదనంగా 25 శాతం టారిఫ్ (సుంకం) విధిస్తూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బుధవారం ఒక కార్యనిర్వాహక ఉత్తర్వుపై (ఎగ్జిక్యూటివ్ ఆర్డర్) సంతకం చేశారు. గత వారం ప్రకటించిన 25 శాతం సుంకానికి ఇది అదనం కావడం గమనార్హం.ఉక్రెయిన్‌పై సైనిక చర్య నేపథ్యంలో రష్యాపై విధించిన ఆంక్షలను మరింత బలోపేతం చేసేందుకే ఈ నిర?యం తీసుకున్నట్లు వైట్ హౌస్ ఒక ప్రకటనలో వెల్లడించింది. భారతదేశం ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా రష్యా నుంచి చమురును దిగుమతి చేసుకోవడం తమ జాతీయ భద్రతకు, విదేశాంగ విధానానికి ముప్పుగా పరిగణిస్తున్నట్లు అమెరికా పేర్కొంది. "అందువల్ల, వర్తించే చట్టాలకు అనుగుణంగా, యునైటెడ్ స్టేట్స్ కస్టమ్స్ భూభాగంలోకి దిగుమతి అయ్యే భారతీయ వస్తువులపై 25 శాతం అదనపు సుంకం విధించబడుతుంది" అని ఉత్తర్వులో స్పష్టం చేశారు.ఈ కొత్త సుంకాలు ఉత్తర్వుపై సంతకం చేసిన 21 రోజుల తర్వాత అమెరికాలోకి ప్రవేశించే అన్ని అర్హత కలిగిన భారతీయ వస్తువులపై అమల్లోకి వస్తాయి. అయితే, ఈ గడువుకు ముందే రవాణాలో ఉండి, సెప్టెంబర్ 17వ తేదీలోపు కస్టమ్స్ క్లియరెన్స్ పొందే సరుకులకు ఈ నిబంధనల నుంచి మినహాయింపు కల్పించారు. ఇప్పటికే ఉన్న సుంకాలను యథాతథంగా కొనసాగిస్తూ, ఈ కొత్త టారిఫ్‌లను అదనంగా విధించనున్నారు.ఈ ఉత్తర్వులకు లోబడి ఉన్న వస్తువులు కఠినమైన కస్టమ్స్ నిబంధనలను పాటించాల్సి ఉంటుంది. వాటిని అమెరికాలోని విదేశీ వాణిజ్య జోన్లలో 'ప్రివిలేజ్డ్ ఫారిన్ స్టేటస్' కింద మాత్రమే అనుమతిస్తారు. మారుతున్న పరిస్థితులు, ప్రభావిత దేశాల ప్రతిచర్యలు లేదా రష్యా, భారత్ విధానాలలో గణనీయమైన మార్పుల ఆధారంగా ఈ ఉత్తర్వును సవరించే అధికారాన్ని ట్రంప్ తన వద్దే ఉంచుకున్నారు. ఇదే సమయంలో, రష్యాతో ఇతర దేశాల చమురు వాణిజ్యాన్ని నిశితంగా గమనించాలని, అవసరమైతే ఇలాంటి చర్యలనే సిఫారసు చేయాలని వాణిజ్యం, విదేశాంగ, ట్రెజరీ వంటి కీలక విభాగాలను ట్రంప్ ఆదేశించారు.

## రియల్ ఎస్టేట్ బ్రోకర్ నివాసంలో పుర్రె, ఎముకలు!

కేరళలో తీవ్ర కలకలం రేపిన ఓ ఘటనలో, రియల్ ఎస్టేట్ బ్రోకర్ ఇంటి ఆవరణలో కాలిన స్థితిలో ఉన్న పుర్రె, పదికి పైగా ఎముకల భాగాలను పోలీసులు కనుగొన్నారు. ఓ మహిళ అద ృశ్యం కేసు విచారణలో భాగంగా చేపట్టిన ఈ తవ్వకాల్లో బయటపడిన భయానక ద ృశ్యాలు రాష్ట్రవ్యాప్తంగా సంచలనం స ృష్టిస్తున్నాయి. అలప్పుజా జిల్లా చెర్తలకు సమీపంలోని పల్లిప్పురంలో నివసించే సీఎం సెబాస్టియన్ (68) అనే రియల్ ఎస్టేట్ బ్రోకర్ ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్నాడు. ఎట్టమనూర్‌కు చెందిన జైన్ మాథ్యూ అలియాస్ జైనమ్మ (65) అనే మహిళ అద ృశ్యంపై కేసు నమోదు చేసిన పోలీసులు, విచారణలో భాగంగా సెబాస్టియన్ ఇంటి వద్ద సోదాలు చేపట్టారు. గత నెల 28న జరిపిన తవ్వకాల్లో ఓ పుర్రె, తొడ ఎముక, కత్తిరించిన దంతం లభ్యమయ్యాయి. సోమవారం అదే ప్రాంతంలో మరోసారి తవ్వకాలు జరపగా, పదికి పైగా కాలిన ఎముకల ముక్కలు దొరికాయి. ఈ కేసు విచారణ కేవలం జైనమ్మ అద ృశ్యానికే పరిమితం కాకపోవడం గమనార్హం. బిందు పద్మనాభన్, ఐషా అనే మరో ఇద్దరు మహిళల అద ృశ్యం కేసులతో కూడా సెబాస్టియన్‌కు సంబంధాలున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ నేపథ్యంలో మూడు వేర్వేరు క్రైమ్ బ్రాంచ్ బ ృందాలు అతడిని గంటల తరబడి విచారించాయి. పోలీసు వర్గాల సమాచారం ప్రకారం, ఈ ముగ్గురు మహిళలు తనకు తెలుసని, వారితో ఆర్థిక లావాదేవీలు కూడా జరిపినట్లు సెబాస్టియన్ అంగీకరించాడు. అయితే, వారికేమైందో మాత్రం నోరు విప్పడం లేదని తెలిసింది. నిందితుడి రెండు ఎకరాల విశాలమైన స్థలంలో పోలీసులు ముమ్మరంగా గాలిస్తున్నారు. భూమి లోపల అవశేషాలను గుర్తించేందుకు గ్రౌండ్-పెనెట్రేటింగ్ రాడార్, జాగిలాలను సైతం ఉపయోగిస్తున్నారు. ఇంటి ఆవరణలోని చెరువును పూర్తిగా ఖాళీ చేయగా, ఓ సంచి, చీర ముక్క, కొన్ని బట్టల అవశేషాలు దొరికాయి. ఇంట్లోని పాత సెప్టిక్ ట్యాంక్‌ను తనిఖీ చేసినా ఏమీ లభించలేదు. సెబాస్టియన్ కస్టడీ గడువు ముగిసేలోపు కీలక ఆధారాలు సేకరించడం పోలీసులకు సవాలుగా మారింది.

## ఏఐ నిపుణులు ఎక్కడున్నా గాలం వేస్తున్న జుకర్ బర్గ్!

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రంగంలో ఆధిపత్యం కోసం టెక్ దిగ్గజాల మధ్య ఎంత తీవ్రమైన పోటీ నడుస్తోందో చెప్పడానికి ఈ ఘటనే నిదర్శనం. ఒకే ఒక్క కీలక ఉద్యోగిని తమ సంస్థలోకి తెచ్చుకోవడానికి మెటా సీఈఓ మార్క్ జుకర్‌బర్గ్ ఏకంగా 1.5 బిలియన్ డాలర్ల (భారత కరెన్సీలో సుమారు రూ.12,500 కోట్లకు పైగా) ప్యాకేజీని ఆఫర్ చేసినా, ఆయన తిరస్కరణకు గురయ్యారు. ఈ పరిణామం టెక్ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

**స్టార్టప్ కొనుగోలు ప్రయత్నంతో మొదలై...** ఓపెన్‌ఏఐ మాజీ చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ మీరా మురాటి ఇటీవల 'థింకింగ్ మెషిన్స్ ల్యాబ్' పేరుతో ఒక ఏఐ స్టార్టప్‌ను ప్రారంభించారు. ఈ స్టార్టప్‌ను సుమారు 1 బిలియన్ డాలర్లకు కొనుగోలు చేసేందుకు జుకర్‌బర్గ్ ప్రయత్నించారు. అయితే, మీరా మురాటి ఈ ఆఫర్‌ను సున్నితంగా తిరస్కరించారు. దీంతో జుకర్‌బర్గ్ తన వ్యూహాన్ని మార్చారు. కంపెనీని కొనడం సాధ్యం కాకపోవడంతో, అందులోని కీలక ఉద్యోగులను నేరుగా తమ సంస్థలోకి ఆకర్షించే పనిలో పడ్డారు. వాల్ స్ట్రీట్ జర్నల్ నివేదిక ప్రకారం, థింకింగ్ మెషిన్స్‌లోని 50 మంది ఉద్యోగులలో 12 మందికి పైగా మెటా సంప్రదింపులు జరిపింది. వీరిలో ప్రధాన లక్ష్యం ఆ స్టార్టప్ సహ-వ్యవస్థాపకుడు, ప్రముఖ ఏఐ పరిశోధకుడు ఆండ్రూ టుల్లోచ్. ఆయనను ఆకర్షించేందుకు జుకర్‌బర్గ్ వ్యక్తిగతంగా రంగంలోకి దిగారు. ఆరు సంవత్సరాల కాలంలో బోనస్‌లు, మెటా స్టాక్ పనితీరు ఆధారంగా గరిష్టంగా 1.5 బిలియన్ డాలర్ల వరకు అందేలా భారీ ఆఫర్‌ను ఆయన ముందుంచారు. అయితే, ఈ ప్రతిపాదనను కూడా టుల్లోచ్ తిరస్కరించడం గమనార్హం.

**ఖండించిన మెటా... కొనసాగుతున్న టాలెంట్ వార్** ఈ వార్తలపై మెటా ప్రతినిధి ఆండీ స్టోన్ స్పందిస్తూ, టుల్లోచ్‌కు ఇచ్చినట్లు చెబుతున్న ఆఫర్ "అసమంజసమైనది, హాస్యాస్పదమైనది" అని వ్యాఖ్యానించారు. తాము థింకింగ్ మెషిన్స్‌ను కొనుగోలు చేయడానికి ప్రయత్నించలేదని కూడా ఆయన స్పష్టం చేశారు. అయితే, ఏఐ రంగంలో ప్రతిభావంతుల కోసం మెటా గట్టిగానే ప్రయత్నిస్తోంది. ఇప్పటికే ఓపెన్‌ఏఐ నుంచి 100 మందికి పైగా ఉద్యోగులను సంప్రదించి, కనీసం 10 మందిని తమ సంస్థలో చేర్చుకుంది. గతంలో మెటాలోనే పనిచేసిన ఆండ్రూ టుల్లోచ్, ఏఐ పరిశోధనలో విస్త ృతంగా ఉపయోగించే "పైటార్చ్" అభివ ృద్ధిలో కీలక పాత్ర పోషించారు. అనంతరం ఓపెన్‌ఏఐలో చేరి జీపీటీ-4 మోడల్స్‌పై పనిచేశారు. ఆయన నైపుణ్యం కారణంగానే మెటా ఇంత భారీ ఆఫర్‌తో ఆయన్ను ఆకర్షించే ప్రయత్నం చేసిందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ ఘటన ఏఐ నిపుణులకు ఉన్న డిమాండ్‌ను, వారి కోసం కంపెనీలు ఎంత దూరమైనా వెళ్తాయనే విషయాన్ని స్పష్టం చేస్తోంది.




## కన్న కూతురిపై హత్యాచారం... కామాంధుడికి ఉరిశిక్ష

సభ్యసమాజం తలదించుకునే అత్యంత కిరాతకమైన నేరానికి పాల్పడిన ఓ కసాయి తండ్రికి న్యాయస్థానం మరణశిక్ష విధించింది. 15 ఏళ్ల కన్న కూతురిపైనే అత్యాచారం చేసి, ఆపై గొంతు నులిమి హత్య చేసిన కేసులో ఈ సంచలన తీర్పు వెలువడింది. పశ్చిమ బెంగాల్‌లోని పశ్చిమ బర్ధమాన్ జిల్లా అసన్‌సోల్‌లో ఉన్న పోక్సో ప్రత్యేక కోర్టు ఈ ఘటన జరిగిన 15 నెలల్లోనే విచారణ పూర్తి చేసి నిందితుడికి ఉరిశిక్ష ఖరారు చేసింది.వివరాల్లోకి వెళితే, అసన్‌సోల్‌లోని హీరాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నర్సింగ్‌బంధ్ ప్రాంతంలో గత ఏడాది మే 13న ఈ దారుణ ఘటన చోటుచేసుకుంది. బాలిక తల్లి ఇంటికి వచ్చేసరికి, తన కూతురు మంచంపై పడి ఉండి ముక్కు, చెవుల నుంచి రక్తం కారుతూ కనిపించింది. ఆమె మెడపై కూడా గాయాలున్నాయి. భయంతో తల్లి కేకలు వేయడంతో చుట్టుపక్కల వారు అక్కడికి చేరుకున్నారు. ఆ సమయంలో భర్త తనను ఆసుపత్రికి వెళ్లకుండా అడ్డుకున్నాడని తల్లి ఆరోపించింది. అయితే, స్థానికులు బలవంతంగా బాలికను ఆసుపత్రికి తరలించగా, అప్పటికే ఆమె మ ృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. తల్లి ఫిర్యాదు మేరకు పోలీసులు తండ్రిని అరెస్ట్ చేసి విచారణ చేపట్టారు. పోస్ట్‌మార్టం నివేదికలో బాలికపై అత్యాచారం జరిగినట్లు, అనంతరం తాడుతో గొంతు బిగించి చంపినట్లు తేలింది. పోలీసులు ఇంటి సమీపంలోని చెత్తకుండీ నుంచి హత్యకు ఉపయోగించిన తాడును కూడా స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో 16 మంది సాక్షుల వాంగ్మూలాలు, ఇతర కీలక ఆధారాలను న్యాయస్థానం పరిగణనలోకి తీసుకుంది. ముఖ్యంగా, బాధితురాలి శరీరంపై, దుప్పట్లపై లభించిన డీఎన్ఏ ఆనవాళ్లు నిందితుడైన తండ్రితో సరిపోలడం ఈ కేసులో తిరుగులేని సాక్ష్యంగా నిలిచిందని పబ్లిక్ ప్రాసిక్యూటర్ సోమనాథ్ చట్టరాజ్ తెలిపారు.

## సబితా ఇంద్రారెడ్డికి రేవంత్ రెడ్డి వెంటనే క్షమాపణలు చెప్పాలి: హరీశ్ రావు

మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పట్ల కాంగ్రెస్ నేతలు వ్యవహరించిన తీరు పట్ల మాజీ మంత్రి హరీశ్ రావు మండిపడ్డారు. ఈ ఘటనకు సంబంధించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఇందిరమ్మ రాజ్యం అని చెప్పుకుంటూ ఒక మహిళా శాసనసభ్యురాలి పట్ల ఇంత దారుణంగా వ్యవహరించడం సిగ్గుచేటని అన్నారు. సాక్షాత్తు ఒక మంత్రి సమక్షంలో సబితపై కాంగ్రెస్ నేతలు గూండాల మాదిరి వ్యవహరిస్తూ బెదిరింపులకు పాల్పడుతుంటే... పోలీసులు వారితో కలిసి సబితపై దౌర్జన్యానికి పాల్పడటం దారుణమని అన్నారు. సబిత పట్ల అమర్యాదగా వ్యవహరించిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. హోంమంత్రిగా కూడా ఉన్న రేవంత్ రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలని అన్నారు. రౌడీ మూకల దాడులకు బీఆర్ఎస్ పార్టీ భయపడదని చెప్పారు. ప్రజాక్షేత్రంలో మీ వైఫల్యాలను ఎండగడుతూనే ఉంటామని అన్నారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com